తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-8-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 200 పేజీలు : 10+4 వెల : 6.50



Lalithaa®

లలితా జ్యువెల్లరి

మార్ట్ ప్రై. లిమిటెడ్

Lalithaa®

లలితా జ్యువెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

వైజాగ్ • గోపాలపట్నం • విజయవాడ • విజయవాడ
విజయనగరం • రాజమహేంద్రవరం • భీమవరం • కాకినాడ
తిరుపతి • అనంతపురం • గుంటూరు • శ్రీకాకుళం • ఒంగోలు
నరసారావుపేట • చిత్తూరు • అనకాపల్లి • సూళ్లూరుపేట • గూడూరు
నెల్లూరు • కర్నూలు • హైదరాబాద్ • నిజామాబాద్






# వజ్రాభరణాల వేడుక!

అన్ని షోరూంలలో

క్యారెట్‌కు

రూ.4000 తగ్గింపు

రూ.62000 రూ.58000

V.A. గ్రాముకు రూ.1500 మాత్రమే

ఈ సదావకాశం కొన్ని రోజులు మాత్రమే!

మా ధరలతో చెక్ చేయండి!

లలితాలో మార్కెట్‌లో కంటే క్యారెట్‌కు అతి తక్కువ ధర. ఇతర షోరూం మాదిరిగా తరగు మరియు మజూరి వంటి రెండు ఛార్జీలు వేయడం లేదు. V.A. మాత్రమే.. అది కూడా మార్కెట్‌లో కంటే తక్కువ!

**నాణ్యత సర్టిఫికెట్**

షోరూంవాళ్లు సొంతంగా తయారు చేసే 'ఇన్‌హౌస్' సర్టిఫికెట్‌ను ఇవ్వడం లేదు. ప్రభుత్వ గుర్తింపు పొందిన అంతర్జాతీయస్థాయి నాణ్యత సర్టిఫికెట్ ఇస్తున్నాం.

**కలర్ & క్లారిటీ**

E-F కలర్‌గ్రేడ్ మరియు VVS 1 & VVS క్లారిటీ వజ్రాభరణాలనే విక్రయిస్తున్నాం. G-H కలర్‌గ్రేడ్ వంటి నాణ్యత తక్కువైన ఆభరణాలను విక్రయించడం లేదు.

**ఎక్స్ఛేంజ్ పాలసీ**

వజ్రాభరణాలకు మార్పిడికైతే 100% బైబ్యాక్, బంగారు నగలుగా అయితే 90%, నగదుగా 85% బైబ్యాక్.

## 11 నెలల 'నగలు కొనుగోలు పథకం'!

## ధన వందనం

బంగారం ధర పెరిగినా మీకే లాభం, తగ్గినా మీకే లాభం

| ఏ నగ అయినా కానీ | ఒక నెల ఇన్‌స్టాల్‌మెంట్‌లో |
|---|---|
| 50% | 50% |
| తరుగు(V.A.) లేదు | బోనస్ |

చిన్న వాయిదాలు:
రూ.1000 / రూ.1500 / రూ.2000 / రూ.2500 / రూ.5000 / రూ.10000

## అడ్వాన్స్ నగల బుకింగ్ స్కీమ్

ఖర్చు లేకుండా,
ముందుగా పాత నగలు ఇచ్చి,
కొత్త నగలు తీసుకోవచ్చు!

**100% V.A. లేదు!**

5వ నెల ఆఖరు నుంచి, కొనే నగను బట్టి, తరుగు (V.A.) లేకుండా నగలు కొనొచ్చు.

11 నెలల తర్వాత నగలు తీసుకొంటే ఏ బంగారు నగ అయినా కానీ, తరుగు ఛార్జీలు ఇవ్వాల్సిన పనిలేదు.

కేవలం అరశాతం (0.5%) మీ పాత బంగారు నగలను మెల్టింగ్, ప్యూరిఫికేషన్ చేసేందుకు పట్టుకుంటాం.

పాత నగలతో మాత్రమే కాదు, నగదు చెల్లించి కూడా ఈ స్కీమ్‌లో చేరొచ్చు!

**99%**
**వెండి వస్తువులకు తరుగు లేదు!**





Lalithaa®
www.lalithaajewellery.com
Customer Care
90 99 999 916

## లలితా జ్యూవెల్లరి మార్ట్ ప్రై. లిమిటెడ్

**హైదరాబాద్: దిల్‌సుఖ్‌నగర్-** అర్చన కాంప్లెక్స్,కమలా నగర్ రోడ్, 1558 మెట్రో పిల్లర్‌కు ఎదురుగా, చైతన్యపురి సర్కిల్. ఫోన్: 9133832704 / 040 29334505.

**సోమాజిగూడ-** 6-3-883, SBR సాక్, రాజీవ్‌గాంధి విగ్రహం ఎదురుగా, సోమాజిగూడ సర్కిల్. ఫోన్: 040 - 6748 6677.

**కూకట్‌పల్లి-** 2-22-298, PNR ఎంపైర్, కళామందిర్ పక్కన, KPHB మెట్రో స్టేషన్ సమీపం. ఫోన్: 040 - 2384 2277 / 2200 / 2299.

**చందానగర్** - 2-132, ఇన్ఫినిటి మాల్ ఫోన్: 7799775815

**నిజామాబాద్:** ద్వారకా నగర్, గోపాల్‌బాగ్, హైదరాబాద్ రోడ్. ఫోన్: 08462-233555.

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక

# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

నల్లగొండ fb.com/vaartha

PUBLISHED FROM NALGONDA, HYDERABAD, VIJAYAWADA, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM

19-8-2023 శనివారం సంపుటి : 29 సంచిక : 200 పేజీలు : 10+4 వెల : 6.50


**అణుబాంబులు వాడేందుకు మేమూ సిద్ధం: బెలారస్**

**పాక్ ప్రధాని సలహాదారుగా యాసిన్ మాలిక్ సతీమణి**

5లో



## రాజ్యసభ ఎంపీల్లో బిలియనీర్లు మనోళ్లే ఎక్కువ!

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** రాజ్యసభ సభ్యుల్లో 12శాతం మంది బిలియనీర్లే ఉన్నారు. వారిలో 75 మందిపై క్రిమినల్‌కేసులు కూడా ఉన్నట్లు ప్రజాస్వామ్య సంస్కరణల వేదిక ఏడిఆర్ ప్రకటించింది. తెలంగాణలో ఉన్న ఏడుగురు ఎంపిల ఆస్తులు మొత్తం 5596 కోట్లుగా ఉన్నాయి. అలాగే 11 మంది ఆంధ్రప్రదేశ్ ఎంపిల ఆస్తులు 3823కోట్లుగాఉన్నట్లు తేలింది. రెండు తెలుగు రాష్ట్రాలనుంచే ఎక్కువ మంది బిలియనీర్లు పార్లమెంటు ≫7

## 'వివేకా' కేసులో అజయ్ కల్లం పిటిషన్ స్వీకరణ

**హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త:** మాజీ మంత్రి వివేకానంద రెడ్డి హత్య కేసులో మరో కీలక పరిణామంచోటుచేసుకుంది. వివేకా హత్య కేసులో ఎపి మాజీ సిఎస్, ఆ రాష్ట్ర ముఖ్య సలహాదారు అజయ్ కల్లం దాఖలు చేసిన పిటిషన్‌ను తెలంగాణ హైకోర్టు శుక్రవారం నాడు విచారణకు స్వీకరించింది. వివేకా హత్య కేసులో తాను ఇచ్చిన వాంగ్మూలం బదులు వేరే అంశాలను సిబిఐ అధికారులు ఛార్జిషీట్ రూపంలోదాఖలుచేయడంపై అజయ్ కల్లం అభ్యంతరం వ్యక్తం చేస్తూ ≫7

# అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

## 87మందితో తొలి జాబితా

## వచ్చేవారంలో ఎప్పుడైనా ఖరారు?



**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి: హైదరాబాద్, ఆగస్టు18:** రానున్న అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల ఎంపికపై కసరత్తు పూర్తి చేసిన బిఆర్ఎస్ అధినేత, తెలంగాణ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు తొలి జాబితాను సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. ఈనెల 21(సోమవారం) లేదా వచ్చే వారంలో ఎప్పుడైనా జాబితాను ప్రకటించే అవకాశం ఉంది. మూడోసారి హ్యాట్రిక్ సొంతం చేసుకోవాలనే పట్టుదలతోఉన్న సిఎం కెసిఆర్ ఎప్పటికప్పుడు మారుతున్న రాజకీయ పరిస్థితులకు అనుగుణంగా సర్వేలు చేయిస్తూ అభ్యర్థుల జాబితాను సిద్ధం చేశారని సమాచారం. నియోజకవర్గాల్లో పార్టీ పరిస్థితి, సిట్టింగ్ ఎమ్మెల్యేల పనితీరు ఎలా ఉంది. విపక్ష పార్టీల బలాబలాలు ఏమిటీ? ఎలా అనేక అంశాలపై సర్వే చేయిస్తూ దానికి అనుగుణంగా నిర్ణయాలు తీసుకుంటున్నారు.

వచ్చే ఎన్నికలను దృష్టిలో పెట్టుకుని ముందుగానే అభ్యర్థులను ప్రకటించడం ద్వారా వారు మరింతగా ప్రజల్లోకి వెళ్లేందుకు అవకాశందక్కుతుందని కెసిఆర్ నిర్ణయించుకున్నారు. ఈనెల 20న సూర్యపేట జిల్లాలో కలెక్టరేట్,ఎస్పీ కార్యాలయం,బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం ప్రారంభోత్సవాలతో పాటు బహిరంగ సభలో పాల్గొనున్నారు. ఆ మరుసటి రోజు అభ్యర్థుల మొదటి జాబితాను ప్రకటిస్తారని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి. శ్రావణ మాసం ప్రారంభమైన నేపథ్యంలో ఎప్పుడైనా తొలి జాబితాను ప్రకటించాలని కెసిఆర్ మొదట నిర్ణయించుకున్నారు. అందుకోసం 21 లేదా అదే వారంలో ఏదో ఒకరోజు ప్రకటించే అవకాశం ఉందని సమాచారం. ఇలానే 2018 అసెంబ్లీ ఎన్నికల్లో 105 మంది అభ్యర్థులను ప్రకటించి... సంచలనం సృష్టించారు. అయితే ఈసారి మొదట విడతలో అంతమంది అభ్యర్థులను ప్రకటించకపోయినా... సుమారు 87 నియోజకవర్గాల అభ్యర్థులను ప్రకటించే అవకాశం ఉందని సమాచారం.

అన్ని స్థానాలకూ ప్రకటించేస్తే పూర్తి స్థాయిలో ఎన్నికల బరిలోకి దిగవచ్చని,ఎవరైనా వెనుకబడితే మార్చుకోవడానికి అవకాశం ఉంటుందనే అభిప్రాయాలు పార్టీలో వ్యక్తమవుతున్నట్లు సమాచారం. మంత్రి అయినా, అనుభవం ఉన్న,ఎమ్మెల్యే అయినా, నియోజకవర్గంలో ప్రస్తుతం ఉన్న బలాబలాలు, సామర్థ్యాలు, గెలు ≫7



## బ్రిక్స్ సదస్సుకు మోడీ, జిన్‌పింగ్!

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** భారత ప్రధాని నరేంద్ర మోడీ, చైనా అధ్యక్షుడు షీ జిన్‌పింగ్ మరోసారి భేటీ కానున్నారు. వచ్చేవారం దక్షిణాఫ్రికాలో జరిగే బ్రిక్స్‌ సదస్సు ఇందుకు వేదిక కానుంది. జోహన్నెస్ బర్గ్‌లో జరిగే ఈ సదస్సుకు చైనా అధ్యక్షుడు వ్యక్తిగతంగా హాజరు అవుతారని ఆ దేశ విదేశాంగ శాఖ ప్రకటించింది. దీంతో మోడీ, జిన్‌పింగ్ భేటీపై ఆసక్తి నెలకొంది. ఇరువురునేతలు చివరిసారి గతేడాది నవంబర్‌లో బాలిలో జరిగిన జి20 సదస్సులో మాట్లాడుకున్నారు. అంతకుముందు ఉజ్బెకిస్తాన్‌లో జరిగిన షాంఘై సహకార సంస్థ సదస్సులో మాత్రం ఇద్దరు నేతలు ≫7

## చంద్రయాన్-3 ద్వారా ఇస్రోకు జాబిల్లి చిత్రాలు

**శ్రీహరికోట (తడ), ఆగస్టు 18 ప్రభాతవార్త:** భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో ఎంతో ప్రతిష్టాత్మకంగా తీసుకొని ప్రయోగించిన చంద్రయాన్-3 తన పనితీరును ఎప్పటికప్పుడు శాస్త్రవేత్తలకు ఫొటోల రూపంలో అందజేస్తోంది. ఇప్పటికి ఒకసారి చంద్రునిపై ఉన్న బిల్వ దృశ్యాలను ఇస్రో శాస్త్రవేత్తలకు పంపించిన చంద్రయాన్-3, ఈ నెల 15న భారత స్వాతంత్ర్య దినోత్సవం రోజు మరిన్ని ఛాయాచిత్రాలు తీసి భూకేంద్రాలకు పంపించింది. శుక్రవారం ఈ దృశ్యాలను వీడియో రూపంలో ఇస్రో శాస్త్రవేత్తలు తమ అధికార ట్విట్టర్ ద్వారా సగర్వంగా ప్రకటించారు. ల్యాండర్ ≫7

## లక్ష దాటిన మద్యం దరఖాస్తులు

### మొదటి వరుసలో సరూర్‌నగర్

### రెండవ వరుసలో శంషాబాద్

### ఒక్కరోజే ముప్పైవేలకు పైగా దరఖాస్తులు

### 2400 కోట్ల రూపాయల ఆదాయం

**హైదరాబాద్, ఆగస్టు 18,ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఉన్న 2620 మద్యం దుకాణాలను 2023-25 అబ్కారిసంవత్సరానికి నిర్వహణ కోసం ఔత్సాహికుల నుంచి దరఖాస్తులు వెల్లువెత్తాయి. శుక్రవారం సాయంత్రం 6గంటలతో దరఖాస్తుల గడువు ముగిసింది. చివరి మూడు రోజులుగా వ్యాపారులనుండి దరఖాస్తులు వేల సంఖ్యలో వచ్చాయి. శుక్రవారం ఒక్కరోజునే 30వేల దరఖాస్తులు వచ్చాయి. తెలంగాణలోని 34 జిల్లాలలో లక్షా 12వేలకు పైగా అప్లికేషన్లు ఔత్సాహిక మద్యం వ్యాపారులు దరఖాస్తు చేసుకున్నారు. ఔత్సాహికులు ఒక్కొరు డిడి రూపంలో తిరిగి పొందలేని రుసుముగా చెల్లించినది 2400 కోట్లు ప్రభుత్వానికి ఉజ్జాయింపుగా ఆదాయం వచ్చినట్లు ప్రాథమిక సమాచారం. నికరంగా ఆదాయం గణన చేయాల్సివుంది. మద్యం దుకాణాలలో 15శాతం గౌడ కులస్తులకు రిజర్వేషన్ కేటాయించగా ఎస్సీలకు 10శాతం, ఎస్టీలకు మరో ఐదు శాతం రిజర్వేషన్ సదుపాయం తెలంగాణ ప్రభుత్వం కల్పించింది. తెలంగాణవ్యాప్తంగా 363 గీతకార్మికులకు, 262 దళితులకు, 131 గిరిజనులకు మొత్తంగా 756 దుకాణాలు వెనుకబడిన ≫7

# సిఎం కెసిఆర్ హయాంలో అన్ని వర్గాలకు న్యాయం..





శుక్రవారం రాజన్న సిరిసిల్లలో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతున్న మంత్రి కెటిఆర్

### గౌడన్నలకు సేఫ్టీ మోకులు అందిస్తాం

### రాష్ట్ర మున్సిపల్, ఐటి మంత్రి కెటిఆర్

**సిరిసిల్ల బ్యూరో, ఆగస్టు 18, ప్రభాతవార్త :** కులాలకు, మతాలకు అతీతంగా తెలంగాణలోని అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ ముఖ్యమంత్రి కెసిఆర్ కడుపులో పెట్టుకుని కాపాడుకుంటున్నారని రాష్ట్ర మున్సిపల్, ఐటి శాఖ మంత్రి కల్వకుంట్ల తారకరామరావు అన్నారు. శుక్రవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని మొదటి బైపాస్ రోడ్డులో మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సర్దార్ సర్వాయి పాపన్న విగ్రహన్ని మంత్రి కెటిఆర్ పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్‌తో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి కెటిఆర్ మాట్లాడుతూ సర్దార్ పాపన్న గౌడ్ ఒక కులానికో, మతానికో సంబందించిన వ్యక్తి కాదని ఆయనది ఆత్మగౌరవ పోరాటమన్నారు. పది మందితో పోరాటాన్ని ప్రారంబించి గొల్కొండ కోటపై జెండా ఎగురవేసిన మహనీయుడు పాపన్న గౌడని కెటిఆర్ పెర్కొన్నారు. కెసిఆర్ కూడ అదే మార్గంలో తెలంగాణ పోరాటం చేసి గొల్కొండ కోటపై జాతీయ జెండాను ఎగుర వేశారని కెటిఆర్ తెలిపారు.

సిఎం కెసిఆర్ ఆద్వర్యంలో అన్ని వర్గాలకు న్యాయం చేస్తూ కడుపులో పెట్టుకుని కాపాడుకుంటున్నామని తెలిపారు. రాష్ట్రంలో విద్యుత్, సాగు, తాగునీటి కష్టాలకు శాశ్వత పరిష్కారం చూపడం జరిగిందన్నారు. టాటాలు, బిర్లాలు కాదు..తాతలనాటి కులవృత్తులు బాగు పడాలనేది తమ లక్ష్యం అన్నారు. వెయ్యి గురుకులాలను జూనియర్ కళాశాలలుగా అప్‌గ్రేడ్‌గా మార్చడం జరిగిందని ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తుందన్నారు. మల్కపేట రిజర్వాయర్‌ను వచ్చే నెలలో సిఎం కెసిఆర్ ప్రారంబించనున్నారని కాళేశ్వరం ప్రాజెక్ట్ మానేరులో 365 రోజులు నీరు పారుతుందన్నారు. పర్యాటక శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్ మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో నేతన్న, గీతన్నలు అష్టకష్టాలు పడ్డా అప్పటి ప్రభుత్వాలు కనీసం పట్టించుకోలేదని ఆరోపించారు. స్వరాష్ట్రం తెలంగాణలో కుల వృత్తులకు పూర్వ వైభవం వచ్చిందన్నారు. నాగరికత నేర్పిన వృత్తులు కుల వృత్తులన్నారు. గౌడ్‌లు తమ వృత్తిని గౌరవించాలని సిఎం కెసిఆర్ అన్ని వృత్తులకు సమాన గౌరవం ఇచ్చి ఆదరించారని శ్రీనివాస్ గౌడ్ తెలిపారు. హైదరాబాద్‌లో కూడ నీరాను విక్రయించేందుకు నీరా కేఫ్ ఏర్పాటు చేశామని బెంజ్ కారులో వచ్చి దనికులు నీరా తాగి వెళుతున్నారని తెలిపారు. రాష్ట్రంలో 70 వేల మంది గీత కార్మికులకు పించన్ ప్రభుత్వం అందిస్తుందని వైన్ దుకాణాలలో కూడ 15 శాతం రిజర్వేషన్‌ల అమలు చేస్తున్నామన్నారు. హైదరాబాద్‌లో అన్ని కులాలకు విలువైన జాగాలను కేటాయిస్తున్నామని తెలిపారు.

ట్యాంక్ బండ్‌పై 3 కోట్ల రూపాయలతో సర్దార్ సర్వాయి పాపన్న నిలువెత్తు విగ్రహన్ని ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి శ్రీనివాస్ గౌడ్ ప్రకటించారు. సర్దార్ పాపన్న గౌడ్ వారసులుగా మేలు చేసిన వ్యక్తులకు గీతన్నలు అండగా ఉంటారని తెలిపారు. రాబోయే మూడు సంవత్సరాలలో సినిమాలు అన్నీ తెలంగాణ పల్లెల్లోనే తీస్తారని అద్యాత్మిక, పర్యాటక టూరిజంకు తెలంగాణ కేంద్ర బిందువుగా మారుతుందన్నారు. గౌడన్నలకు మేలు చేసిన ప్రభుత్వానికి అందరు అండగా ఉండాలని ఆయన పిలుపునిచ్చారు.

అంతకు ముందు మద్యమానేరులో పర్యాటక శాఖ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన ఒటింగ్ యూనిట్‌ను మంత్రి శ్రీనివాస్ గౌడ్, మంత్రి కెటిఆర్ ప్రారంబించారు. అనంతరం మంత్రి కెటిఆర్ బోటింగ్ నడుపుతూ మద్యమానేరు జలాశయంలో విహరించారు. ఈ కార్యక్రమంలో మానకొండూరు ఎమ్మెల్యే రసమయి బాలకిషన్, టెస్కాబ్ చైర్మన్ కొండూరి రవీందర్‌రావు, జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి, టెక్స్‌టైల్స్ కార్పోరేషన్ చైర్మన్ గూడూరి ప్రవీణ్, మున్సిపల్ చైర్ పర్సన్ జిందం కళా చక్రపాణిలు పాల్గొన్నారు.



రాజిరెడ్డి (ఫైల్)

## మావోయిస్టు అగ్రనేత మల్లా రాజిరెడ్డి కన్నుమూత

### అగ్రనేత తలపైన కోటిరూపాయల నజరాన

### పెద్దపల్లి జిల్లా మంథనిలో విషాదం

**మంథని - ప్రభాతవార్త :** నాటి పీపుల్స్‌వార్ నేటి మావోయిస్టు అగ్రనాయకుడు నాలుగు దశాబ్దాలకు పైగా ఉద్యమబాటలో ఉండి కొండపల్లి సీతారామయ్య, సత్యమూర్తి, గణపతి లాంటి అగ్రనాయకులతో కలిసి పనిచేసిన మల్లా రాజిరెడ్డి (74) అలియాస్ సంగ్రామ్ అలియాస్ దేశ్‌పాండే అలియాస్ గోపన్న మీసాలన్న అనారోగ్యంతో చత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ అడవుల్లో కన్నుమూశారు. మావోయిస్టులు రాజిరెడ్డి మృతదేహం వద్ద నివాళులు అర్పించే వీడియోను సోషల్ మీడియాలో పోస్టుచేయటంతో మావో అగ్రనేత రాజిరెడ్డి కన్నుమూసిన విషయం శుక్రవారం బాహ్య ప్రపంచానికి తెలిసింది. మావోయిస్టు అగ్రనేత స్వస్థలం పెద్దపల్లి జిల్లా మంథని మండలం ఎక్లాస్‌పూర్ గ్రామంలోని శాస్త్రుల్లపల్లె రాజిరెడ్డి ఇంటర్ పూర్తి చేసిన తరువాత 1982-83లో పీపుల్స్‌వార్ పార్టీలో చేరాడు అనాటి పరిస్థితులకు వ్యతిరేకంగా ఆయన పీపుల్స్‌వార్ నక్సల్స్‌లో చేరి భూసామ్య వ్యవస్థపైన పోరాటం చేశారు. రాజిరెడ్డి క్రమక్రమంగా పీపుల్స్‌వార్ నక్సల్స్ ఉద్యమంలో కీలకభూమిక పోషించటంతో పాటు అనేక అగ్రనాయకులతో కలిసి ఉద్యమాన్ని ముందుకు తీసుకెళ్లాడు. పీపుల్స్ వార్‌ను మావోయిస్టులో విలీనం చేయటంలో కూడ రాజిరెడ్డి కీలక పాత్ర పోషించారు. చత్తీస్‌ఘడ్, ఒరిస్సా రాష్ట్రాల ఇంఛార్జిగా వ్యవహరిస్తు మావోయిస్టుల ఉద్యమాన్ని ముందుకు తీసుకెళుతున్నారు. 74 సంవత్సరాల వయసులో కూడా మావోయిస్టు ఉద్యమాన్ని నడిపిస్తూ అనారోగ్య బారిన పడటంతో చికిత్సపొందుతూ కన్నుమూశాడు. కాగా రాజిరెడ్డిపైన దేశవ్యాప్తంగా వివిధ రాష్ట్రాలో పోలీసులు కేసులు నమోదు చేశారు. అదేవిధంగా రాజిరెడ్డిపై ప్రభుత్వం కోటిరూపాయల రివార్డు కూడ ప్రకటించింది. రాజిరెడ్డిమావోయిస్టు కార్యకలాపాలు నిర్వహిస్తుండగా 2008లో కేరళలో పోలీసులు అరెస్టు చేశారు. మాజీ స్పీకర్ శ్రీపాదరావు హత్య కేసులో రాజిరెడ్డిని అరెస్టు చేసిన పోలీసులు అన ంతరం మరో కేసులో మెట్‌పల్లి కోర్టులో ఖమ్మం జిల్లా పోలీసులు మరో కేసులో పీటి వారెంట్‌పైన హాజరుపర్చారు. కాగా వివిధ కేసుల్లో నిందితుడిగా ఉన్న రాజిరెడ్డి కరీంనగర్ జైలులో రెండున్నర సంవత్సరాలు ఉన్నాడు.

## పోటీ-చేయాలంటే దరఖాస్తు చేయాల్సిందే

### పిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి

**హైదరబాద్, ఆగస్టు 18,ప్రభాతవార్త :** ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే పార్టీ నేతలెవరైనా దరఖాస్తు చేసుకోవాల్సిందే అని టిపిసిసి అధక్ష్యుడు రేవంత్ రెడ్డి స్పష్టంచేశారు. గెలుపు ప్రాతిపదికన మాత్రమే అభ్యర్థుల ఎంపిక ఉంటుందన్నారు.శుక్రవారం ఎన్నికల్లో పోటీ చేయాలనుకునే అభ్యర్థుల కోసం కాంగ్రెస్ పార్టీ రూపొందించిన దరఖాస్తున్న లాంఛనంగా రేవంత్ రెడ్డి విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో సిఎల్‌పి నేత భట్టివిక్రమార్క, ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కీ, అంజన్ కుమార్ యాదవ్ తదితర నేతలు హాజరైనారు. అనంతరం రేవంత్‌రెడ్డి విలేఖరులతో మాట్లాడుతూ అభ్యర్థులు ఏ నియోజకవర్గంకు ఇప్పటికీ ఫైనల్ కాలేదని ఎవరైనా నాకే టికెట్టుఖామని చెప్పుకోవడం అంతా కల్పిత ఊహాగానమే అని ఆయన అన్నారు. ఫైనల్ అంటూ కార్యకర్తలను తప్పుదారి పట్టించవద్దని ఎవరూ కూడా ఈ కథనాలను నమ్మొద్దని ఆయన తెలిపారు. ప్రతి దరఖాస్తుదారుడి బలాలు, బలహీనతలపై కూడా సర్వేచేస్తామని ఆయన వివరించారు.స్క్రీనింగ్ కమిటీకి నివేదిస్తామని అనంతరం ఈ నివేదికపై సెంట్రల్ ఎలక్షన్ కమిటీ అభ్యర్థులను ఖరారు చేస్తుందని ఆయన వెల్లడించారు. గతంలో హామీ ఇచ్చారని జరిగే ఊహాగాలకు పుల్‌స్టాప్ పెట్టాలని ఆయనకోరారు. ఎస్సీ ఎస్టీలకు దరఖాస్తు రుసుము 25వేలు సాధారణ అభ్యర్థులకు 50వేలు నిర్ణయించామని ఆయన తెలిపారు. దరఖాస్తు రుసుము తిరిగి చెల్లించబడదని పార్టీ కార్యక్రమాలకు ఈ రుసుము వినియోగిస్తామని ఆయన తెలిపారు. ఈనెల 25 వరకు దరఖాస్తుల స్వీకరణ జరుగుతుందని ఆయన తెలిపారు. 25 తరువాత ఎవరైనా పార్టీలోచేరి టికెట్టుఅడిగితేపిఎసీ చర్చించి నిర్ణయం తీసుకుంటుందని వెల్లడించారు.

## పనిచేయరు కానీ.. ఉన్నట్టు వేలిముద్రలు

### ● ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో వేతన దోపిడీ! ● ఇలా అకౌంట్‌లో వేస్తారు.. అలా తీసేసుకుంటారు ● నెలకు రూ. 20 కోట్ల నుంచి రూ. 25 కోట్లు లాగేస్తున్న కాలేజీలు

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీలు వేతన దోపిడీకి పాల్పడుతున్నాయని అధ్యాపక సంఘాలు ఆరోపిస్తున్నాయి. రాష్ట్రంలోని ప్రైవేటు ఇంజనీరింగ్ కాలేజీల్లో సుమారు 80 శాతానికిపైగా కాలేజీల్లో ఇదే తంతు కొనసాగుతున్నట్టు సంఘాల నేతలు చెబుతున్నారు. రాష్ట్రంలో సుమారు 180 కాలేజీలకు ఈ ఏడాది 2023-24 విద్యా సంవత్సరంలో ప్రభుత్వం గుర్తింపు ఇచ్చింది. వాటిలో సుమారు 40 వేల నుంచి 45వేల మంది అధ్యాపకులు ఉంటున్నారు. వారిలో సుమారు 10 వేల నుంచి 15 వేలమంది అధ్యాపకులు జీతాలు ఇచ్చి వెంటనే తిరిగి వారి నుంచి తీసుకుంటున్నారని సంఘాలు విమర్శిస్తున్నాయి. ఇలా చేయడంతో కాలేజీలు నెలకు రూ. 20 కోట్ల నుంచి రూ. 25 కోట్ల వరకు తిరిగి కాలేజీలకే వెళుతున్నాయి.

ఇలా ఏడాదికి చూస్తే సుమారు రూ. 240 కోట్ల నుంచి రూ.300 కోట్ల వరకు ఉంటుందని సంఘాలు, అధ్యాపకులు చెబుతున్నారు. కాలేజీల్లో లెక్చరర్లుగా పనిచేస్తున్న వారికి కాలేజీల యాజమాన్యాలు వాస్తవంగా చెల్లిస్తున్న వేతనం రూ. 20 వేలు ఇస్తున్నారు. కానీ వాస్తవానికి అఖిల భారత సాంకేతిక విద్యా మండలి(ఐసీటీఈ) నిబంధనల మేరకువారికి రూ. 60వేలకు తగ్గకుండా చెల్లించాలి. కాబట్టి కాలేజీల్లో పనిచేసే వారికి రూ. 60,000 అంతకంటే ఎక్కువ ఇస్తున్నట్టు లెక్కలు చూపిస్తారు. అలా చూపించడంతోనే కాలేజీలకు ప్రభుత్వం అనుమతి ఇస్తుంది. అందుకే అలా చూపిస్తున్నారు. ఒక లెక్చరర్ నుంచి సుమారు రూ. 20వేల నుంచి రూ. 25వేల వరకు తిరిగి తీసుకుంటున్న పరిస్థితులు ఉన్నాయి. వేతనాలు లెక్చరర్ అకౌంట్‌లో వేస్తారు. అలా వేసిన వెంటనే లెక్చరర్‌కి వాస్తవంగా ఇస్తున్న వేతనం కాకుండా మిగిలిన వేతనాన్ని తిరిగి తీసుకుంటారు. ఇటువంటి వారు కొందరు ఉంటారు. వారు కాకుండా కొందరు కేవలం కాలేజీలో సిబ్బందిగా ఉండటం కోసం కొందరిని నియమించుకుంటారు. అలాంటి వారు వేలిముద్రలు వేస్తారు తప్ప కాలేజీలకు వెళ్లి బోధన చేయరు. కానీ వారికి వేతనం అకౌంట్ వేస్తారు. వారికి నెలకు రూ. 5000 ఇస్తారు. మిగిలిన వేతనం మొత్తం తిరిగి కాలేజీలే తీసుకుంటాయి. ఇలాంటి వారికి చెందిన పాస్‌బుక్‌లు, ఏటీఎం కార్డులు కాలేజీల దగ్గరనే ఉంటాయి. కాబట్టి వారికి కేవలం రూ. 5000 చెల్లిస్తారు. ఈ విషయంపై అధ్యాపక సంఘాలు ప్రభుత్వానికి, జేఎన్‌టీయూ అధికారులకు ఎన్నిసార్లు ఫిర్యాదు చేసినా చర్యలు తీసుకోవడం లేదని అధ్యాపక సంఘాలు చెబుతున్నాయి. ఇక వేతనం సక్రమంగా ఇవ్వని అధ్యాపకులు తమకు ఎఐసిటిఇ నిబంధనల మేరకు వేతనాలు ఇప్పించేలాగా చర్యలు ప్రభుత్వం, యూనివర్సిటీలు చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

వార్త

రాజకీయాలను, నీతిని విడివిడిగా పరిగణించేవారు ఆ రెండింటిలో దేనినీ ఎన్నటికీ అర్థం చేసుకోలేరు.

-రూసో

# రాక్షసత్వానికి మించిన ఉన్మాదం

మహిళా రక్షణకోసం చట్టాలమీద చట్టాలు చేస్తున్నారు. అందుకు అనుగుణంగా నేరస్తులపై కేసులు పెడుతున్నారు. జైళ్లకు పంపుతున్నారు. అయినా అవేమీ ఆగడంలేదు. అంతకంతకు పెరిగిపోతున్నాయి. మానవీయ సంబంధాలకు తిలోదకాలు ఇస్తున్నారు. నైతికవిలువలు పట్టించుకోవడం లేదు. అగ్నిసాక్షిగా పెళ్లాడిన భర్తే కాలయముడుగా మారి కర్కశంగా హత్యలుచేస్తున్నారు. సొంత కూతురిపైనే అత్యాచారానికి ప్రయత్నించి మట్టుపెట్టాడు మరొక కామాంధుడు. ఇక ప్రేమించలేదని అన్నెంపున్నెం ఎరుగని అమాయక యువతులను దారుణంగా చంపినసంఘటనలు కోకొల్లలు. తాజాగా పెద్దపల్లిజిల్లాలో దారుణ సంఘటన చోటు చేసుకొన్నది. పొట్టచేతపట్టుకొని కూలీపనుల కోసం మధ్యప్రదేశ్ నుండి వచ్చిన పదిహేనేళ్ల బాలికపై ఓనలుగురు కిరాతకులు సామూహిక అత్యాచారానికి పాల్పడి, నరకం చూపించారు. చికిత్స అందక వాంతులతోపాటు, రక్తస్రావంతో తీవ్ర అస్వస్థతకు గురై మరణించింది. పోలీసుల జోక్యంతో ఈ కిరాతకం వెలుగు చూసింది. నిందితులను అదుపులోకి తీసుకొన్నారు. దాదాపు అన్ని సంఘటనల్లోనూ పోలీసులు నిందితులను ఒకటి, రెండు రోజుల వ్యవధిలోనే పట్టుకుంటున్నారు. కటకటాల వెనక్కిపంపుతున్నారు. అయినా మార్పురావడం లేదు. ఇటువంటి నేరాలకు పాల్పడినవారిని న్యాయస్థానాలుకూడా కఠినంగానే శిక్షిస్తున్నాయి. కుమార్తెపై లైంగికదాడికి పాల్పడిన తండ్రికి మరణించేవరకు కారాగారశిక్ష విధిస్తూ మొన్న మార్చిలో హైదరాబాద్‌లోని నాంపల్లి పన్నెండవ అదనపు ఎంఎస్‌జెకోర్టున్యాయమూర్తి తీర్పు చెప్పారు. ఇలా ఎన్నోకేసుల్లో కఠిన శిక్షలుపడుతున్నాయి. అయినా పోలీసులన్నా, చట్టాలన్నా జంకు గొంకు లేకుండాపోతున్నది. ఇటీవల చదువులు నేర్పే గురువులే విద్యార్థులతో అసభ్యంగా ప్రవర్తిస్తున్నారనే వార్తలు ఆందోళన కలిగిస్తున్నాయి. కొన్ని కేసుల్లో తల్లిదండ్రులు నేరుగా వెళ్లి ఆ అధ్యాపకులకు దేహశుద్ధి చేసిన సందర్భాలుకూడా ఉన్నాయి. ఇక సామూహిక అత్యాచారాలు కూడా అంతేలేకుండాపోతున్నది. ఇటీవల హైదరాబాద్‌లో ఒక బాలికపై ఆరుగురు కామాంధులు సామూహిక అత్యాచారానికి పాల్పడిన సంఘటన సంచలనం రేపింది. మహిళలు, పిల్లలపై అత్యాచారాలు, లైంగిక వేధింపుల కేసుల్లో త్వరితగతిన విచారణ జరపాలని కేంద్ర హోంశాఖామంత్రి విజ్ఞప్తిచేశారు. జాతీయ నేరగణాంకాల ప్రకారం 2016-20 మధ్యకాలంలో మహిళలపై ఒక లక్షా అరవైనాలుగు వేలు అత్యాచార కేసులు నమోదుకాగా ఒక్క 2020లో దాదాపు ఇరవై ఎనిమిది వేలకుపైగా నమోదయ్యాయి. అయితే ఈ అఘాయిత్యాలను అరికట్టే విషయంలో ప్రభుత్వాలు ముందుజాగ్రత్త చర్యలుతీసుకోవడం లేదు. జరిగిన తర్వాత అభివృద్ధి చెందిన సాంకేతిక పరికరాలు, పరిజ్ఞానంతో నిందితులను తొందరలోనే పట్టుకోగలుగుతున్నారు. కానీ జరగకుండా నిరోధించలేకపోతున్నారు. సమాజం కూడా ఈ విషయంలో సరైనరీతిలో స్పందించడం లేదేమోననిపిస్తున్నది. మొన్న హైదరాబాద్‌లో ఒక మహిళను వివస్త్రచేసి నానాహింస పెడు తుంటే ఒక్కరు కూడా అడ్డుకోకపోవడం అటుంచి వినోదం చూస్తున్నట్టు సెల్‌ఫోన్‌లలో వీడియోలు తీస్తున్నారంటే ఏమనుకోవాలి? సమాజం ఎటువైపు వెళ్తుంది? మొత్తంమీద దేశవ్యాప్తంగా కూడా ఈ వేధింపులు అంతకంతకు పెరిగిపోతున్నాయి. చదువుసంధ్యలు పెరిగేకొద్ది మనుషుల ప్రవర్తనలోమార్పు రావాలి. సాంకేతికంగా అభివృద్ధి చెందేకొద్దీ, విజ్ఞానం ఆర్జించే కొద్దీ మంచిఏదో, చెడేదో గ్రహించేవిచక్షణా జ్ఞానం పెరగాలి. కానీ దురదృష్టవశాత్తు అందుకు విరుద్ధంగా తిరోగమిస్తున్నామేమో ననిపిస్తున్నది. జరిగిన, జరుగుతున్న సంఘటనలు ఆవేదనే కాదు ఆందోళన కలిగిస్తున్నాయి. మహిళలపై జరుగుతున్న దాడులు సభ్యసమాజం తలవంచుకునేలా చేస్తున్నాయి. మొన్న హైదరాబాద్‌లో జరిగిన సంఘటన ఈ విషసంస్కృతి పెరిగిపోతుందనేందుకు అద్దంపడుతున్నది. పదేళ్లలోపు బాలబాలికలు సైతం బాధితులవుతున్నారనే సమాచారం గందరగోళం కలిగిస్తున్నది. పాఠశాలకు వచ్చిపోయే మార్గాల్లో ఆకతాయిలు సూటిపోటిమాటలతో లేతమనస్సులను గాయపరుస్తున్నారు. ఇలాంటి సంఘటనలు పోలీసులరికార్డులకు ఎక్కే అవకాశాలే తక్కువ. సంఘటనలు జరిగి గాయపడినప్పుడో, ప్రాణాలు పోయినప్పుడేతప్ప పోలీసుల దృష్టికి రావడంలేదు. ఇలాఎన్నో కేసులు నమోదుకాకుండానే మరుగునపడిపోతున్నాయి. ఏ యువతీ తాను వేధింపులకు గురవుతున్నానని పోలీసు స్టేషన్ మెట్లెక్కి ఫిర్యాదుచేయడానికి సాహసించడం లేదు. పోలీసులు వేసే సవాలక్ష ప్రశ్నలకు జవాబు చెప్పడం సాక్ష్యాలతో రుజువు చేయడం అయ్యే పనికాదని, ఒకవేళ అన్ని సమకూర్చినా వారు తీసుకునే చర్యలతో ఈ వేధింపులు ఆగిపోతాయని ఏ ఆడపిల్లనమ్మే పరిస్థితుల్లో లేదు. తెలంగాణ ప్రభుత్వం ఏర్పాటు చేసిన షీటీమ్‌లు కొంతవరకు ఆకతాయిల ఆటలు కట్టించగలుగుతున్నాయి. కొందరు వలపన్ని పట్టుకుంటున్నారు. కానీ పటిష్టమైన కఠినమైన శిక్షలు వేయించలేకపోవడంతోతిరిగి జైలునుంచి వచ్చి అదే రీతిలో వ్యవహరిస్తున్నారు. ఈ విషసంస్కృతి రోజురోజుకు పెరిగే సూచనలే కన్పిస్తున్నాయి. దీనిని నిరోధించాల్సిన బాధ్యత అటు పాలకులపైనే కాదు ఇటుసమాజంపై కూడాఉంది. ఎక్కడ స్త్రీలు పూజలందుకుంటారో అక్కడ దేవతలు కొలువై ఉంటారనేది నానుడి. సంస్కృతి, సంప్రదాయాలకు పెట్టింది పేరైన భారత్‌లో మాత్రం మహిళలకు భద్రత కొరవడుతున్నది. ఆదర్శణీయమైన, అత్యంత విలువైన మానవ వనరుల సంపదగా మహిళలను కొలవాల్సినదేశంలో నిత్యంవారిపై లైంగిక దాడులు, దౌర్జన్యాలు, వేధింపులు జరగడంఅత్యంత దురదృష్టకరం. చట్టాలు చేయడంతోనే సరిపోదు. రాజకీయాలకు అతీతంగా, త్రికరణశుద్ధిగా మహిళా రక్షణకు అందరూ కలిసికట్టుగా కృషి చేయాల్సిన అవసరం ఉంది.

అతనికేమీ తెలియదు. అయినా అన్నీ తెలుసుననుకుంటాడు. అటువంటి వాళ్లు రాజకీయంగా రాణిస్తారు.



జార్జి బెర్నార్డ్ షా

అసహ్యకర విషయాలను అద్భుతరీతిలో వివరించగలగడమే రాజనీతి శాస్త్రం.



ఐజక్ గోల్డ్‌బర్గ్

# ప్రాణాలు తీస్తున్న చదువులను సంస్కరించాలి

**తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్ కోసం ఫీజుల రూపంలో చెల్లించడం, వారు ఆశించిన మేరకు తాను చదవలేకపోవడం, చదివినా మనసుకెక్కకపోవడంతో మానసిక సంఘర్షణలకు గురై అటు తల్లిదండ్రులకు తాము ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను చెప్పిఒప్పించ లేక, ఇటు బోధన చేసిన అధ్యాపకులతో మనసు విప్పి తమ బాధలను వివరించలేక, మానసిక ఒత్తిడిని తట్టుకోలేక తనువు చాలిస్తున్నారు.**

దామెర్ల సాయిబాబ

మేధస్సును పంచేవారు మనిషి. మనస్సును పంచేవారు మహర్షి అన్నారు పెద్దలు. మన విద్యాలయాల్లో అంతో ఇంతో మేధస్సును అందిస్తున్నారు. కానీ మనస్సును పంచేవారే కరవైపోయారేమోననిపిస్తున్నది. అందుకే పరిస్థితులు వికటించి భావిభారత పౌరులుగా ఎదిగి ఎంతో ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థుల జీవితాల్లో అంధకారం అల్లుకొని అర్థాంతరంగా బలవన్మరణాల పాలవుతున్నారు. విద్య ఒకవ్యాపారంగా రూపాంతరం చెందినప్పటి నుండి ఈ దురదృష్టపు పరిస్థితులు దాపురిస్తున్నాయి. ఇవి రానురాను పెరిగిపోతుండడం అందరిలోనూ ఆందోళన కలిగిస్తున్నది. విద్యార్థి దశలోనే అర్థాంతరంగా తనువు చాలిస్తున్న భావిభారత పౌరులను చూసి దేశం నివ్వెరపోతున్నది. ఒకరు కాదు, ఇద్దరుకాదు యేటా దేశవ్యాప్తంగా వేలాది మంది విద్యార్థులు బలవన్మరణాలకు పాల్పడడం సర్వత్రా ఆవేదన, ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి. తల్లిదండ్రుల ఆశలను, ఆకాంక్షలను నెరవేరుస్తూ, కుటుంబంలో కాంతులు వెదజల్లే దీపాల్లాంటి వారు, భవిష్యత్‌లో దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన దివ్వెలు అర్థాంతరంగా, ఆకస్మికంగా ఆరిపోతున్నారు. కనీ, పెంచినవారి ఆశలను చిదిమేస్తూ కుటుంబాల్లో అంధకారాన్ని నింపుతూ కనుమరుగవుతున్న ఈ విద్యాదీపాల వెనుక ఎన్నో కారణాలు పైకి కన్పిస్తున్నా ఒత్తిడికి తట్టుకోలేకపోవడమే ప్రధాన కారణమనేది కాదనలేని వాస్తవం. కొన్ని సందర్భాల్లో తల్లిదండ్రులు ఆ గర్భశోకాన్ని భరించలేక అనారోగ్యంపాలై తనువులు చాలిస్తుంటే, మరికొందరు బలవంతపు చావులకు కూడా వెనుకాడడం లేదు. గతవారంలో తమిళనాడులో మెడికల్ కాలేజీలో ప్రవేశ అర్హత కోసం నీట్ పరీక్ష రెండుసార్లు రాసినా ఫలితం లేకపోవడంతో మూడోసారి వస్తుందో లేదో అనే అనుమానంతో పంతొమ్మిదేళ్ల జగదీశ్వరన్ అనే యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. ఫొటోగ్రాఫ్ వృత్తిలో ఉన్న తండ్రి సెల్వశేఖర్ ఇంటికి చేరుకునేసరికి కుమారుడు ఉరివేసుకొని చనిపోయి ఉండడంతో జీర్ణించుకోలేకపోయారు. కుమారుడికి నాలుగేళ్ల వయసు ఉన్నప్పుడే తల్లిని కోల్పోయాడు. ఒక్కగాను ఒక్క కొడుకును తల్లి, తండ్రి అన్నీతానై అల్లారుముద్దుగా పెంచుకొని డాక్టర్ చేయాలని కలలు గన్నాడు. రెండేళ్ల క్రితం పన్నెండో తరగతి మంచి మార్కులతో ఉత్తీర్ణులయ్యాడు. ఆ తర్వాత ఒక ప్రైవేట్ విద్యాసంస్థలో శిక్షణ పొంది రాత్రింబవళ్లు కష్టపడి చదివి ప్రయత్నించినా సీటు రాలేదు. వస్తుందో, రాదో అనే అనుమానంతో జగదీశ్వరన్ ఉరివేసుకొని చనిపోయాడు. అంత్యక్రియలు పూర్తి చేసిన తర్వాత కుమారుని మరణాన్ని దిగమింగుకోలేక సెల్వశేఖర్ కూడా ఆ రాత్రి అదే ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. అక్కడే కాదు దేశంలో విద్యార్థుల ఆత్మహత్యలు అంతకంతకు పెరిగిపోతున్నాయి. భారత్‌లో 1995 -2019 మధ్యకాలంలో వివిధ కారణాలతో లక్షాడెబ్బైరెండువేల అరవై మంది బలవన్మరణాలకు పాల్పడినట్లు జాతీయ నేరగణాంకాల విభాగం ఎన్‌సిఆర్‌బి స్పష్టంచేసింది. దేశంలో ప్రతి గంటకు సగటున ఒక విద్యార్థి బలవన్మరణానికి పాల్పడుతున్నాడని ఎన్‌సిఆర్‌బి గతంలో పార్లమెంటుకు నివేదించింది. పోనీ పది, ఇంటర్ పరీక్షలలో మంచిమార్కులతో పాస్ అయి పోటీ పరీక్షల్లో ర్యాంకులు సంపాదించి ఐఐటిల్లో సీట్లు పొందిన వారు సైతం ఈ చదువుల ఒత్తిడికి బలైపోతున్నారు. ప్రతిష్టాకరమైన ఐఐటీల్లో సీటు వచ్చిందని ఆనందంగా చేరుతున్న విద్యార్థులు కూడా అర్థాంతరంగా తనువు చాలిస్తున్నారు. గత నెలలో హైదరాబాద్ ఐఐటిలో చదువుతున్న విద్యార్థి విశాఖపట్నం వెళ్లి సముద్రంలో దూకి ఆత్మహత్య చేసుకున్నాడు. ఆ సంఘటన మరువకముందే మమతా నాయక్ అనే మరో విద్యార్థిని మొన్న బలవన్మరణానికి పాల్పడింది. 2019 నుంచి ఈ ఒక్క ఐఐటిలోనే ఏడుగురు బలవన్మరణాలకు పాల్పడ్డారు. ఇక్కడే కాదు ప్రతిష్టాకరమైన జాతీయ విద్యాసంస్థల్లో చేరిన మెరికల్లాంటి విద్యార్థినీ విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఐఐటీల్లో ఇప్పటి వరకు ముప్పైతొమ్మిది మంది విద్యార్థులు, కేంద్రీయ యూనివర్సిటీల్లో ఇరవైఐదు మంది, ఎన్ఐటిలలో మరో ఇరవైఐదు మంది, ఐఐఎంలలో నలుగురు, ఐసర్లలో ముగ్గురు, ట్రిపుల్ ఐటిల్లో ఇద్దరు ఆత్మహత్యలకు పాల్పడినట్లు అధికారరికార్డులే వెల్లడిస్తున్నాయి. దేశంలో విద్యార్థుల బలవన్మరణాలు ప్రధానమంత్రి నరేంద్ర మోడీని సైతం కదలించాయి. పరీక్షల ఒత్తిడిని ఎలా ఎదుర్కోవాలని తెలియచేస్తూ 'ఎగ్జామ్స్ వారియర్స్' అనే పుస్తకాన్ని ప్రధానే

## ఒక్క మాట

స్వయంగా రాశారు. పది, పన్నెండు తరగతుల విద్యార్థులు పరీక్షల ఒత్తిడిని ఎలా తట్టుకొని జయించాలనే విషయాన్ని ఆ పుస్తకంలో విశ్లేషించారు. మార్కులకన్నా తమకు సహజంగా ఉండే నైపుణ్యాలపై విద్యార్థులు దృష్టి సారించాలని సూచించారు. ఈ బలవంతపు చావులకు కారణాలు ఎన్నో ఉన్నాయి. కారకులెందరో ఉన్నారు. ప్రాచీన భారత విద్యావిధానంలో కళలకు చక్కటి స్థానం ఉండేది. ఆచరణాత్మక పరీక్షా విధానాలను అవలంబించేవారు. నలంద, తక్షశిల విశ్వవిద్యాలయాల పరీక్షల్లోపాల్గొనేందుకు విదేశాల నుంచి విద్యార్థులు తరలివచ్చేవారు. అప్పట్లో తరగతి గదుల్లో తక్కువ బోధించేవారు. ప్రయోగాత్మక విద్యకు అధికప్రాధాన్యత ఇచ్చేవారు. స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత కూడా ప్రభుత్వబడులే కానీ ప్రైవేట్ బడులు అంతగా లేకపోయేవి. ఎక్కడో ఒకటి, రెండు ఉన్నా వాటి నిర్వాహకులు కూడా లాభాపేక్షలేకుండా విద్యాబోధనే ధ్యేయంగా నడిపేవారు. తెలంగాణాలో వాటిని 'కాణిగ' బడులనేవారు. కానీ రానురాను విద్య ఒక వ్యాపారంగా రూపాంతరం చెందింది. మారుతున్న కాల, మాన పరిస్థితులకు అనుగుణంగా తల్లిదండ్రుల ఆకాంక్షలను దృష్టిలో ఉంచుకొని అవసరమైన విద్యను అందించడంలో ప్రభుత్వపరంగా విఫలమవుతున్నారనే చెప్పొచ్చు. విధానాలు, ఆలోచనలెన్నో ఉన్నాయి. అమలుకు నోచుకోవడం లేదు. ప్రైవేట్ విద్యపై ఆధారపడాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. మరొక పక్క పిల్లల చదువులకై తల్లిదండ్రులకు ఆరాటం, ఆసక్తి అంతకంతకు పెరిగి వారిని చదివించుకోవడం ఒక్కటే వారి జీవిత లక్ష్యంగా మారింది. అందుకోసం తల్లిదండ్రులు చేస్తున్న త్యాగాలు చూస్తుంటే విస్తుపోవాల్సిందే. పిల్లల చదువుల కోసం పల్లెల నుంచి కడుపు చేతపట్టుకొని పట్టణాలకు, నగరాలకు వలసవచ్చి చిన్నాచితక ఉపాధితో జీవనం సాగిస్తున్నారు. వచ్చేకొద్దిపాటి జీతంతో పొదుపు చేసి ఫీజులు కడుతున్నారు. మధ్యతరగతి కుటుంబాల పరిస్థితి ఇందుకు భిన్నంగా లేదు. కేవలం కార్పొరేట్ కాలేజీల్లో చదివితేనే తాము కోరుకున్న కాలేజీల్లో కావాల్సిన కోర్సులో సీటు దొరుకుతుందనే ప్రచారం పెరిగిపోయింది. మరొక పక్క ఇంజినీరింగ్, ఐఐటి, మెడికల్ వంటి ఉన్నత విద్యను అభ్యసించినపిల్లలకు వెంటనే ఉద్యోగాలు దొరకడమో, లేక విదేశాల్లో జీవనోపాధిలభించడమో చూస్తున్న తల్లిదండ్రులు తమ పిల్లలు కూడా అలాంటి జీవన సుఖాన్ని పొందాలని ఆరాటపడుతున్నారు. ఈ బలహీనతలను సొమ్ముచేసుకోవడంలో కొన్నికార్పొరేట్ కాలేజీలు వ్యవహరిస్తున్న తీరు ఆందోళన కలిగిస్తున్నది. ఎన్నివేలమంది తమకాలేజీలో చదివితే ఎందరికి ర్యాంకులు వచ్చాయో చెప్పరు. కేవలం పదుల సంఖ్యలో వచ్చిన ర్యాంకులగూర్చి పెద్దఎత్తున ప్రచారం చేసుకుంటున్నారు. తమ కాలేజీలో చదివినవారికే ర్యాంకులు, సీట్లు వస్తాయని భ్రమలు కల్పిస్తున్నారు. ఇక పిల్లలపై పడుతున్న ఒత్తిడి అంతా ఇంతా కాదు. ఆటపాటల్లేవు, మరో ధ్యాస, వ్యాపకానికి అవకాశం లేకుండా చదివే లక్ష్యంగా రాత్రింబవళ్లు వారిపై ఒత్తిడి పెంచి చదివిస్తున్నారు. వారుపడుతున్న మానసిక ఒత్తిడి అంతా ఇంతా కాదు. ఈ మానసిక ఒత్తిడితోపాటు అశాంతి భరించలేక అటు తల్లిదండ్రులను ఒప్పించలేక, తమలో తాము నలిగి నలిగి విపరీతమైన టెన్షన్‌కు గురైఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. కొన్ని సందర్భాల్లో తాను ఎందుకు ఆత్మహత్యకు పాల్పడాల్సి వచ్చిందో స్పష్టంగా లేఖలు రాసి తనువు చాలిస్తున్నారు. తలతాకట్టుపెట్టి అప్పోసొప్పో చేసి లక్షలాది రూపాయలు తల్లిదండ్రులు తమ భవిష్యత్ కోసం ఫీజుల రూపంలో చెల్లించడం, వారు ఆశించిన మేరకు తాను చదవలేకపోవడం, చదివినా మనసుకెక్కకపోవడంతో మానసిక సంఘర్షణలకు గురైఅటు తల్లిదండ్రులకు తాము ఎదుర్కొంటున్న వాస్తవ పరిస్థితులను చెప్పిఒప్పించ లేక, ఇటు బోధన చేసిన అధ్యాపకులతో మనసు విప్పి తమ బాధలను వివరించలేక, మానసిక ఒత్తిడినితట్టుకోలేక తనువుచాలిస్తున్నారు. అయితే కొందరు అధ్యాపకులకు కొన్నిసంధర్భాల్లో అర్థమైనా యాజమాన్యాలవ్యాపారకాంక్ష వెరసి పెదవి విప్పలేకపోతున్నారు. ఇలా బట్టీపట్టి ర్యాంకులు సంపాదించిన వారిలో కొందరికి ఐఐటి లాంటి సంస్థలో చేరినా, అక్కడ బోధనాపద్ధతులు, విధానంలో ఇమడలేకపోతున్నారు. ఇలా ఈ చావులకు ఎన్నో కారణాలున్నాయి. ఇప్పటికైనా పాలకులు రాజకీయాలకు అతీతంగా ఆలోచించాలి. స్వేచ్ఛాయుత వాతావరణంలో ఒత్తిడిలేని విద్యావిధానాల రూపకల్పన దిశగా మేధావులు ఆలోచించాలి. విద్యార్థిలోకాన్ని ఈ బలవంతపు చావులనుంచి బయటపడేసేందుకు ప్రభుత్వాలు యుద్ధప్రాతిపదికపై చర్యలు చేపట్టాల్సిన తరుణమిది. ఇందులో ఎలాంటి నిర్లక్ష్యం చేసినా దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాల్సిన ఉజ్వల భవిష్యత్ ఉన్న విద్యార్థులను దేశం కోల్పోతుంది. ఏకోణంలో చూసినా చదువులపేరుతో లేత మనసులను బలిపీఠం ఎక్కించడం ఏమాత్రం సమంజసంకాదు. ●

# సమగ్ర భావాల చిత్రమే ఫొటోగ్రఫీ

కామిడి సతీష్‌రెడ్డి

అందమైన జ్ఞాపకాలు, తియ్యటి అనుభూతులు, మధుర ఘట్టాలు, విషాద సన్నివేశాలు, వెలకట్టలేని దృశ్యాలను పదికాలాలపాటు పదిలంగా మనకళ్లముందు ఉంచేది ఫొటో. జీవితంలో అత్యంత సంతోషకరమైన క్షణాలను, గత స్మృతులను నెమరవేసుకోవడం ఫొటోలతోనేసాధ్యం. వంద మాటలతో చెప్పలేనిది ఒక్క ఫొటోతో చెప్పొచ్చు. మనసు దోచే దృశ్యాలు. ఆలోచింపచేసే రూపాలు, వెరసి ఫొటోగ్రఫీ. అంతటి శక్తివంతమైనది ఫొటోగ్రఫీ. ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని జరుపుకుంటారు. ఎన్నో భావాలను ఒక చిత్రంతో తెలిపే గొప్పదనం ఫొటోగ్రఫీకి ఉంది. ఆధునిక కాలంలో మానవజీవితంతో ఫొటోగ్రఫీకి విడదీయలేని బంధం ఉంది. ఫొటోగ్రఫీకి శతాబ్దాల చరిత్ర ఉంది. రసాయనాలతో రూపొందించిన ప్లేటుపై కాంతిచర్యతో ఓ రూపాన్ని బంధించడాన్ని ఫొటోగ్రఫీ అంటారు. రెండు గ్రీకు పదాల కలయికే ఫొటోగ్రఫీ. ఫొటో అంటే చిత్రం. గ్రఫీ అంటే గీయడం అని అర్థం. ఫొటోగ్రఫీ అంటే కాంతితో చిత్రాన్ని గీయడం. 18వ శతాబ్దంలో పారిస్‌లో నలుపు తెలుపులతో ప్రారంభమైన ఛాయాచిత్రం కాలక్రమంలో రంగులు అద్దుకుంటూ కొత్తపుంతలు తొక్కుతోంది. డిజిటల్ సాంకేతిక విప్లవం ఫలితంగా ఇప్పుడది సెల్‌ఫోన్‌లో ఒదిగిన కెమెరాలు, పాకెట్ కెమెరాల రూపాల్లో సామాన్యుడి చేతిలో ఇమిడి ఉంది. ఫ్రాన్స్‌కు చెందిన లూయిస్ జే.ఎం. డాగ్యూరే 1837లో ఫొటోగ్రఫీ ప్రాసెస్‌ను కొనుగొన్నారు. అంతకుముందు 1826లో ఫ్రాన్స్‌కు చెందిన జోసెఫ్ నైసిఫోరా నీప్సీ ఫొటోగ్రఫీ చరిత్రలో తొలిసారిగా ఛాయాచిత్రాన్ని తయారు చేశారు. ఇంటి వెనుక పెరట్లో ఎనిమిది గంటలపాటు ఛాయాచిత్రాన్ని సిల్వర్ అణువులు ఉన్న ప్లేట్‌పై బంధించారు. కానీ దానిని ఎక్కువ రోజులు నిల్వ చేయలేకపోయారు. 1839జనవరి 9 ఆగస్టు 19న ఫ్రాన్స్‌ప్రభుత్వం ఫొటోగ్రఫీపై పెటెంట్ హక్కులను కొనుగోలు చేసి దానిని ప్రపంచానికి ఉచిత బహుమతిగా అందించింది. అందుకే యేటా ఆగస్టు 19న ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవంగా జరుపుతున్నారు. ఇండియా ఇంటర్నేషనల్ ఫొటోగ్రఫీ కౌన్సిల్ 1991 నుంచి దేశంలో ప్రతియేటా ఆగస్టు 19న ఫొటోగ్రఫీ దినోత్సవాన్ని జరపడం ప్రారంభించింది. మనదేశంలో 1857 వరకు కూడా ఫొటోగ్రఫీ అందుబాటులోకి రాలేదు. కేవలం బ్రిటిష్‌రాజు, జమిందారులు, సిపాయిలు మాత్రమేదీన్ని ఉపయోగించేవారు. 1877 నుంచి ఫొటోగ్రఫీ సామాన్యులకు అందుబాటులోకి వచ్చింది. దేశంలో మొట్టమొదటిసారిగా లాలా దీనదయాళ్ ఫొటోగ్రఫీకి శ్రీకారం చుట్టారు. ఫొటోగ్రఫీకి ప్రాణమైన కెమెరాలు మొదట్లో చాలా పెద్ద సైజులో డబ్బా అంత ఉండేవి. ఆ పరికరాల ధర తక్కువే అయినా మానవ కృషి నైపుణ్యంపైనే ఫొటోగ్రఫీ ఆధారపడి ఉండేది. మొదట్లో ఎయిమ్ అండ్ షూట్ కెమెరాలు వాడుకలో ఉండేవి. ఇవి ఆకారంలో పెద్దగా ఉన్నా కొద్దిదూరంలోని వస్తువులనే కెమెరాలలో బంధింగలిగేవి. తర్వాత ఫీల్డ్ కెమెరాలు వచ్చాయి. ఇవే నల్లగుడ్డతో ముసుగు వేసుకొని ఫొటోతీసే కెమెరాలు. ఆ తర్వాత టిఎల్ఆర్ (ట్విన్‌లెన్స్ రిఫ్లెక్టర్) కెమెరాలు వచ్చాయి. మెడలో కెమెరా వేసుకొని కిందికిచూస్తూ ఫొటోలు తీసేవారు. ఎస్ఎల్ఆర్ (సింగిల్ లెన్స్ రిఫ్లెక్టర్) కెమెరాలు వచ్చిన తర్వాత 35 ఫొటోలు తీసే సామర్థ్యం వచ్చింది. ఇందులో లెన్స్ మార్చుకునే సదుపాయమూ వచ్చింది. ఆ తర్వాత డిజిటల్ కెమెరాల రాకతో ఫొటోగ్రఫీకి నిర్వచనమే మారిపోయింది. చిన్న సైజు మెమొరీ కార్డుతో వందలాది ఫొటోలు తీసే సామర్థ్యం, స్పష్టమైన రంగుల్లో అద్భుతమైన ఫొటోలు తీసే నైపుణ్యం అందరికీ అందుబాటులోకి వచ్చింది. కేవలం ఫొటోగ్రఫీనే వృత్తిగా ఎంచుకునేవారు కొందరైతే మరికొందరు సృజనాత్మకతను చాటుకునేందుకు ఫొటోగ్రఫీపై మక్కువ చూపిస్తున్నారు. హైదరాబాద్‌లో ఫొటోగ్రఫీ సంబంధిత రంగాల్లో విస్తృతమైన అవకాశాలున్నాయి. రోజుకో కొత్తదనాన్ని ఆస్వాదించే నగరంలో ఫ్యాషన్ రంగంలో ఎక్కువ అవకాశాలున్నాయి. నగరంలోని జెఎన్‌టియూలో బ్యాచ్‌లర్ ఆఫ్‌ఫైన్ ఆర్ట్స్, ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని వెంకటేశ్వర ఫైనార్ట్స్ కళాశాల, లకోటియా ఫ్యాషన్ ఇన్‌స్టిట్యూట్‌లలో ఫొటోగ్రఫీలో శిక్షణనిస్తున్నారు. వీటిలోనే కాకుండా పలు ప్రైవేట్ శిక్షణ కేంద్రాల్లో కూడా ఫొటోగ్రఫీలో శిక్షణ ఇస్తున్నారు. ఆర్థికంగా వెనుకపడ్డ ఫొటోగ్రాఫర్‌లను గుర్తించి వారికిలోను సౌకర్యంకల్పించాలి. 51 సంవత్సరాలు దాటిన వారికి నెలనెల పింఛన్ ఇవ్వాలి. ●

## ప్రజావాక్కు

### తమకోనీతి పరులకో నీతి

తమ పార్టీ ఎమ్‌పి మహిళల పట్ల ఎలా ప్రవర్తించినా వారిని ఎంతలా బాధించినా పర్వాలేదు అనుకుంటారు. బాధిత మహిళలను పట్టించుకోరు. కనీసం సానుభూతి అయినా చూపరు. బాధించినా ఎమ్‌పిని ఏమీ చేయరు. ఆయనకు ఎటువంటి శిక్ష విధించరు. తమపార్టీ అధికారంలో ఉన్న రాష్ట్రంలో మహిళలను సమాజంలోని ప్రతి పౌరుడు సిగ్గుతో తలవంచుకునేలా అవమానించినా అంతే వారికి బాధ అనిపించదు. అయితే తమ పార్టీకి చెందిన మహిళా ఎమ్‌పికో మహిళా మంత్రికో అవమానం జరిగితే ఊరుకుంటారా? తెలిసో, తెలియకో వారి పట్ల ఎవరైనా చిన్నపొరపాటు పని చేసినా నానా యాగీ చేస్తారు. గోరంతని కొండంతచేయడం కొండంత విషయాన్ని గోరంతగా భావించి తీసిపారేయడం బిజెపి నాయకులకి తెలిసినంతగా మరొకరికి తెలియదేమో.

-మిథునం, హైదరాబాద్

### వృద్ధులపై దయ చూపాలి

రాష్ట్రంలో వృద్ధులకు కలిగే ఇబ్బందులు సచివాలయం సిబ్బంది తొలగించాలి. ఒకవృద్ధునికి వయసు 60సంవత్సరాలు దాటే ఉంది. అయితే అతనికి ఆధార్ కార్డులో 59 సంవత్సరాలు అని ఉంది. అందుకే నీకు వృద్ధాప్య పింఛన్ రాదు అని సచివాలయం సిబ్బంది, వాలంటీర్ అంటున్నారు. సచివాలయం, వాలంటీర్ల తప్పుకాదు. ఇటువంటి పరిస్థితుల్లో మెడికల్ ఆఫీసర్, తహాశీల్దార్‌ల వద్ద వయసు నిర్ధారించే పత్రాలు ఇవ్వాలని ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి ఒక జి.ఓ.ను జారీ చేసి సచివాలయానికి, మెడికల్ ఆఫీసర్‌లకు, తాహాశీల్దార్‌లకు జిల్లా కలెక్టర్‌లకు జి.ఓ నకళ్లు పంపాలి.

-శీరాపు శ్రీనివాసరాజు, విజయనగరం జిల్లా

### భాషా పండితుల పట్ల నిర్లక్ష్యమేలా?

స్కూల్ అసిస్టెంట్‌తో సమానమైన విద్యార్హత కలిగి ఉండి, సెకండరీ గ్రేడ్ టీచర్ హోదాతో ఉన్నత పాఠశాలలో ఆరవ తరగతినుండి పదవ తరగతివరకు మాతృభాష బోధిస్తున్న పండితులకు ఉన్నతస్థాయిహోదా మాత్రం దక్కడం లేదు. సమాన పనికి సమాన వేతనం అమలు కావడం లేదు. స్కూల్ అసిస్టెంట్లతో సమానంగా ప్రత్యేక తరగతులు నిర్వహిస్తున్న భాషా పండితుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం విడనాడాలి. వెట్టిచాకిరికి స్వస్తి పలకాలి. ముఖ్యమంత్రి ప్రపంచ తెలుగు మహాసభల హామీ మేరకు, స్కూల్ అసిస్టెంట్లుగా పదోన్నతులు ఇస్తే న్యాయం కలుగుతుంది.

-ముక్కపల్లి సాగర్, సిద్దిపేటజిల్లా

### వీడని కులవివక్ష

బ్రిటిష్ వలస పాలన ముగిసినప్పుడు కులవివక్ష, మహిళల అణచివేత, మతపరమైన హింసతోసహా అన్ని రకాల దోపిడీ, అణచివేత నుండి విముక్తి పొందాలనిభారతదేశ ప్రజలు ఆశించారు. కొత్త పాలకులు మనదేశ ప్రజల కన్నీళ్లు తుడుస్తామని హామీ ఇచ్చారు. స్వతంత్ర భారతరాజ్యం సమాజంలోని సభ్యులందరినీ మనుషులుగా, పౌరులుగా సమాన హక్కులతో పరిగణిస్తుందని ప్రజలు ఆశించారు. స్వాతంత్ర్యం వచ్చి ఇన్నేళ్లయినా మణిపూర్, హర్యానాలలో ఇటీవల జరిగిన సంఘటనలు దేశంలోని భయంకరమైన పరిస్థితులకు నిదర్శనం. ప్రజలు తమతమ కులం, జాతి, గిరిజన గుర్తింపు ఆధారంగా హింసాత్మక దాడులకు గురి అవుతున్నారు. వలస పాలన నుండి విముక్తి, ఆర్థిక దోపిడీ నుండి లేదా పేదరికం, ఆకలి నుండి స్వేచ్ఛను తీసుకురాలేదు.

-ఆళవందార్ వేణు మాధవ్, హైదరాబాద్

### ఊహాలోకంలో హీరోలు

సినిమాహీరోలు పాల్గొనే బహిరంగ సభలకు తండోపతండాలుగా జనం వస్తారు. వారితో ఆ హీరో అభిమానులు కూడా ఉంటారు. వారు తమ అభిమాన హీరో మాట్లాడే ప్రతిమాటకు చప్పట్లు కొడతారు. ఈలలు వేస్తారు. కేకలు పెడుతూ నానా గొడవ చేస్తారు. చిరంజీవి విషయంలోనూ ఇలానే జరిగింది. ఆయన ఎక్కడ బహిరంగ సభ పెట్టినా ఇసుక వేస్తే రాలనంత మంది జనం వచ్చారు. అడుగడుగునా హారతులు పట్టి ఆశీర్వదించారు. చిరంజీవి ప్రజారాజ్యం పార్టీకి ప్రజల నుంచి విశేష స్పందన లభించింది. దాంతో తాను గెలిచేసినట్టు అధికారంలోకి వచ్చేసినట్టు ముఖ్యమంత్రిని అయిపోయినట్టు ఊహాలోకాల్లో విహరించారు. అయితే ఆయన ఊహలు నిజం కాలేదు. అనుకున్నదొక్కటిఅయిందొక్కటిబోల్తాపడ్డావులే అన్నట్టుగా అయింది.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

### పెరుగుతున్న అవినీతి


బిజెపి జాతీయనాయకులు ఆంధ్రప్రదేశ్‌కివెళ్లి జగన్ పాలన అంతా అవినీతిమయం అంటారు. తెలంగాణకు వచ్చి కెసిఆర్ పాలనను అదేమాట అంటారు. ఇంతటి అవినీతి ప్రభుత్వం దేశంలోని ఏ రాష్ట్రంలోను లేదని అంటారు. మరో ప్రతిపక్ష పార్టీ పాలిత రాష్ట్రానికి వెళ్లినా అంతే. ఎన్నికలు జరిగేముందు వారి నోటి నుంచి వచ్చే మాట ఇదే. అయితే నిన్నమొన్నటివరకు వారిపాలనలో ఉన్న కర్ణాటకలో బహిరంగంగా అవినీతి కార్యకలాపాలు జరిగాయి. బొమ్మై ప్రభుత్వంనలభైశాతం కమిషన్ల ప్రభుత్వంగా పేరు తెచ్చుకుంది.

-జి. అశోక్‌రాయ్, నెల్లూరుజిల్లా

# పెరుగుతున్న ఆర్థిక అసమానతలకు కారకులెవరు?

బి.లలితానంద ప్రసాద్

అతి పురాతన ప్రజాస్వామ్య దేశంగానే కాక అత్యంత సంపన్న దేశంగా ఆర్థికంగా, వాణిజ్యపరంగా, సాంకేతికంగా, సైనికంగా వివిధ రూపాల్లో అగ్రరాజ్యం అమెరికా ఎన్నెన్నో ఇతర దేశాలకు ఒక ఆదర్శంగా, అమెరికా అనుసరించే మార్గం చిరకాలంగా భాసిల్లుతుంది. అన్ని ప్రజాస్వామ్యదేశాల్లో మాదిరిగానే ఇక్కడ కూడా ఆర్థికం రాజకీయం కలగలిసి పోయింది. పర్యవసానంగా అక్కడ ఆర్థిక అసమానతలు అనూహ్యంగా పెరిగిపోయాయి. వీటికి ప్రోద్బలం అక్కడి స్వతంత్ర ఆర్థిక వ్యవస్థ, స్వేచ్ఛ వాణిజ్యం, ఫ్రీ మార్కెట్ లాంటివి కారణాలుగా నిపుణులు పరిగణిస్తూ ఉంటారు. వీటి వెనుక అసలు కారణాలు ఇప్పుడు బహిర్గతం అవుతున్నాయి. కటిక వాస్తవాలు వెలుగులోకి వస్తున్నాయి. అక్కడ జరిగిన, జరుగుతున్న ఆడిట్‌పై ఆడిట్ నివేదిక రూపంలో, తనిఖీలలో అత్యున్నత ప్రమాణాలు అమెరికాతోపాటు ఎక్కడైనా పెట్టుబడుల మార్కెట్లు, పెట్టుబడిదారులకు ఎల్లప్పుడూ అత్యవసరం. తప్పనిసరి. ఈ దృష్టితోనే ఇదే విషయంలో అప్పటిఅమెరికా అధ్యక్షులు జార్జ్ డబ్ల్యూబుష్ ఆడిట్‌పై పర్యవేక్షణ నియామక బోర్డుపై సంతకం చేసే సందర్భంగా స్వేచ్ఛ మార్కెట్ ప్రాథమిక సూత్రాల అయిన కొనుగోళ్లు, అమ్మకాలు, పొదుపు, పెట్టుబడి, లాంటి వాటిలో స్పష్టమైన నిబంధనలు, పూర్తి నిజాయితీతో కూడిన విశ్వసనీయత అవసరం. అసలైన సవాళ్లు, నిజమైన సవాళ్లు వీటి వాస్తవిక నిజాయితీ సమాచారంపై ఆధారపడి ఉంటుంది అని ఇచ్చిన సందేశం వీటి ప్రాధాన్యతను ప్రస్ఫుటం చేస్తుంది. ఇది వీటి అవశ్యకతను తెలుపుతుంది. ఈ ఆడిట్‌పై ఆడిట్ చేసే పర్యవేక్షక బోర్డు రిపోర్టులు గమనిస్తే అమెరికాలో వరుసగా రెండవ సంవత్సరం కూడా అక్కడి సంస్థలు, కంపెనీలు ఇచ్చే రిపోర్టుల్లో నాణ్యత పడిపోవడం గమనార్హం. ఇది ఎంతో అసమర్థనీయం. ఈ బోర్డు గత నెల 24న రిలీజ్ చేసిన అంతిమ రిపోర్టు ప్రకారం వారి తనిఖీ 2022కు సంబంధించిన రిపోర్టులోదాదాపు నలభై శాతానికి మించిన లోపాలతో ఉన్నట్లు పేర్కొన్నారు. ఆ లోపాలలో వారు కనుగొన్నది, వాటిని అంతకు ముందు ఆడిట్ చేసిన వారు వ్యక్తపరిచిన అభిప్రాయాలకు ఎలాంటి ఆధారాలు లేవు. ఈ బోర్డు రిపోర్టు తెలిపేది ఏమంటే రిపోర్ట్‌లపై అమెరికాలో ప్రామాణికతపై సంతకాలు చేసేవారు సంబంధిత ఫైనాన్షియల్ స్టేట్మెంట్‌పై తనిఖీ చేయాల్సినంతగా చేయడం లేదని రుజువు అవుతుంది. ఏ విధంగా పరిగణించినా ఇది చాలా తీవ్ర



సమస్య. ఈ తనిఖీ బోర్డు సంబంధిత ఆడిట్ సంస్థలపై తగు చర్యలను ఎన్ఫోర్స్మెంట్ విభాగాలకు అప్పగించుటకు ఏమాత్రం సంశయించలేదు. గత సంవత్సరం 2022లో ఈవిధంగా చర్యలు గైకొని అపరాధ రుసుము విధించినవి అంతకుముందు 2021లో కన్నా రెట్టింపు ఉన్నట్లు బోర్డు పేర్కొంది. ఆడిట్ క్వాలిటీ పెరగాలంటే ఆడిటర్లు తమ బాధ్యతల నిర్వహణలో పారదర్శకత కీలకం. అది శక్తివంతమైనదిగా గుర్తించాలి. పాటించాలి. వీటిలో పారదర్శకత కొరకు చేసే ప్రయత్నాలలో భాగంగా ఈ బోర్డు తమ రిపోర్టుల్లో అదనపు సమాచారం పొందుపరుస్తుంది. గతంలో ఎన్నడూలేనంతగా వాటిలో ఆడిటర్లు స్వతంత్ర నియంత్రణతో సహా, గత నెల జులై మధ్యలో వారి వెబ్‌సైట్లలో ఇందుకొరకు అదనపు పరికరాలు ఏర్పరిచారు. తద్వారా ఆడిట్ సంస్థల దేశవ్యాప్త వైఫల్యాలను పరస్పరం పోల్చుకోవడానికి, స్వీయ మెరుగుదలకు. వీటి ద్వారా కంపెనీ డైరెక్టర్లు, ఆడిట్ కమిటీలు వీటిని ఉపయోగించుకోవడం ద్వారా ఆడిట్ సంస్థల తనిఖీ ఫలితాల్లో మరింత బాధ్యతాయుతంగావించడానికి, పెట్టుబడిదారుల తరపున మరింత క్లిష్టమైన ప్రశ్నలు సంధించడానికి కాను. అంతిమంగా ఈ వైఫల్యంపై బాధ్యత అంతా ఆడిటర్లదే. కాబట్టి వారే దీన్ని సరిదిద్దాలి. తాము ఆడిట్ చేసే సంస్థల జవాబుదారీ తనం కూడా ఈ విషయంలో వారికి అదనపు ప్రోత్సాహాన్ని ఇస్తుంది అనేది కాదనలేని వాస్తవం. ఈ ప్రతి సంవత్సరం పెరిగే ఆడిట్ రిపోర్టులో నాణ్యత లోపాలకు కారణాలు అనేకం. అవి సంస్థ, సంస్థకు తేడాలు ఉంటాయి. అందువలన వీటన్నింటిని సరిదిద్దాలి. అంటే ఒకమూస ప్రమాణాలు చాలవు. దీనికి సంబంధించిన కారణాలను బట్టి అందుకు అనుగుణంగా అవసరమైన చర్యలు చేపట్టాలి. కొందరి అభిప్రాయం వీటికి కొవిడ్-19 కారణమంటున్నారు. అప్పటి రాజీనామాలు, టాలెంట్ కొరతతో తీవ్ర పోటీకి దారితీసిందంటున్నారు. మూడు సంవత్సరాల అనంతరం కూడా ఇంకా ఈ సాకులు చెల్లవు. ఈ సవాళ్లను ఎదుర్కోవడానికి సంస్థలన్నీ సరికొత్త వ్యూహాలు రూపొందించుకోవాలి. అలాగే కొవిడ్-19 వివరణతో 40 శాతం లోపాల్ని ఏమాత్రం కప్పిపుచ్చలేదు. ఈ బోర్డు తనిఖీ చేసిన అనేకసంస్థలు సంవత్సరాల తరబడి ఈ లోపాలకు పాల్పడుతున్నాయి. పెట్టుబడిదారులు సహజంగా ఆడిట్ రిపోర్ట్‌లను విశ్వసిస్తారు. క్యాపిటల్ మార్కెట్లో పెట్టుబడులకు వారి ఫైనాన్షియల్ రిపోర్టింగ్‌లతో సరిచూసుకుంటారు. ఆ విశ్వాసాన్ని సదా నిలుపుకోవడానికి, పెంచుకోవడానికి ఆడిటర్లు బాధ్యతగా, నిజాయితీతో, పూర్తి విశ్వసనీయ రిపోర్టులు మాత్రమే ఇవ్వాలి. లేకుంటే ఆయా సంస్థలపై పెట్టుబడి, పెట్టుబడిదారుల భవిష్యత్తు తలకిందులవుతాయి. అమెరికా లాంటి అగ్రదేశంలోనే సాంకేతికంగా, చట్టపరంగా, ప్రభుత్వజోక్యం ఏమాత్రం లేకుండా ఎంతో పటిష్టంగా ఉందనుకునే చోటే ఈఆడిట్ల బాగోతం ఇంత లక్షణంగా ఉంటే ఇక మనలాంటి వర్ధమాన దేశాల పరిస్థితి ఏమిటో ఆలోచించాలి. ●

ఎడిట్ పేజీకి..
ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# మణిపూర్‌లో సురక్షిత ప్రాంతాలకు పోలీసులు, ఉద్యోగుల బదిలీ!

**ఇంఫాల్, ఆగస్టు 18:** మణిపూర్‌లో వివిధ జాతుల భద్రతను దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొంది. దాదాపు 2వేల మంది ప్రభుత్వ ఉద్యోగులను సురక్షిత ప్రాంతాలకు బదిలీ చేసింది. వీరిలో పోలీసులు కూడా ఉండడం విశేషం. ఇటీవల ఆ రాష్ట్ర



ప్రభుత్వం సుప్రీంకోర్టుకు అందచేసిన నివేదికలో ఈ విషయాన్ని పేర్కొంది. దాదాపు నాలుగు నెలల నుంచి మణిపూర్‌లో జాతుల మధ్య తీవ్రమైన హింస చెలరేగిన విషయం విదితమే. దీంతో ప్రభుత్వ కార్యాలయాలు, న్యాయస్థానాల్లో పనిచేసే సిబ్బంది మధ్య కూడా తీవ్రమైన అంతరాలు తలెత్తాయి. ఇటీవల రాష్ట్రానికి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు ప్రధాని మోడీకి లేఖ రాశారు. పర్వత ప్రాంతాల్లోని ఐదు జిల్లాల వరకు ప్రత్యేకంగా ఓ చీఫ్ సెక్రటరీ, డిజిపిని ఏర్పాటు చేయాలని కోరారు. ఈ లేఖ రాసిన వారిలో బిజెపి ఎమ్మెల్యేలు కూడా ఉన్నారు. వారు కోరిన ఐదు జిల్లాల్లో చురాచాంద్‌పుర్, కాంగ్‌పోక్పి, చందేల్, తాంగౌపాల్, ఫర్జాల్‌కు కలిపి ఈ అధికారులను నియమించాలని వారు కోరుతున్నారు. ఈ ప్రాంతాల్లో కుకీ-జో ఆదివాసులు అధికంగా నివసిస్తుంటారు. ఇంఫాల్ లోయ తమకు ఏమాత్రం సురక్షితం కాదని పేర్కొన్నారు. ప్రభుత్వ పనితీరులో కీలకమైన హైకోర్టు, సచివాలయం, పోలీసు ప్రధాన కార్యాలయం ఇంఫాల్‌లోనే ఉన్నాయి. ఈ నేపథ్యంలో తమకు ప్రత్యేక కార్యాలయాలు అవసరమని కుకీ-జో ప్రజాప్రతినిధులు చెబుతున్నారు. అప్పుడు తమ వర్గాలకు చెందిన ప్రభుత్వ ఉద్యోగులు సమస్యలను ఎదుర్కోవడం తగ్గుతుందని పేర్కొంటున్నారు. ఈ నెలారంభంలో మణిపూర్ ప్రభుత్వం సుప్రీంకోర్టుకు స్టేటస్ రిపోర్టును అందించింది. ఐఎఎస్ అధికారులు, డ్రైవర్లు, ఫ్యూన్లు, సెక్యూరిటీ గార్డులు, స్కూల్ టీచర్లను వారు సురక్షితంగా భావించే ప్రాంతాలకు బదిలీ చేసినట్లు పేర్కొంది.

# రాణా పిటిషన్ కొట్టివేత.. భారత్‌కు అప్పగించేందుకు లైన్ క్లియర్?

**వాషింగ్టన్, ఆగస్టు 18:** 26/11 ముంబైపై దాడుల కేసులో కీలక నిందితుడైన తహవూర్ రాణాను భారత్‌కు అప్పగించడంపై కాస్త ముందడుగు పడింది. తనను భారత్‌కు అప్పగించాలన్న నిర్ణయాన్ని సవాలు చేస్తూ రాణా వేసిన ది రైటాఫ్ హెబియస్ కార్పస్ పిటిషన్‌ను అమెరికా కోర్టు కొట్టేసింది. అయితే కోర్టు నిర్ణయాన్ని రాణా సవాల్ చేసేందుకు ఇంకా అవకాశాలు మిగిలే ఉన్నాయి. తహవూర్ రాణాను అప్పగించాలని భారత్ చేసిన అభ్యర్థనకు అనుకూలంగా ఇటీవల కాలిఫోర్నియా జిల్లా కోర్టు తీర్పు ఇచ్చింది. భారత్-అమెరికా మధ్య ఉన్న నేరస్థుల అప్పగింత ఒప్పందానికి అనుగుణంగా కోర్టు ఈ ఆదేశాలిచ్చింది. అయితే ఈ ఆదేశాలను సవాల్ చేస్తూ రాణా ఇదే కోర్టులో ది రైటాఫ్ హెబియస్ కార్పస్ పిటిషన్‌ను దాఖలు చేశారు. ఇది రెండు రకాలుగా అమెరికా-భారత్ నేరస్థుల అప్పగింత ఒప్పందాన్ని ఉల్లంఘిస్తుందని రాణా తరపు అటార్నీ సదరు పిటిషన్‌లో పేర్కొన్నారు. ఇప్పటికే అమెరికాలో ఈ కేసుకు సంబంధించి అపరాధిగా తేలినా లేదా నిరపరాధిగా నిరూపించినా, అమెరికా-భారత్ ఒప్పందం ప్రకారం సదరు వ్యక్తిని అప్పగించడం కుదరదని రాణా తరపు అటార్నీ కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికే రాణాను ఇల్లినాయిస్ కోర్టు నిర్దోషిగా పేర్కొంది.



అయితే రాణా వాదనలను తోసిపుచ్చిన కాలిఫోర్నియా జిల్లా కోర్టు, అతడి పిటిషన్‌ను కొట్టేసింది. దీంతో రాణాను భారత్‌కు అప్పగించేలా అమెరికా విదేశాంగ మంత్రి ఆంటోనీ బ్లింకెన్ ఆదేశాలు జారీచేసేందుకు మార్గం సుగమమైంది. అయితే అప్పగింత ఆదేశాలను సవాల్ చేసేందుకు రాణాకు ఇంకా అవకాశాలున్నట్లు తెలుస్తోంది. రైటాఫ్ పిటిషన్ కొట్టివేయడాన్ని సవాల్ చేస్తూ రాణా నైన్త్ సర్క్యూట్ కోర్టులో అప్పీల్ చేశాడు. ఈ అప్పీల్‌పై విచారణ పూర్తయ్యేదాకా తన అప్పగింతపై స్టే విధించాలని కోరాడు. దీనిపై న్యాయస్థానం త్వరలోనే విచారణ జరపనుంది. 2008 నవంబరు 26న ముంబైలో ఉగ్రమూకలు జరిపిన భీకర దాడిలో దాదాపు 166 మంది ప్రాణాలు కోల్పోయిన విషయం విదితమే. ఈ కేసులో రాణా కీలక నిందితుడిగా ఉన్నాడు. పాకిస్థాన్ మూలాలున్న రాణా, ఆ దాడులకు ఆర్థికసాయం చేశాడన్న ఆరోపణలు ఎదుర్కొంటున్నాడు.

# మధ్యప్రదేశ్‌లో బిజెపి 18 యేళ్ల పాలనంతా కుంభకోణాలమయం




## కాంగ్రెస్ 'అభియోగపత్రం' విడుదల

**భోపాల్, ఆగస్టు 18:** మధ్యప్రదేశ్‌లో గత 18 యేళ్లలో బిజెపి ప్రభుత్వ ఆధ్వర్యంలో చోటుచేసుకున్న అవినీతి అక్రమాలను క్రోడీకరించి ఓ 'అభియోగపత్రం'ను కాంగ్రెస్ పార్టీ శుక్రవారం విడుదల చేసింది. కాంగ్రెస్ పార్టీ మధ్యప్రదేశ్ శాఖ చీఫ్ కమల్‌నాథ్ ఇక్కడ నిర్వహించిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. గూగుల్‌లో 'స్కామ్' అని వెతికితే ముఖ్యమంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ చిత్రం తెర పైకి వస్తుందని ఎద్దేవా చేశారు. మధ్యప్రదేశ్‌లో గత 18 యేళ్ల కాలంలో అవినీతి కుంభకోణాలకు శివరాజ్‌సింగ్ చౌహాన్ ప్రభుత్వం ప్రపంచ రికార్డు నెలకొల్పిందని కమల్‌నాథ్ అన్నారు. బిజెపి స్కామ్‌ల చిట్టా చాంతాడంతా ఉందని, అందులో ప్రధానమైన కుంభకోణాల గురించి పేర్కొంటూ అభియోగాల చిట్టాలో పేర్కొన్నామని ఆయన అన్నారు. 50 శాతం కమీషన్ రాజ్‌ను ఏకంగా కుంభకోణాల రాష్ట్రంగా బిజెపి ప్రభుత్వం మార్చేసిందని మధ్యప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ చీఫ్ కమల్‌నాథ్ దుయ్యబట్టారు. 2018 నుంచి 2020లో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఈ కుంభకోణాలపై ఎందుకు దర్యాప్తు చేయించలేదని విలేకరులు ప్రశ్నించగా తాను 2018 మోడల్‌ను కాదని, తానిప్పుడు 2023 మోడల్‌నని కమల్‌నాథ్ అన్నారు. తమ ప్రభుత్వం కేవలం 15 నెలల కాలమే అధికారంలో ఉందని, అందులో రెండున్నర నెలలు 2019 లోక్‌సభ ఎన్నికలకు సంబంధించిన నమూనా ప్రవర్తనా నియమావళితో సరిపోయిందన్నారు. తమ ప్రభుత్వ హయాంలో ఎంతసేపు మధ్యప్రదేశ్‌ను పెట్టుబడులు వచ్చేలా ఎలా తీర్చిదిద్దాలనే యోచనలోనే ఉన్నామే తప్ప అవినీతి, కుంభకోణాలపై దర్యాప్తుపై దృష్టి కేంద్రీకరించలేకపోయామని కమల్‌నాథ్ అన్నారు. కాంగ్రెస్ పార్టీ విడుదల చేసిన అభియోగపత్రంలో 254 కుంభకోణాల జాబితాను ఇచ్చామని, అందులో ప్రధానంగా 2,000 కోట్ల వ్యాపమ్ స్కామ్, అక్రమ మైనింగ్ (50,000 కోట్లు), ఇ-టెండర్ కుంభకోణం (3,000 కోట్లు), ఆర్‌టిఒ స్కామ్ (25,000 కోట్లు), మద్యం కుంభకోణం (86,000 కోట్లు), మహాకాళ్ లోక్ (100 కోట్లు), విద్యుత్ స్కామ్ (94,000 కోట్లు) వీటి ప్రస్తావన ఉందన్నారు. ఇదిలా ఉండగా.. కాంగ్రెస్ పార్టీ నిర్వహించిన మీడియా సమావేశంపై మధ్యప్రదేశ్ బిజెపి అధ్యక్షుడు విష్ణుదత్ శర్మ స్పందిస్తూ.. కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు కమల్‌నాథ్‌ను కరప్షన్‌నాథ్ అని అభివర్ణించారు. కమల్‌నాథ్ 2023 మోడల్ కాదని, ఆయన 1984 మోడల్ అని అన్నారు. అప్పటి కాలంలో కాంగ్రెస్ హయాంలో సిక్కు వ్యతిరేక విధ్వంసం, చాలా అంశాలకు ఆయన మోడల్ అని విష్ణుదత్ శర్మ విరుచుకు పడ్డారు. ఇదిలా ఉండగా ఈ యేడాది ఆఖరులో రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరుగాల్సి ఉండగా, ఈ నేపథ్యంలోనే తమ పార్టీ గురువారం అభ్యర్థుల జాబితాను విడుదల చేసిందని అన్నారు.


# తాజా కరోనా కేసులు 50

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి హైదరాబాద్, ఆగస్టు18:** భారత్‌లో కరోనా వైరస్ వ్యాప్తి కొనసాగుతోంది. గడిచిన 24 గంటల్లో దేశవ్యాప్తంగా 50 కేసులు నమోదయ్యాయి. మృతి నమోదు కాలేదు. ఇప్పటివరకు దేశంలో కరోనా బారిన పడిన మొత్తం బాధితుల సంఖ్య 4,49,96,476కు చేరిందని కేంద్ర ఆరోగ్య,కుటుంబ సంక్షేమ శాఖ వెల్లడించింది. మొత్తం బాధితుల్లో ఇప్పటి వరకు 4,44,63,111మంది కోలుకోగా 1441 మంది దేశంలోని వివిధ ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. ఇప్పటి వరకు దేశంలో కరోనా కారణంగా మృతి చెందినవారి సంఖ్య 5,31,924కు చేరినట్లు కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ప్రస్తుతం దేశంలో కరోనా వైరస్ బారినపడి కోలుకుంటున్న వారి(రికవరీ రేటు) 98.81 శాతంగా ఉంది. దేశంలో కరోనా కారణంగా మరణాల రేటు 1.18శాతంగా ఉంది.

## విద్యార్థుల వరుస ఆత్మహత్యల ఎఫెక్ట్

# కోటాలో కొత్త రకం ఫ్యాన్లు!

**కోటా, ఆగస్టు 18:** వివిధ పోటీ పరీక్షల కోచింగ్ సెంటర్లకు ప్రసిద్ధి చెందిన రాజస్థాన్‌లోని 'కోటా' విద్యార్థుల వరుసప ఆత్మహత్యలు కలవరపెడుతున్నాయి. దీంతో అప్రమత్తమైన స్థానిక యంత్రాంగం ఆత్మహత్యల నివారణకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగానే కోటాలోని అన్ని హాస్టళ్లు, పెయింగ్ గెస్ట్ (పిజి) వసతుల్లో స్ప్రింగ్ లోడెడ్ ఫ్యాన్లను ఏర్పాటుచేయాలని జిల్లా మేజిస్ట్రేట్ ఆదేశించారు. ఐఐటి, జెఇఇ, నీట్ తదితర పోటీ పరీక్షలకు సిద్ధమయ్యేందుకు పొరుగు రాష్ట్రాల నుంచి ఎంతో మంది విద్యార్థులు కోటాకు వచ్చి శిక్షణ పొందుతారు. ఈ యేడాది దాదాపు 2.5 లక్షల మంది అక్కడ శిక్షణ తీసుకుంటున్నట్లు అంచనా. అయితే గత కొద్ది రోజులుగా ఇక్కడ తరచూ విద్యార్థులు ఆత్మహత్య చేసుకోవడం ఆందోళన కలిగిస్తోంది. ఈ యేడాది ఇప్పటికే 20 మంది విద్యార్థులు బలవన్మరణానికి పాల్పడ్డారు.



గత ఎనిమిదేళ్లతో పోలిస్తే ఈ యేడాది కోటాలో ఆత్మహత్యల సంఖ్య ఎక్కువగా ఉంది. ఈ క్రమంలోనే కోటా జిల్లా యంత్రాంగం గతవారం సమావేశం నిర్వహించింది. విద్యార్థుల ఆత్మహత్యలను నివారించేందుకు పలు నిర్ణయాలు తీసుకుంది. మృతి చెందిన విద్యార్థుల్లో ఎక్కువ మంది ఫ్యాన్‌కు ఉరేసుకునే మరణించినట్లు గుర్తించిన అధికారులు, హాస్టళ్లు, పిజి గదుల్లో తక్షణమే వాటిని తొలగించాలని నిర్ణయించింది. వాటి స్థానంలో స్ప్రింగ్ లోడెడ్ ఫ్యాన్లను ఏర్పాటు చేయాలని ఆదేశించింది. లోడ్‌ను గుర్తించిన క్షణంలోనే అన్‌కాయిన్ అయ్యేలా ఈ ఫ్యాన్లను తయారుచేశారు. అంటే లోడ్ గుర్తించగా ఫ్యాన్ సీలింగ్ నుంచి విడిపోయి కిందకు వేలాడుతుంది. ప్రస్తుతం కోటాలోని హాస్టళ్లలో ఈ ఫ్యాన్లను శరవేగంగా ఏర్పాటు చేస్తున్నారు. ఇక దీంతో పాటు కోచింగ్ సంస్థలు కచ్చితంగా విద్యార్థులకు వీక్లీ ఆఫ్‌లు ఇవ్వాలని అధికారులు ఆదేశించారు. అంతేకాకుండా ఒక తరగతి గదిలో 80 మంది మాత్రమే విద్యార్థులు ఉండాలని స్పష్టం చేశారు.

# బీహార్‌లో హిందీ పత్రిక జర్నలిస్టు కాల్చివేత

**పాట్నా, ఆగస్టు 18:** ఒక హిందీ దినపత్రిక పాత్రికేయుడు విమల్‌కుమార్‌యాదవ్‌ను నలుగురు గుర్తుతెలీనిసాయుధ నేరగాళ్లు కాల్పులుజరిపి హత్యచేసారు. అరారియా జిల్లాలో జర్నలిస్టు తన ఇంట్లో ఉండగానే తాపీగా నడుచుకుంటూ వచ్చిన నలుగురు నిందితులు సమిపంనుంచి గుళ్లవర్షం కురిపించడంతో అక్కడికక్కడే చనిపోయారు. బుల్లెట్లు ఛాతిలోకి దూసుకుపోయినట్లు వైద్యులు వెల్లడించారు. ఉదయం ఐదున్నరగంటలకు అరారియా జిల్లాలోని రాణిగంజ్ పోలీస్‌స్టేషన్‌పరిధిలో ప్రేమ్‌నగర్‌లో ఉంటున్న విమల్‌కుమార్ ఇంటికి ఇద్దరు నిందితులు మోటార్‌బైక్‌పై వచ్చారు. ఒక బుల్లెట్ ఆయన కుడివైపు



ఛాతిలో దిగిపోవడంతో ఆయన అక్కడికక్కడే మృతిచెందినట్లు పోలీసులు ధృవీకరించారు. హత్యచేసిన తర్వాత కూడా నిందితులు తాపీగా వచ్చిన మోటారుబైక్‌పైనే వెళ్లిపోయారు. నిందితులను గుర్తించేందుకు పోలీస్ జాగిలాలను రప్పించామని, గాలింపు బృందాలు రంగంలోకి దిగాయని నిందితులను సత్వరమే పట్టుకుంటామని అరారియా ఎస్పీ అశోక్‌కుమార్‌సింగ్ తెలిపారు. హతుడు జర్నలిస్టు విమల్‌కుమార్ తన తమ్ముడు గబ్బుయాదవ్ హత్యకేసులో కీలక సాక్షిగా ఉన్నాడు. 2019లో ఆయనసోదరుడి హత్యజరిగింది. హత్యకేసును ముందుకు తీసుకెళితే తీవ్రపరిణామాలుంటాయని ముందునుంచీ దుండగులు హెచ్చరిస్తున్నట్లు తేలింది. ఈకేసు విచారణ ఈనెల 19వ తేదీన ఉండటంతో హతుడు కోర్టుకు హాజరుకాకుండానే ఆగంతకులు ఈ దుశ్చర్యకు పాల్పడినట్లు తెలుస్తోంది. కేసును ఈకోణంనుంచి కూడా దర్యాప్తుచేస్తున్నట్లు ఎస్పీ తెలిపారు. 24గంటల్లోనే కేసును ఛేదిస్తామని ఆఆయన అన్నారు. రాష్ట్రంలో జర్నలిస్టులపై దాడులు పెరుగుతున్నాయనడానికి తాజా సంఘటన ఉదాహరణ. 2016లో జర్నలిస్టు రాజ్‌దేవ్‌రంజన్‌ను దుండగులు సివాన్‌లో కాల్చిఇ చంపారు. ఈకేసును సిబిఐకి అప్పగించారు. అప్పటినుంచి కనీసం ఐదుగురు జర్నలిస్టులు రాష్ట్రంలో వివిధ కారణాలపై కాల్పులకు గురయ్యారు. తాజా సంఘటన రోహతాస్ జిల్లాలో ధర్మేంద్రకుమార్‌సింగ్‌ను స్టోన్‌క్రషింగ్ మాఫియా హత్యచేసింది. అంతకుముందు మరో జర్నలిస్టు మిథిలేష్ పాండేను కూడా గయా జిల్లాలో హత్యచేసారు.

# అణుబాంబులు వాడటానికి మేమూ రెడీ!

**కీవ్, ఆగస్టు 18:** మా దేశంపై విదేశీ దాడులు జరిగితే మాత్రం రష్యా నుంచి తీసుకొన్న అణ్వాయుధాలను ప్రయోగించడానికి ఏమాత్రం వెనుకాడమని బెలారస్ హెచ్చరికలు జారీచేసింది. ఈ మేరకు ఆ దేశాధ్యక్షుడు అలెగ్జాండర్ లుకషెంకో తెలిపారు. నాటో దళాల మోహరింపులతో సరిహద్దులు ఉద్రిక్తంగా మారిన సమయంలో ఆయన ప్రభుత్వ రంగ వార్తా సంస్థ బెల్టా వద్ద ఈ వ్యాఖ్యలు చేయడం విశేషం. తాజాగా బెల్టాతో లుకషెంకో మాట్లాడుతూ ఉక్రెయిన్ సేనలు హద్దులు దాటనంత వరకూ తమ దేశం ఈ యుద్ధంలో భాగస్వామి కాదని పేర్కొన్నారు. కానీ తమ మిత్రదేశమైన రష్యాకు మాత్రం సాయం చేయడం కొనసాగిస్తామని తేల్చి చెప్పారు. ఒకవేళ నాటో దేశమైన పోలాండ్, లిథువేనియా, లాత్వియా వంటి దేశాలు కవ్విస్తే మాత్రం బెలారస్ తన వద్ద ఉన్న అణ్వాయుధాలతో సహా సర్వశక్తులతో స్పందిస్తుందన్నారు. అంతేకాకుండా తాము భయపడి దాక్కోవడం, ఎదురుచూడడం వంటివి చేయమని చెప్పారు. 'మేము ఎవరినో బెదిరించడానికి ఇక్కడికి అణ్వాయుధాలు తీసుకురాలేదు. కానీ అవి ప్రత్యర్థులను బాగా భయపెడుతాయన్నది నిజం. ఇవి చిన్న అణ్వాయుధాలే పెద్దవి కాదు. అందుకే మాపై దాడి మొదలుపెట్టిన తక్షణమే వాటిని వాడతాం' అని పేర్కొన్నారు. ఇప్పటికే ఉక్రెయిన్-రష్యా యుద్ధంలో బెలారస్ కీలక పాత్ర పోషిస్తున్న విషయం విదితమే. ఈ దేశాన్ని మాస్కో ఓ లాంచ్‌ప్యాడ్‌గా వాడుకొంటోంది. గతేడాది రష్యా దళాలతో కలిసి బెలారస్ సేనలు యుద్ధ విన్యాసాలుచేశాయి. అప్పుడే ఇవి కూడా ఉక్రెయిన్‌పై దాడిలో భాగస్వాములవుతాయని అందరూ భావించారు. ఈ యేడాది జూన్‌లో రష్యా నుంచి కొన్ని అణ్వాయుధాలను రక్షణ కోంస బెలారస్‌కు తరలించారు. ఈ విషయాన్ని వ్లాదిమిర్ పుతిన్ స్వయంగా ప్రకటించారు. దీనిలో సందేహించాల్సిన అవసరమే లేదని ఆయన వ్యాఖ్యానిచారు. ఇప్పటి వరకు రష్యా నుంచి ఎన్ని అణ్వాయుధాలు సరహద్దులు దాటి బెలారస్‌కు చేరాయన్న విషయంపై ఎటువంటి సమచారం లేదు. మరోవైపు పశ్చిమ దేశాలు కూడా బెలారస్ వద్ద అణ్వాయుధాలున్న విషయాన్ని ధ్రువీకరించడం లేదు. దీనికి తోడు అమెరికా డిఫెన్స్ ఇంటెలిజెన్స్ ఏజెన్సీ అంచనా ప్రకారం ఒక వేళ బెలారస్‌లో అణ్వాయుధాలున్నా వాటిపై లుకషెంకో నియంత్రణ ఉండదు. పూర్తిగా రష్యా ఆధీనంలోనే ఉంటాయి.





# వివేక్ నమ్మకమైన అభ్యర్థి: మస్క్ ప్రశంసలు

**వాషింగ్టన్, ఆగస్టు 18:** అమెరికా అధ్యక్ష అభ్యర్థిత్వ రేసులో ఉన్న వివేక్ రామస్వామిని టెస్లా సిఇఒ ఎలాన్ మస్క్ ప్రశంసించారు. ఆయన నమ్మకమైన అభ్యర్థి అంటూ కొనియాడారు. ఓ మీడియా సంస్థకు వివేక్ ఇచ్చిన ఇంటర్వ్యూను షేర్ చేస్తూ, ఈ మాట అన్నారు. వివేక్ భారత సంతతి వ్యక్తి. రిపబ్లికన్ పార్టీ నుంచి పోటీ పడుతున్నారు. ఇటీవల వివేక్ తనపై విమర్శలు చేసినప్పటికీ, ఆయనను మస్క్ పొగడడం విశేషం. ఇటీవల మస్క్ చైనాలో పర్యటించారు. ఈ పర్యటనను వివేక్ తీవ్రంగా వ్యతిరేకించారు.' మస్క్ చైనా విదేశాంగ మంత్రితో భేటీ సందర్భంగా రెండు దేశాల మధ్య దూరం పెరగడాన్ని వ్యతిరేకించడంతో పాటు రెండు దేశాలను కవలలుగా పేర్కొనడం అత్యంత ఆందోళన కలిగించే విషయం. ఈ విషయాన్ని చైనాలోని టెస్లా వైస్ ప్రెసిడెంట్ అక్కడి సామాజిక మాధ్యమాల్లో పోస్టు చేశారు. కానీ అమెరికాలో కాదు అని వివేక్ రామస్వామి వ్యాఖ్యలు చేసిన విషయం విదితమే. బీజింగ్ అజెండాకు అనుకూలంగా అమెరికా వ్యాపారవేత్త ప్రచారం చేస్తున్నారని, ఇది చైనాకు అనుకూలిస్తుందన్నారు. అమెరికాకు కావాల్సింది చైనా జేబుల్లో ఉండే నేతలు కాదని, బైడెన్‌తోనూ ఇదే తరహా సమయ్య అని వివేక్ విమర్శలు గుప్పించారు. ప్రముఖ వ్యాపారవేత్త అయిన వివేక్ రామస్వామి ఒహాయోలో ఆగస్టు 9, 1985లో జన్మించారు. ఆయన వయస్సు 37 సంవత్సరాలు.

# పాక్ ప్రధానికి సలహాదారుగా యాసిన్‌మాలిక్ సతీమణి

**ఇస్లామాబాద్, ఆగస్టు 18:** పాకిస్థాన్‌లో ఇటీవల ఏర్పాటైన ఆపద్ధర్మ ప్రభుత్వంలో ఓ టెర్రరిస్టు భార్యకు ప్రాధాన్యం లభించింది. ఆమెను ఏకంగా ఆపద్ధర్మ ప్రధానికి సలహాదారుగా పాక్ కేబినెట్ ఎంపిక చేసింది. జూనియర్ మినిస్టర్ హోదాను కట్టబెట్టింది. దీంతో ఈ టెర్రరిస్టు భార్య పాక్‌లో మానవ హక్కులు, మహిళా సాధికారత తదితర అంశాల్లో ప్రధానికి సలహాలు ఇవ్వనున్నారు. కశ్మీర్ వేర్పాటువాది యాసిన్ మాలిక్ భార్య ముషాల్ హుస్సేన్ ముల్లిక్‌ను ఈ పదవి వరించింది. కాగా, టెర్రర్ ఫండింగ్ కేసులో యాసిన్ మాలిక్ ఢిల్లీలోని తీహార్ జైలులో శిక్ష అనుభవిస్తున్నాడు. మాలిక్‌కు కోర్టు జీవి ఖైదు విధించగా ఎన్ఐఎ మాత్రం మరణశిక్ష విధించాలని వాదిస్తోంది. ఈ కేసులో ఈ నెల 9న వీడియో లింక్ ద్వారా యాసిన్ మాలిక్ కోర్టు విచారణకు హాజరయ్యాడు. టెర్రరిస్టు యాసిన్ మాలిక్‌తో ముషాల్‌హుస్సేన్‌వివాహం 2009లో జరిగింది. పాకిస్థాన్‌లో ప్రస్తుతం అన్వర్ ఉల్



హక్ కాకర్ నేతృత్వంలో ఆపద్ధర్మ ప్రభుత్వం కొనసాగుతోంది. ప్రెసిడెంట్ ఆరిఫ్ అల్వీ ఇటీవల పార్లమెంట్‌ను రద్దు చేసి ఆపద్ధర్మ ప్రధానిగా అన్వర్‌తో ప్రమాణ స్వీకారం చేయించారు. నిర్ణీత గడువులోగా ఎన్నికలు నిర్వహించే పరిస్థితి లేదని పాకిస్థాన్ రాజకీయ వర్గాలు అభిప్రాయపడుతున్నాయి. డీలిమిటేషన్ ప్రాసెస్ కొనసాగుతుండటంతో ఎన్నికల నిర్వహణ మరింత ఆలస్యమయ్యే అవకాశం ఉందని ఎలక్షన్ కమిషన్ అధికారులు భావిస్తున్నారు.



# భారతీయ విద్యార్థులకు షాక్ - ఎయిర్‌పోర్టు నుంచే వెనక్కు పంపించేసిన అమెరికా

**వాషింగ్టన్, ఆగస్టు 18:** పై చదువుల కోసం అమెరికాకు వెళ్లిన కొందరు భారతీయ విద్యార్థులకు అక్కడి ప్రభుత్వం ఊహించని షాకిచ్చింది. మొత్తం 21 మందిని ఎయిర్‌పోర్టు నుంచే రిటర్న్ ఫ్లైట్లలో వెనక్కు పంపిచేసింది. వీరిలో అధికశాతం తెలుగు రాష్ట్రాల వారేనని తెలిసింది. అట్లాంటా, శాన్‌ఫ్రాన్సిస్కో, షికాగో ఎయిర్‌పోర్టులకు చేరుకున్న కొంత సేపటికి విద్యార్థులను తనిఖీ చేశారు. ఈ క్రమంలో కొందరిపై అనుమానం రావడంతో వారి పత్రాలను లోతుగా పరిశీలించారు. విద్యార్థుల ఆర్థిక పరిస్థితులు, ఫోన్లు, మెయిళ్లు, కన్సల్టెన్సీలు, వారు ప్రవేశాలు పొందిన వర్సిటీల్లో ఫీజులకు సంబంధించిన వివరాలన్నీ క్షుణ్ణంగా తనిఖీ చేశారు. చివరకు కొందరి వద్ద ఉన్న పత్రాల్లోని వివరాలు సక్రమంగా లేకపోవడంతో వారిని వెనక్కు పంపించేశారు. ఇలా తిరస్కరణకు గురైన వారు మళ్లీ అమెరికా వీసాకు దరఖాస్తు చేసుకునేందుకు అయిదేళ్ల దాకా అవకాశం లేదని నిపుణులు చెబుతున్నారు.

# మణిపూర్‌లో మళ్లీ రెచ్చిపోయిన అల్లరిమూకలు.. ముగ్గురి మృతి

**ఇంఫాల్, ఆగస్టు 18:** తెగల మధ్య వైరం కారణంగా గత 100 రోజులుగా హింసాత్మకంగా మారిన మణిపూర్‌లో మరోసారి అల్లరి మూకలు రెచ్చిపోయాయి. ఉఖ్రుల్ జిల్లాలో శుక్రవారం ఉదయం సాయుధులైన దుండగులు కాల్పులకు తెగబడ్డారు. ఉఖ్రుల్ జిల్లా పోలీసు అధికారి ఎన్.వాషుమ్ వెల్లడించిన వివరాల ప్రకారం, జిల్లా కేంద్రానికి 47 కిలోమీటర్ల దూరంలో కుకీ తెగవారు నివసించే తోవాయి కుకీ అనే గ్రామంపైకి ఉదయం 4.30 గంటల ప్రాంతంలో కొండపై నుంచి సాయుధ మూకలు విచక్షణా రహితంగా కాల్పులు జరిగాయి. ఈ ఘటనలో ముగ్గురు గ్రామస్థులు మృతి చెందారు. ఈ నేపథ్యంలో ఆ ప్రాంతంలో కట్టుదిట్టమైన భద్రతను ఏర్పాటు చేశారు. కాల్పులు జరిపిన వారి కోసం రాష్ట్ర పోలీసులు, భారత సైన్యం సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టినట్లు ఎస్పీ వెల్లడించారు. మణిపూర్‌లో శాంతి నెలకొల్పేందుకు రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి. మరోవైపు కుకీ-జో తెగల నివాసిత ప్రాంతాలకు స్వయంప్రతిపత్తిని ప్రకటించాలని గిరిజన మహిళల వేదిక కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేసింది. ఇప్పటి వరకు రాష్ట్రంలో చెలరేగిన హింస కారణంగా సుమారు 160 మంది ప్రాణాలు కోల్పోగా, మూడు వేల మంది వరకు గాయపడ్డారు. ఆందోళనలను కట్టడి చేసి, శాంతి నెలకొల్పేందుకు కేంద్ర ప్రభుత్వం సుమారు 40వేల కేంద్ర బలగాలను మోహరించింది.

# లాలూకు షాక్.. బెయిల్‌పై సుప్రీంకు సిబిఐ

**న్యూఢిల్లీ, ఆగస్టు 18:** కిడ్నీ సంబంధిత సమస్య నుంచి కోలుకుంటున్న ఆర్జేడీ అధ్యక్షుడు, బీహార్ మాజీ ముఖ్యమంత్రి లాలూ ప్రసాద్ యాదవ్‌కు కేంద్ర దర్యాప్తు సంస్థ షాకిచ్చింది. దాణా కుంభకోణం కేసుల్లో ఆయనకు మంజూరైన బెయిల్‌ను సవాల్ చేస్తూ సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలుచేసింది. సిబిఐ పిటిషన్‌ను సర్వోన్నత న్యాయస్థానం ఆగస్టు 25న విచారించనుంది. దాణా కుంభకోణానికి సంబంధించిన పలు కేసుల్లో జైలు శిక్షపడిన లాలూ ప్రస్తుతం బెయిల్‌పై బయటే ఉన్న విషయం విదితమే. అనారోగ్య కారణాల రీత్యా జార్ఖండ్ హైకోర్టు ఆయనకు బెయిల్ మంజూరు చేసింది. జైలు నుంచి విడుదలైన లాలూ గతేడాది డిసెంబరులో సింగపూర్‌లో కిడ్నీ మార్పిడి శస్త్రచికిత్స చేయించుకున్నారు.

# గాల్లో ఉండగా ఇంజిన్ ఫెయిల్ - మంటలతో విమానం ల్యాండింగ్



**డల్లాస్, ఆగస్టు 18:** విమానం గగనతలంలో ఉండగా అత్యవసర పరిస్థితి ఎదురైంది. ఆకస్మికంగా ఇంజిన్‌లో మంటలు చెలరేగడంతో విమానాన్ని టేకఫ్ చేసిన వెంటనే ల్యాండ్ చేయాల్సి వచ్చింది. దాంతో ప్రయాణికులు భయాందోళనకు గురయ్యారు. దీనికి సంబంధించిన దృశ్యాలు ఆన్‌లైన్‌లో వైరల్‌గా మారాయి. సౌత్ వెస్ట్ ఎయిర్‌లైన్స్‌కు చెందిన బోయింగ్ విమానం టెక్సాస్‌లోని విలియం పి హాబీ విమానాశ్రయం నుంచి టేకాఫ్ అయింది. అది మెక్సికోలోని కాంకస్ అంతర్జాతీయ విమానాశ్రయానికి బయల్దేరింది. కానీ టేకాఫ్ అయిన వెంటనే ఒక ఇంజిన్ నిప్పులు చిమ్మింది. దాంతో వెనకవైపు మంటలు చెలరేగాయి. వెంటనే అప్రమత్తమైన సిబ్బంది 30 నిమిషాల వ్యవధిలో టేకాఫ్ అయిన చోటే విమానాన్ని అత్యవసరంగా ల్యాండ్ చేశారు.' మాకు ఏదో పేలిన శబ్దం వినిపించింది. ఆ తర్వాత ఇంధనం వాసన వచ్చింది' అని ప్రయాణికుడు ఒకరు వెల్లడించారు. మెకానికల్ సమస్య రావడంతో ఈ పరిస్థితి తలెత్తిందని విమానయాన సంస్థ తెలిపింది. ప్రయాణికులందరినీ వేరే విమానంలో గమ్యస్థానాలకు పంపించామని తెలిపింది.

# డబ్బుకుకోసం రాఫెల్ ఫోటోలు ఐఎస్ఐకి పంపిన యుపి యువకుడు

ఇస్లామాబాద్, ఆగస్టు 18: పాకిస్థాన్లఓ ఉన్న బంధువులను కలిసేందుకు వెళ్లిన ఉత్తరప్రదేశ్ యువకుడిని ఐఎస్ఐ ఏజెంట్లు ట్రాప్ చేశారు. ఊహించనంత డబ్బు ఇస్తామని ఆశపెట్టడంతో వాళ్లు అడిగిన పని చేయడానికి సిద్ధమయ్యాడు. భారత్‌కు తిరిగి వచ్చాక దేశంలోని భద్రతా ఏర్పాట్లు, రాఫెల్ యుద్ధ విమానం సహా కీలకమైన ఏర్పాట్లకు సంబంధించి వాట్సాప్ ద్వారా ఐఎస్ఐ టెర్రరిస్టులకు చేరవేశాడు. దేశంలో దాడులు చేయడం ద్వారా అశాంతిని సృష్టించాలని కుట్ర పన్నాడు. అయితే సదరు యువకుడి గురించి పక్కా సమాచారం అందడంతో స్పెషల్ టాస్క్‌ఫోర్స్ పోలీసులు దాడి చేసి పట్టుకున్నారు. ఉత్తరప్రదేశ్ స్పెషల్ టాస్క్‌ఫోర్స్ సిబ్బంది వెల్లడించిన వివరాల ప్రకారం, మీరట్‌కు చెందిన కలీమ్ అహ్మద్ డబ్బు కోసం ఐఎస్ఐ ఏజెంట్లతో చేతులు కలిపాడు. పాకిస్థాన్ పర్యటనకు వెళ్లి వచ్చాక మారు పేరు, తప్పుడు చిరునామాతో సిమ్‌కార్డు తీసుకున్నాడు. ఆ సిమ్ ద్వారా మన దేశంలోని వివిధ ప్రాంతాలలో భద్రతా ఏర్పాట్లుకు సంబంధించిన ఫోటోలను పాకిస్థాన్‌లోని ఐఎస్ఐ ఏజెంట్లకు పంపించాడు. యువతను రెచ్చగొట్టి జిహాదీలుగా మార్చేందుకు ప్రయత్నిస్తున్నాడు. అదేవిధంగా పలు చోట్ల పేలుళ్లకు పాల్పడి దేశంలో అశాంతిని సృష్టించేందుకు ఐఎస్ఐ ఏజెంట్లతో కలిసి పనిచేస్తున్నాడు. రాఫెల్‌యుద్ధ విమానానికి సంబంధించిన ఫోటోలను కూడా ఐఎస్ఐ ఏజెంట్లకు పంపించాడని ఎస్టీఎఫ్ అధికారులు తెలిపారు. కలీమ్ వ్యవహారంపై ఓ ఇన్ఫార్మర్ ద్వారా సమాచారం అందిందని, వెంటనే దాడులు చూసి కలీమ్‌ను అదుపులోకి తీసుకున్నామని చెప్పారు. కలీమ్ ఇంట్లో సోదాలు జరపగా, మారుపేరుతో తీసుకున్న సిమ్ కార్డు, అందులో పాకిస్థాన్ నంబర్లు, ఆయుధాలతో పాటు పలు కీలక ఆధారాలు దొరికాయని వివరించారు.

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము :: చౌటుప్పల్
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండర్ నోటీసు
నోటీసు నెం: E1/MCCPL/152/2023-24 తేది: 17.08.2023
క్రమ సంఖ్య: 1) షార్ట్ టెండర్ నోటీసు నెం: E1/MCCPL/2023-24/MGF/161 & E1/MCCPL/2022-23/MGF/162, పని పేరు: చౌటుప్పల్ పురపాలక సంఘ పరిధిలోని వివిధ వార్డులలో ఇండ్లపై గల విద్యుత్ వైర్లను, స్తంభాలను తొలగించుట మరియు 3rd వైర్ బిగించు వంటి పనులు (2 పనులు), పని విలువ: రూ.48.07 లక్షలు, టెండర్ ప్రారంభ తేది: ఉ.18.08.2023న 10.30 గం.కు. టెండర్ షెడ్యూల్ డౌన్‌లోడ్ చేసుకొనుటకు చివరి తేది: 25.08.2023 సాయంత్రం 5.30 గం.ల వరకు. సంబంధిత అధికారి చిరునామా: కమిషనర్, పురపాలక సంఘం, చౌటుప్పల్. ఇతర వివరములు: ఆన్‌లైన్ https://tender.telangana.gov.in ఇ-ప్రొక్యూర్‌మెంట్ మార్కెట్ అడ్రెస్‌లో చూడండి.
సం/- కమిషనర్, పురపాలక సంఘం, చౌటుప్పల్
DIPR.No.5489-PP/CL/Advt/1/2023-24, తేది: 18.08.2023

తెలంగాణ ప్రభుత్వం
పురపాలక సంఘ కార్యాలయము : చిట్యాల, నల్లగొండ జిల్లా
లేఖ నెం.యం.సి.సి.టి.ఎల్./ఇ.1/క్యు.యన్./47/2023-24 "కొటేషన్ (ప్రకటన)" తేది: 18.08.2023
చిట్యాల పురపాలక సంఘం నందు సి.సి. కెమెరాలు (సప్లయ్ అండ్ ఫిక్సింగ్ ఆఫ్ 32 చానెల్ నెట్ వర్క్ వీడియో రికార్డర్, 2 మెగా పిక్సెల్ బులెట్ కెమెరా, కేటగిరి-6 కేబుల్, పోల్ బాక్స్, కెమెరా స్టాండ్ హార్డ్ డిస్క్ ఆఫ్ 4 టి.బి., 2 కోర్ సర్వీస్ వైర్, 10 ఆమ్స్ యం.సి.బి, 4 పోర్ట్ స్విచ్, పి.ఒ.ఇ స్విచ్ 4 పోర్ట్, ర్యాక్), నీటి సరఫరా సంబంధిత సామాగ్రి నీటి సంపుల కొరకు గూనలు, రాయి కడీలు, సి.సి. కడీలు, రేడియం స్టిక్కర్లు, ఎర్రమట్టి, సేంద్రీయ ఎరువులు, ట్రీ గార్డ్స్ మొక్కల కుండీలు, మరియు ప్రింటర్ పేపర్, ప్రింటర్ కాట్రిడ్జ్‌లు 2, పవర్ బ్యాకప్ బ్యాటరీలు, సోలార్ పవర్, 4 జి.బి. రామ్ కంప్యూటర్ కొరకు, ఆఫీసర్ చైర్స్, విజిటర్ చైర్స్, టేబుల్, కార్యాలయ సంబంధిత ఫర్నిచర్, పారిశుద్ధ్య నిర్వహణ సంబంధిత వస్తు సామాగ్రి, కంప్యూటర్ మరియు యు.పి.ఎస్. సంబంధిత సామాగ్రి, ఫ్లెక్సీలు, బ్యానర్లు, సిరీస్ లైటింగ్, ఎల్.ఇ.డి. లైటింగ్, కొనుగోలు చేయడం కోసం, కొబ్బరి నూనె, సబ్బులు, స్వచ్ సర్వేక్షన్‌లో కాంపౌండ్ ఆర్టిస్టిక్ వాల్ పెయింటింగ్, స్టేషనరీ, కార్పెంటర్ వర్క్స్, మెడిసిన్ ప్లాంట్స్, అవెన్యూ ప్లాంట్స్, ఆర్నమెంటల్ ప్లాంట్స్, ఇండోర్ ప్లాంట్స్ విత్ పాట్స్, టాయిలెట్ హ్యాండ్ డ్రైయర్, సానిటేషన్ నాప్కిన్ వెండింగ్ మెషిన్ సానిటేషన్ నాప్కిన్ ఇన్సినేటర్, కాలనీ నేమ్ బోర్డ్స్, వార్డు నేమ్ బోర్డ్స్, SS 2023 సామాగ్రి (టైటిల్ నేమ్ బోర్డ్స్), అంచనాలు తయారు చేయుటకుగాను NON-SOR రేట్ల గురించి ఈ కార్యాలయం కోరుతున్నది. ఆట్టి రేటు కొటేషన్లను సీల్డ్ కవర్లలో కమిషనర్ పురపాలక సంఘం చిట్యాల, పిన్ కోడ్ 508114 చిరునామాకు రిజిస్టర్ పోస్ట్ విత్ ఆక్నాలెడ్జ్‌మెంట్ ద్వారా లేదా ఈ కార్యాలయ ఇన్వార్డ్ సెక్షన్‌లో తేది: 23.08.2023 సాయంత్రం గం.4.00లలోపు దాఖలు చేయాలి. తదుపరి వివరాల కొరకు, ఏవైనా స్పష్టీకరణ కొరకు కార్యాలయ పనివేళలో సెల్ నెం. 7331186853 నందు సంప్రదించగలరు.
DIPR.No.5513-PP/CL/Advt/1/2023-24 తేది: 18.08.2023 సం/-.మునిసిపల్ కమిషనర్, పురపాలక సంఘం, చిట్యాల.

GREATER VISAKHAPATNAM MUNICIPAL CORPORATION
Short Tender Notice No:27/2023-24/SE(W-IV)/EE-VII/DB/Dt : 17-08-2023
01. Number of works : 2 Nos - Double Packing System & 1 No (Reverse Tendering)
02. Value of Works (ECV) : Rs.169.55 Lakhs + Rs. 137.36 Lakhs

| | | Tender Notice | |
|---|---|---|---|
| | | Double Packing System | Reverse Tendering System |
| 01 | Downloading Starting Date | 17-08-2023 @ 05.30 PM | 17-08-2023 @ 05.30 PM |
| 02 | Downloading End Date | 21-08-2023 @ 02.30 PM | 21-08-2023 @ 02.30 PM |
| 03 | Last date of Submission of bid | 21-08-2023 @ 03.00 PM | 21-08-2023 @ 03.00 PM |
| 04 | Date of Opening Tenders (PQ) | 21-08-2023 @ 03.30 PM | 21-08-2023 @ 03.30 PM |
| 05 | Date of Opening Tenders | 22-08-2023 @ 03.00 PM | 22-08-2023 @ 03.00 PM |
| 06 | Date of evaluation tenders (TQ) | | 23-08-2023 @ 03.00 PM |

E-Tender Website : https://tender.apeprocurement.gov.in/
E-Mail ID for Clarifications / Communication : eeakp2015@gmail.com
Note : Any addendum / corrigendum / bid clarifications / time extension shall be issued on the website only. No separate press notification shall be issued. Tel No: 9966333342.
For Commissioner, GVMC

# ప్రజల మనిషిని.. నాకు భద్రతతో పనిలేదు


శుక్రవారం మీడియాతో మాట్లాడుతున్న పిసిసి చీఫ్ రేవంత్‌రెడ్డి తదితరులు

- బిఆర్ఎస్, బిజెపి వేర్వేరు కాదు
- మైనార్టీ ఓట్లను బిజెపికి అమ్ముకుంటున్న బిఆర్ఎస్
- బిఆర్ఎస్ నేతల వల్లే ఆర్టిఫిషల్ బూమ్
- టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి మీడియాతో చిట్‌చాట్

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** నేను ప్రజలమనిషిని నాకు సెక్యూరిటీతో పనిలేదు. లక్షలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు నా సైన్యం వాళ్ళే నా సెక్యూరిటి అని రేవంత్‌రెడ్డి ధీమాను వ్యక్తం చేశారు. శుక్రవారం మీడియాతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ బిఆర్ఎస్ బిజెపి వేరుకాదని భూములకు ఆర్టిఫిషియల్ భూమ్ క్రియేట్ చేసి బిఆర్ఎస్ నాయకులు అద్భుతమైన నాటకంకు ఆరంగట్రం చేశారని ఆయన ఎగతాలి చేశారు. రేవంత్‌రెడ్డి చిట్‌చాట్ చేస్తూ్ ం కోర్టు చెప్పినా ప్రభుత్వం నాకు సెక్యూరిటీ ఇవ్వదని" అని అన్నారు. ఎంపిగా ఉన్నాను. జాతీయపార్టీ రాష్ట్ర అధ్యక్షుడిగా ఉన్నాను నాకు సెక్యూరిటి తొలగిస్తారా?. కాంగ్రెస్ అధికారంలో ఉన్నపుడు కెసిఆర్‌కు కావలసినంత సెక్యూరిటీ ఇచ్చాం. ప్రజల మనిషిని సెక్యూరిటీ లేకుండా ఎక్కడికైనా నిర్భయంగా వెళ్లగలను. సెక్యూరిటి లేకుండా కెసిఆర్ ఉస్మానియ, కాకతీయ విశ్వవిద్యాలయాల్లోకి రాగలరా అని ఆయన సవాల్ చేశారు. నన్ను ఓడించడానికి పోలీసులను కెసిఆర్ వాడుకుంటున్నారు. సెక్యూరిటి విషయంలో నన్ను భయపెట్టాలని చూస్తే భయపడేవాడ్ని కాదు. కాంగ్రెస్ పార్టీకి మెజార్టీ మైనార్టీ అనే బేదాభిప్రాయం వుండదు.

కాంగ్రెస్ పార్టీ మైనార్టీలు చాల పెద్ద పొజిషనల్‌లో వున్నారు. టిఆర్ఎస్ మైనార్టీల కోసం ఏం చేశారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఒక్క పర్సెంట్ కూడా మైనార్టీకి దక్కలేదు. ఇక్కడ కారు బయల్దేరి ఢిల్లీకి చేరే వరకు అది కమలంగా మారిపోతుంది. టిఆర్ఎస్ కి ఓటేస్తే బిజెపికి ఓటేసినట్లే కెసిఆర్ మైనార్టీ ఓట్లను బిజెపికి అమ్ముకుంటున్నారు. మైనార్టీలు అందరూ కాంగ్రెస్ చూస్తున్నారు. బిజెపి తెచ్చిన ప్రతి ప్రజావ్యతిరేక బిల్లుకు కెసిఆర్ మద్దతు పలికిందు. బిజెపి బిఆర్ ఎస్ రెండూ వేరువేరు కాదు. కాంగ్రెస్ బిజెపికి వ్యతిరేకంగా పోరాటం చేస్తున్నది ఎక్కడికైనా వచ్చి ఘంటా పథంగా చెప్పగలం. బిజెపి వ్యతిరేకినని గుడిలో మసీదులో చర్చిలో చెప్పగలను. బిఆర్ఎస్ వాళ్ళు అలా చెప్పగలరా. ప్రభుత్వానికి తొత్తులుగా పనిచేసే వ్యక్తుల పేర్లను తప్పకుండా రెడ్‌బుక్ లో రాస్తాం. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక అలాంటి అధికారులపై చర్యలు తీసుకుంటాం. ప్రభుత్వం కోసం కాంగ్రెస్ నాయకులపై తప్పుడు పెట్టే ప్రభాకర్ రావు, రాధకిషన్‌రావు, భజంగరావు, నర్సింగరావ్ లాంటి అధికారులను వదిలే ప్రసక్తిలేదని ఆయన తెలిపారు.

ప్రజల కోసం పనిచేసే అధికారులపై నాకు ఎపుడూ గౌరవం వుంటుంది. ప్రభుత్వ అధికారులుగా వుంటూ వచ్చే ఎన్నికల్లో కెసిఆర్ గెలుస్తారని అంటున్న వాళ్ళ విషయంలో సైలెంట్ గా ఎలా ఉంటాం. అధికారులకు రాజకీయాలతో సంబంధం ఏంటి? ఇక ఆర్టిఫిషియల్ భూమికి బూమ్ రావడం బిఆర్ఎస్ నాయకులు అద్భుత నాటకమని ఆయన అన్నారు. కోకాపేట, బుద్వేల్ భూములు కొనుగోలు చేసిన సంస్థల పేర్లు ఎందుకు తెలపడంలేదని ఆయన నిలదీశారు. ఎకరాకు వంద కోట్లు చెల్లించేలా బిఆర్ఎస్ నాయకులు ఎదిగారు.

## ఓటరు జాబితాలో తప్పులు సరిదిద్దుకోండి

### హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి రోనాల్డ్‌రోస్

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** రానున్న ఎన్నికలను దృష్టిలో ఉంచుకున్ని జిల్లాలో తప్పులు లేని ఓటరు జాబితాను సిద్ధం చేసే లక్ష్యంతో ఓటరు లిస్టుల్లో ఉన్న తప్పులుంటే నగర వాసులు సరిచేసుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి, జిహెచ్ఎంసి కమిషనర్ రోనాల్ రోస్ తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు నిండి, ఆపై వయస్సుగల వారు ఓటరు జాబితాలో పేరు లేని పక్షంలో ఓటరుగా నమోదు చేసుకోవచ్చునని రోనాల్ రోస్ తెలిపారు. 18 సంవత్సరాల వయస్సు దాటిన వారికి ఓటరుగా నమోదుకు కేంద్ర ఎన్నికల సంఘం అవకాశం కల్పించిందన్నారు. ఓటరుగా నమోదుకు http://www.voters.eci.gov.in/ ఆన్‌లైన్ ద్వారాగానీ ఓటరు హెల్ప్‌లైన్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకుని ఫారం.6లో పూర్తి వివరాలతో సంబంధిత ధృవీకరణ పత్రాలతో సమర్పించాలన్నారు. అక్టోబరు 1వ తేది, 2023 నాటికి 18 సంవత్సరాల వయస్సు పూర్తయ్యే వారు ముందస్తుగా ఓటరు నమోదుకు చేసుకోవచ్చునని తెలిపారు. మరింత సమాచారం కోసం 1950ని సంప్రదించవచ్చునన్నారు. కొత్త ఓటరు నమోదుకు ఫారం.6, చేర్పులు, మార్పుల కోసం ఫారం.8 వాడుకోవాలన్నారు.

ఓటరు జాబితాలో పేరు ఉందో, లేదో ఉన్నచో జాబితాలో తప్పులను గుర్తించేందుకు ఈసిఐ వెబ్‌సైట్‌లో పరిశీలించుకోవచ్చునన్నారు. కుటుంబం సభ్యుల పేర్లు వివిధ పోలింగ్ స్టేషన్‌లలో ఉన్నా, మిస్ మ్యాచ్ ఫోటోలు, ఓటరు జాబితాలో సక్రమంగా లేని ఫోటోలు, సరైన డోన్ నెంబర్, తప్పులు, ఓటరు లిస్టులో తమ మొంబైల్ నెంబర్ అప్‌లోడ్ చేసుకోవడం, ఆధార్ నెంబర్‌ను కూడా జాబితా ఫారం.6లో అనుసంధానం చేసుకునే సౌకర్యాన్ని కల్పించినట్లు ఎన్నికల అధికారి తెలిపారు.

## కాంట్రాక్ట్ ఎఎన్‌ఎంలను తక్షణమే పర్మనెంట్ చేయాలి

### మాజీమంత్రి, హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల

**హైదరాబాద్ (ధర్నాచౌక్), ఆగస్టు 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ ఏఎన్ఎంలను తక్షణమే పర్మనెంట్ చేయాలని మాజీ మంత్రి హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఇందిరాపార్కు ధర్నా చౌక్‌లో సెకండ్ ఎఎన్ఎంల ధర్నాకు ఆయన మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ సమయంలో తెలంగాణ ప్రజలకు కేసీఆర్ ఇచ్చిన హామీలన్నీ మర్చిపోయారని ఆరోపించారు. కాంట్రాక్ట్ నర్స్, కాంట్రాక్ట్ టీచర్, కాంట్రాక్ట్ ఉద్యోగులు ఇలా అందరినీ కాంట్రాక్ట్ పెడితే ఎలా ముఖ్యమంత్రి పదవిని కూడా కాంట్రాక్ట్‌కు ఇద్దామా అని ఉద్యమ సమయంలో అన్న కేసీఆర్ ఇప్పుడు ఏం చేస్తున్నదేమిటని ప్రశ్నించారు.


ఎఎన్ఎంల ధర్నాకు మద్దతు తెలుపుతున్న హుజూరాబాద్ ఎమ్మెల్యే ఈటల రాజేందర్

చట్టాలు చేసేది మనం, మనం అనుకుంటే కాదా అనేవారు మరి పది సంవత్సరాలు అయినా కూడా ఇన్ని టెంట్స్ ఎందుకు పడుతున్నాయని ప్రశ్నించారు. న్యాయమైన డిమాండ్ కూడా తీర్చే అధికారం తెలంగాణలో ఏమంత్రికీ లేదని, అన్నీ సీఎం దగ్గర పెట్టుకుని తాళం వేసుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రతి నిత్యం పని ఉండే డిపార్ట్‌మెంట్ ఇది, రోగులు పెరుగుతున్నారు, పని పెరుగుతోంది, వీరి జీతాలు పెంచాల్సిన అవసరం కూడా ఉందని అన్నారు. కేసీఆర్ మాటలు వింటే అబ్బ ఈయన ఇంతకు ముందే ఎందుకు సీఎం కాలేదు అన్నట్లు ఉంటాయి కానీ పనులు మాత్రం శూన్యమని ఎద్దేవా చేశారు. వైద్య శాఖలో పనిచేస్తున్నా కూడా అమ్మ నాన్నకు కూడా వైద్యం చేయించలేని దుస్థితి ఏఎన్ఎంలదని, పిల్లలకు ఏదన్నా వస్తే పుస్తెల తాళ్లు అమ్ముకుని వైద్యం చేయించుకునే దయనీయ స్థితిలో వీరున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వీరికి హెల్త్ కార్డులు లేవు, పెన్షన్‌లేదు, చనిపోతే కనీసం అంత్యక్రియలకు కూడా డబ్బులు ఇవ్వటం లేదని, ప్రమాదవశాత్తూ మరణిస్తే కారుణ్య నియామకాలు లేవు, ఎటూకాని దిక్కులేని పక్షులు కాంట్రాక్ట్ ఉద్యోగులని అన్నారు. కాంట్రాక్ట్ ఏఎన్ఎంల సమస్యలు పరిష్కారం అయ్యేవరకు వారికి తాను అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమం లో సీఐటియూ నాయకులు కుమారస్వామి, వివిధ జిల్లాల నుండి వచ్చిన ఎఎన్ఎంలు పాల్గొన్నారు.

## సమాచార కమిషనర్లను వెంటనే నియమించాలి

**సర్కారుకు ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ లేఖ**

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** సమాచార కమిషనర్ల నియామకం కోరకు దరఖాస్తుల ప్రక్రియ ముగిసినందున వెంటనే సమాచార హక్కు చట్టం సెక్షన్ (5, 6) ప్రకారం నియామకాలు చేబట్టాలని ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్ సర్కారును కోరింది. ఈ మేరకు సంస్థ కార్యదర్శి పద్మనాభ రెడ్డి చీఫ్ సెక్రటరీ శాంతి కుమారికి శుక్రవా రం లేఖ రాశారు. సమాచార కమిషనర్ల కోసం సర్కారు ప్రకటన నేపథ్యంలో 281 మంది దరఖాస్తు చేశారని, ఇందులో నుంచి చీఫ్ కమిషనర్‌తో పాటు కమిషనర్లను ఎ ంపిక చేయాల్సి వుందని ఆయన తెలిపారు. చీఫ్ కమిషనర్ సహా కమిషనర్లుగా నియమించబడే వారు సమాజంలో పేరున్న వారుగా వుండాలని, న్యాయశాస్త్రం, శాస్త్ర సాంకేతిక రంగాలలో అనుభవం కలిగి వుండాలని, సామాజికసేవలో వుండి వుండాలని మీడియాలో, పరిపాలనలో దక్షులై వుండాలని, వీరంతా ఎలాంటి లాభ వృత్తిలో వుండరాదని, ఏ పార్టీతో సంబంధం కలిగి వుండరాదని ఆయన కోరారు. 2010లో చట్టంలోని నిబంధనలు కాలరాసి, సమాచార కమిషనర్ల నియామకాలు జరిగాయని, ఈ నియామకాలు రాజకీయ నేతల సిఫార్సులతో జరిగాయని, ఈ వ్యవహారం సుప్రీం కోర్టు వరకు వెళ్లడంతో సుప్రీం కోర్టు ధర్మాసనం అందరి నియామకాలను రద్దు చే సిన విషయాన్ని పద్మనాభ రెడ్డి గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఈసారి జరిగే నియామకాలు పారదర్శకంగా వుండాలని ఆయన కోరారు. దీంతో పాటు సమాచార కమిషన్‌లో భారీగా అప్పీళ్లు పెండింగ్‌లో వున్నందున చీఫ్ కమిషనర్‌తో పాటు పది మంది కమిషనర్లను నియమించాలని ఆయన కోరారు. ఇదే సమయంలో వీరికి కావాల్సిన సిబ్బందిని, మౌలిక వసతులను సర్కారు కల్పించాలని ఆయన కోరారు. రాష్ట్రంలో ఎన్నికల నోటిఫికేషన్ త్వరలో రానుండడంతో ఈ లోగానే సమాచార కమిషన్‌లో చీఫ్ కమిషనర్ సహా కమిషనర్లను నియమించాలని ఆయన కోరారు.

## ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్‌తో ముందుకు..

- రూ. 144 కోట్లతో మౌలిక సదుపాయాల కల్పన: ఒయు విసి ప్రొఫెసర్ రవీందర్



**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్రంలో వందేళ్లకుపైగా చరిత్ర కలిగిన ఉస్మా నియా యూనివర్సిటీలో విద్యార్థులకు ఉపయోగ పడే సంస్కరణలతో ముందుకెళుతున్నట్లు యూని వర్సిటీ వీసీ ప్రొఫెసర్ దండెబోయిన రవీందర్ యాదవ్ తెలిపారు. గత రెండేళ్లలో రూ. 144 కోట్లతో మౌలిక సౌకర్యాలను ఏర్పాటు చేశారు. అలాగే పైలట్ ప్రాజెక్ట్‌గా ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్‌ను ప్రారంభించనున్నారు. ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ అంటే.. సబ్జెక్టు, రంగంలో అపార అనుభవం ఉన్న ప్రొఫెసర్లు, మరియు అనుభవజ్ఞులతో విద్యార్థులకు పాఠాలను బోధించడం. అంటే బోధనతోపాటు.. అనుభవం ఉన్న వారితో బోధింప చేస్తారు. దీంతో విద్యార్థికి త్వరగా పాఠాలు అర్థమయ్యే అవకాశం ఉంటుందని యూనివర్సిటీ అధికారులు భావిస్తున్నారు. అయితే ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్‌లో భాగంగా కొన్ని సంస్థలు స్పాన్సర్ చేస్తున్నాయని.. అలా స్పాన్సర్ చేసిన సంస్థలే ప్రొఫెసర్ బోధనకు అయ్యే ఖర్చులు భరిస్తాయని వీసీ చెప్పారు. ఇప్పటికే సింగరేణి సంస్థ అటువంటి ప్రాక్టీస్ ప్రారంభించినట్లు తెలిపారు. యూనివర్సిటీ దీనిని ప్రారంభించడానికి అనుభవం ఉన్న ప్రొఫెసర్ల కోసం వెతుకుతున్నట్లు తెలిపారు. ప్రొఫెసర్ ఆఫ్ ప్రాక్టీస్ కోసం నెలకు రూ. 30,000 నుంచి రూ. 70,000 చెల్లించనున్నారు. స్మానియా యూనివర్సిటీ వీసీగా బాధ్యతలు చేపట్టిన తరువాత వర్సిటీ అభి వృద్ధికి 21 సూత్రాల ప్రణాళికను రూ పొందించుకున్నట్లు తెలిపారు. శుక్రవారం తనను కలిసి విలేకర్లతో వీసీ రవీందర్ మాట్లాడారు. ప్రధానంగా యూనివర్సిటీలో టీచింగ్‌తో పాటు .. పరిశోధనలపై దృష్టి పెట్టినట్లు తెలిపారు. 105 సంవత్సరాల చరిత్ర కలిగిన ఉస్మా నియా యూనివర్సిటీ అభివృద్ధి కోసం పూర్వ విద్యార్థులు లేదా ఇతరులు ఎవరైనా నిధులు ఇవ్వాలని అనుకున్నా.. ఆ నిధులను తీసుకొని వినియోగించుకునే అవకాశం లేదు. దీంతో యూనివర్సిటీ నిబంధనల్లో మార్పులు చేసిన 80జి కింద నిధులను తీసుకుని యూనివర్సిటీ అభివృద్ధికి వినియోగించుకునేలా రూపొందించినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో ఇప్పటికే చాలామంది పూర్వ విద్యార్థులు, అల్యూమినీ పేరుతో నిధులు ఇవ్వడానికి ముందుకొస్తున్నారని తెలిపారు. రూ. 144 కోట్లతో హాస్టల్ భవనాలను నిర్మించడంతోపాటు పాత హాస్టల్స్‌కు మరమ్మతులను చేసినట్లు తెలిపారు. ఇక యూనివర్సిటీలో చదివిన విద్యార్థులకు ప్లేస్‌మెంట్స్ కోసం ప్రత్యేకంగా హెచ్‌సీడీసీని ఏర్పాటు చేసినట్టు తెలిపారు. విద్యార్థి, ప్రొఫెసర్ మధ్య అవినాభావ సంబంధం కొనసాగింపునకు ప్రణాళికనను రూపొందించినట్లు వీసీ రవీందర్ తెలిపారు.


ప్రెస్‌క్లబ్‌లో మాట్లాడుతున్న మృతురాలి తండ్రి రాంరెడ్డి తదితరులు

## వరకట్న వేధింపులతోనే నా కూతుర్ని హతమార్చారు

### అల్లుడు, అతని కుటుంబసభ్యులపై కఠినచర్యలు తీసుకోవాలి

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** వరకట్న వేధింపులకు గురిచేసి తన కుమార్తెను హత్య చేసిన అల్లుడు, అతని కుటుంబ సభ్యులను కఠినంగా శిక్షించాలని రంగారెడ్డి జిల్లా హైదర్షాకోట్‌కు చెందిన జి.రాంరెడ్డి ప్రభుత్వాన్ని కోరారు. ఈమేరకు శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2020 మార్చి 19న తమ కుమార్తెను అత్తాపూర్ ఎన్ఎంగూడకు చెందఇన సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ సంతోష్‌కుమార్‌కు ఇచ్చి వివాహం జరిపించామని, ఆసమయంలో రూ.5లక్షల నగదు, 40తులాల బంగారం, వెండి ఆభరణాలు, రెండుబైకులు ఇతర సామాగ్రి మొత్తం 20లక్షలు విలువైనవి ముట్టజెప్పామన్నారు. అయినా అత్తామామలు కళావతి, మోహన్‌రెడ్డి, అల్లుడు సంతోష్‌రెడ్డి, ఆడపడుచు సవిత, ఆమె భర్త రాజశేఖర్‌రెడ్డిలు గత మూడు సంవత్సరాలుగా అదనపు కట్నం కోసం తమ కుమార్తెను మానసికంగా శారీరకంగా హింసలకు గురిచేస్తూ వచ్చారన్నారు. దీంతో కట్నమే కాకుండా మూడేండ్లుగా వారు అడిగినప్పుడల్లా లక్షలాది రూపాయాలు ఇస్తూ వస్తున్నామన్నారు. అయితే ఇటీవల ఖరీదైన ప్లాట్ ఇవ్వాలని డిమాండ్ చేశారని,అంతలోనే ఈనెల 11న తమ కుమార్తె ఆత్మహత్యకు పాల్పడిందంటూ వారు ఫోన్ చేసి చెప్పారన్నారు. మూడునెలల గర్భవతి అయిన కుమార్తె తాము వెళ్లి చూసేసరికి ఆమె మామ గదిలో విగతజీవిగా పడి ఉందన్నారు. తమకూతురు ఆత్మహత్య చేసుకునేంత పిరికిది కాదని ఒకవేళ ఉరివేసుకుంటే ఆమె గదిలోకాకుండా మామగదికి ఎందుకు వెళ్తుందని ప్రశ్నించారు. భర్త ,అత్తమామలు,ఆడపడుచు ఈహత్యకు పాల్పడ్డారని ఈమేరకు పోలీసులకు ఫిర్యాదు చేయగా, భర్తతోపాటు వారి కుటుంబసభ్యులను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారన్నారు. మరో ఆడ బిడ్డకు ఇలాంటి పరిస్థితి రాకుండా ఉండాలంటే నిందితులను కఠినంగా శిక్షించాలని కోరారు. సమావేశంలో బాధిత కుటుంబసభ్యులు పారమ్మ, నవీన్‌రెడ్డి, మహిళా సంఘం నాయకురాలు ఎస్.మంజుల తదితరులు పాల్గొన్నారు.

## పనిచేసే ప్రాంతాల్లో మహిళలపై వేధింపుల నివారణకు డబ్ల్యుఎస్‌డబ్ల్యు వర్క్‌షాప్

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** మహిళలు తాము పనిచేసే ప్రాంతాలలో ఎదుర్కొంటున్న వేధింపులు, లైంగిక వేధింపుల నివారణకు రాష్ట్ర మహిళా భద్రతా విభా గం (డబ్ల్యుఎస్‌డబ్ల్యు) శుక్రవారం నాడు హైదరాబాద్‌లో రాష్ట్ర స్థాయిలో పోలీసు అధికారులకు వర్క్‌షాప్‌ను నిర్వహించింది. డిజిపి కార్యాలయంలో జరిగిన ఈ వర్క్‌షా ప్ సాహస్ కార్యక్రమంలో భాగంగా నిర్వహించగా ఇందులో రాష్ట్రంలోని 54 పోలీసు యూనిట్లకు చెందిన 108 అధికారులు పాల్గొన్నారు. డిజిపి అంజనీ కుమార్ ఈ వర్క్‌షాప్‌ను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలపై జరుగుతున్న అన్ని రకాల వేధింపులు పూర్తిగా రూపు మాపాలని కోరారు. అప్పుడే పో లీసు శాఖ లక్ష్యం నెరవేరినట్లవుతుందని ఆయన అన్నారు. సాహస్ కార్యక్రమంలో భాగంగా ఈ వర్క్‌షాప్‌ను నిర్వహించడం అభినందనీయమని ఆయన తెలిపారు. మహిళలు తాము పనిచేసే ప్రాంతాలలో ఎలాంటి వేధింపులను ఎదుర్కోరాదని, వారికి ఎటువంటి సమస్యలు ఎదురైనా వెంటనే ధైర్యంగా ముందుకు వచ్చి పోలీసులకు ఫిర్యాదు చేయాలని ఆయన కోరారు. ఇటువంటి సమస్యలను రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలు, కమిషనరేట్ల పోలీసులు వెంటనే పరిష్కరించాలని, నిందితులను అరెస్టు చేయాలని ఆయన ఆదేశించారు. ఈ తరహా సమస్యలను ఎలా ఎదుర్కొవాలనే దానిపై వర్క్‌షాప్‌లో పోలీసు అధికారులకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని ఆయన అన్నా రు. రాష్ట్రంలో మహిళల భద్రతకు డబ్ల్యుఎస్‌డబ్ల్యు ఎన్నో చర్యలు తీసుకుంటుందని, ఈ విభాగం గడచిన కొంతకాలంలో ఎన్నో విజయాలను సొంతం చేసుకుందని ఆయ న తెలిపారు. పనిచేసే ప్రాంతాలలో మహిళలపై జరిగే వేధింపుల నివారణకు ఉద్దేశించిన పోష్ చట్టం ఎలా అమలు చేయాలనే దానిపై శిక్షణలో తర్ఫీదు ఇవ్వడం జరు గుతుందని, ఈ విషయంలో మహిళలను అన్నిచోట్ల చైతన్య పరచాలని డిజిపి తెలిపారు. డబ్ల్యుఎస్‌డబ్ల్యు అదనపు డిజిపి శిఖా గోయల్ మాట్లాడుతూ పనిచేసే ప్రాంతాల లో మహిళలను ఎవరైనా వేధిస్తే కఠినంగా వ్యవహరిస్తామని తెలిపారు. పోలీసు శాఖలో మూడు తరాల మహిళలు ఉద్యోగాలు చేస్తున్నారని, ఇలాంటిది అన్నిచోట్ల వు న్నారని ఆమె తెలిపారు. మహిళల రక్షణకు తమ విభాగం అహర్నిషలు కృషి చేస్తూనే వుందని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీసు సంక్షేమ, క్రీడల విభాగం అదనపు డిజి అభిలాష్ బిస్త్, ఎస్పి పద్మజ తదితరులు పాల్గొన్నారు.


పనిచేసే ప్రాంతాలలో మహిళలపై వేధింపుల నివారణకు డబ్ల్యుఎస్‌డబ్ల్యు నిర్వహించిన వర్క్‌షాప్‌లో పాల్గొన్న అధికారులతో డిజిపి అంజనీకుమార్ సహా ఇతర అధికారులు


శుక్రవారం సచివాలయంలో మంత్రి సత్యవతిరాథోడ్‌కు వినతిపత్రాన్ని అందజేస్తున్న ప్రతినిధులు

## అంగన్‌వాడీలకు సంక్షేమ పథకాలు వర్తింపజేస్తాం

### మంత్రి సత్యవతిరాథోడ్

**హైదరాబాద్ (సైఫాబాద్), ఆగస్టు 18, ప్రభాతవార్త:** అంగన్‌వాడీ ఉద్యోగులను పర్మనెంట్ చేయడం సాధ్యం కాదని, వర్కర్లకు సంక్షేమ పథకాలను వర్తింపజేస్తామని రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ హామీ ఇచ్చారు. ఈ మేరకు శుక్రవారం సచివాలయంలో మంత్రిని ఎఐటియుసి, సిఐటియు, బిఆర్ఎస్, టిఎన్‌జిఒ, మీని అంగన్‌వాడీ టీచర్ల సంఘాల ప్రతినిధులు కలిసి అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలపై వినతిపత్రాన్ని సమర్పించి చర్చలు జరిపారు. ఈసందర్భంగా మంత్రి మాట్లాడుతూ పిఆర్‌సి ప్రకారంగా వేతనాలు వర్తింపజేస్తామని, రిటైర్‌మెంట్ బెనిఫిట్ చెల్లిస్తామని, అంతిమ సంస్కారాలకు కొంత మొత్తాన్ని అందిస్తామని, ఏలాంటి షరుతులు లేకుండా మీని అంగన్‌వాడీ సెంటర్‌లను మెయిన్ సెంటర్‌లుగా మార్చుతామని, కారుణ్య నియామకాలు చేపడతామని, ప్రతి నెల 14న వేతనాలు చెల్లిస్తామని, బీమా సౌకర్యంపై ఆలోచిస్తున్నామని తెలిపారు. పై నిర్ణయాలపై వారం రోజుల్లో ప్రభుత్వ పరంగా ప్రకటన చేస్తామని మంత్రి చెప్పారు.

## గాంధీ చలనచిత్రానికి విశేష స్పందన

### సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అశోక్‌రెడ్డి

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** భారత స్వాతంత్ర వజ్రోత్సవాల ముగింపు సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా ఉచితంగా ప్రదర్శించబడుతున్న గాంధీ చలన చిత్రానికి విశేష స్పందన లభిస్తుందని సమాచార పౌర సంబంధాల శాఖ స్పెషల్ కమిషనర్ అశోక్‌రెడ్డి తెలిపారు. ముఖ్యమంత్రి



కెసిఆర్ ఆదేశాల మేరకు ఈనెల 14న ప్రారంభమైన ప్రదర్శనలు 24వ తేది వరకు కొనసాగుతాయన్నారు. ఈనెల 14న నుంచి 17వ తేది వరకు రాష్ట్ర వ్యాప్తంగా 507 ప్రదర్శనలు నిర్వహించగా 2,06,220 మంది వీక్షించినట్లు తెలిపారు. రాష్ట్రంలోని అన్ని జిల్లా కేంద్రాలతో పాటు ప్రధాన నగరాలలో కూడా ఈ చలన చిత్ర ప్రదర్శన కొనసాగుతుందన్నారు. ప్రజలలో వస్తున్న ఆదరణ చూసి కేవలం విద్యార్తులను కాకుండా సామాన్య ప్రేక్షకులకు కూడా ఉచి తంగా అనుమతిస్తున్నామన్నారు. ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 1 గంటల వరకు ప్రదర్శించబడే ఈ చిత్ర ప్రదర్శనకు ఎలాంటి అవాంతరాలు కలుగకుండా జిల్లా కలెక్టర్‌ల ఆధ్వర్యంలో విద్యాశాఖ, రవాణాశాఖ, పోలీసు శాఖ, సమాచార సౌరసంబందాల శాఖ అధికారులు ఏర్పాట్లు పర్యటిస్తున్నారన్నారు.

### యాదాద్రి థర్మల్ పవర్‌ప్లాంట్ అనుమతుల కోసం..

## హరిత ట్రిబ్యునల్‌ను ఆశ్రయించనున్న టిఎస్‌జెన్‌కో


**హైదరాబాద్, అగస్టు 18, ప్రభాతవార్త:** యాదాద్రి థర్మలల్ పవర్ ప్లాంట్‌కు పర్యావరణ అనుమతి నిమిత్తం జాతీయ హరిత ట్రైబ్యునల్‌ను ఆశ్రయించాలని తెలంగాణ విద్యుత్ ఉత్పత్తి సంస్థ జెన్‌కో నిర్ణయించింది. యాదాద్రి థర్మలల్ పవర్ ప్లాంట్ రెండో దశ పర్యావరణ అనుమతి కోసం కేంద్రం తీవ్ర జాప్యం చేస్తోందనే విమర్శలు తెలంగాణ సర్కార్ నుండి ఉన్నాయి. పర్యావరణ అనుమతికి అవసరమైన టర్మ్ అండ్ రిఫరెన్స్ జారీ చేయకుండా కేంద్ర అటవీ, పర్యావరణ అనుమతి, వాతావరణ మార్పుల మంత్రిత్వ శాఖ అడ్డగోలుగా వ్యవహరిస్తూ అనుమతులు మంజూరు విషయంలో కావాలని తాత్సారం చేస్తుండటంతో తెలంగాణ జెన్‌కో హరిత ట్రిబ్యునల్‌ను ఆశ్రయించాలని భావిస్తోంది. యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కకు టర్మ్ అండ్ రిఫరెన్స్ జారీకి అవసరమైన ఆదేశాలు ఇవ్వాలని కోరుతూ జెన్‌కో ఇటీవలే హైకోర్టును ఆశ్రయించింది. అయితే ఈ వ్యవహారంపై జాతీయ హరిత ట్రైబ్యునల్‌లో తేల్చుకోవాలని హైకోర్టు ధర్మాసనం తేల్చిచెప్పింది. ఈ నేపథ్యంలో జాతీయ హరిత ట్రైబ్యునల్ పిటీషన్ వేసేందుకు జెన్‌కో అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. దీనికి సంబంధించి ఈ నెల 21, 22 తేదీల్లో జాతీయ హరిత ట్రైబ్యునల్‌లో పిటీషన్ వేయనున్నట్లు అధికారవర్గాల ద్వారా తెలియవచ్చింది. కాగా యాదాద్రి థర్మల్ పవర్ ప్లాంట్‌కకు పర్యావరణ అనుమతులను సస్పెండ్ చేస్తూ గత ఏడాది సెప్టెంబరుఉ నెలలో జాతీయ హరిత ట్రైబ్యునల్ తీర్పు ఇచ్చింది.


సమావేశంలో మాట్లాడుతున్న పిల్లి సుధాకర్, మధుకర్ తల్లి లక్ష్మి తదితరులు

## మంథని మధుకర్ కుటుంబానికి న్యాయం చేయాలి

### జాతీయ మాలమహానాడు డిమాండ్

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** పెద్దపల్లి జిల్లా మంతెనకి చెందిన మధుకర్ అనే దళిత యువకుడు అనుమానస్పద స్థితిలో మృతి చెంది ఏడుఏళ్లు గడుస్తున్నా ఇంతవరకు కేసులో సరైన రీతిలో దర్యాప్తు చేయలేదని జాతీయ మాలమహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్ ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం సోమాజిగూడ ప్రెస్‌క్లబ్‌లో బాధిత కుటుంబసభ్యులతో కలిసి ఆయన మాట్లాడారు. 2017లో పరువు హత్యకు గురై రాష్ట్ర వ్యాప్తంగా సంచలనం రేకెత్తించిన మధుకర్ హత్యకేసులో విచారణను పోలీసులు పూర్తిగా నిర్లక్ష్యం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. విచారణను రాజకీయ పలుకుబడితో తప్పుదోవ పట్టిస్తున్నారని, ఈ కేసులో దోషులను కాపాడేందుకు ప్రయత్నిస్తున్నారని వారిని కూడా అరెస్ట్ చేయాలని డిమాండ్ చేశారు. హత్య జరిగిన ప్రాంతం తెలంగాణలో ఉందా బీహార్‌లో ఉందాఅనే అనుమానం పోలీసులు రేకెత్తిస్తున్నారని, అధికారం అండతో పార్టీ నాయకులు ఈకేసులో నిజానిజాలను వెలుగులోకి రాకుండా చేస్తున్నారన్నారు. ముఖ్యంగా ఈహత్యను ఆత్మహత్యగా నిరూపించే కుట్రలు జరుగుతున్నాయని అనుమానాన్ని వ్యక్తం చేశారు. ఈకేసులో న్యాయం చేయాలని కోరుతూ త్వరలో ఎస్సీ,ఎస్టీ కమిషన్‌ను ఆశ్రయిస్తామని, పోలీసులు నిష్పక్షపాతంగా కేసును దర్యాప్తు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మధుకర్ తల్లి మంథని లక్ష్మి, సంఘం ప్రధాన కార్యదర్శి బైరి రమేష్,జైబీమ్ సైనికల్ రాష్ట్ర కన్వీనర్ ఆసాది పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.



చంద్రయాన్-3 తీసిన జాబిల్లి చిత్రాలు

# జాబిల్లి చిత్రాలు

>> విడిపోకముందు ఈ ఫొటోలను చంద్రయాన్-3 తీసింది. ప్రస్తుతం సామాజిక మాధ్యమాలలో జాబిల్లి చిత్రాలు వైరల్‌గా మారాయి. చంద్రయాన్-3 చంద్రుని దక్షిణ ధ్రువంపైకి చేరి జాబిల్లిపై శోధన చేయకముందే తన శక్తివంతమైన కెమెరాల ద్వారా పనితీరు మొదలుపెట్టింది. ల్యాండర్, రోవర్‌లు చేసే పరిశోధన అలా ఉంచితే ప్రొపల్షన్ మాడ్యూల్ సైతం కొన్ని నెలల పాటు చంద్రుని చుట్టూ చంద్ర కక్ష్యలోని పరిభ్రమిస్తూ మరిన్ని ఛాయాచిత్రాలను ఇస్రో కేంద్రాలకు అందించనుంది.

**డీబూస్టింగ్ ఆపరేషన్ విజయవంతం**

చంద్రయాన్-3 ప్రయాణం ఆద్యంతం విజయవంతంగా జరుగుతోంది. శుక్రవారం సాయంత్రం 4 గంటలకు మొదటి డీబూస్టింగ్ ఆపరేషన్ విజయవంతంగా నిర్వహించారు. ల్యాండర్ మాడ్యూల్‌లో ఇంజన్‌లోని ఇంధనాన్ని మండించి చంద్రయాన్-3ని జాబిల్లి వైపు మరింత దగ్గరగా మళ్లించారు. ఇస్రో శాస్త్రవేత్తలు అలుపెరగకుండా భూకేంద్రాల నుంచి మన చంద్రయాన్-3ని ఎప్పటికప్పుడు నియంత్రిస్తూ జాబిల్లి దక్షిణ ధ్రువం వైపు నడిపిస్తున్నారు. ఇందులో భాగంగా ఇప్పటికే ప్రొపల్షన్ మాడ్యూల్ నుంచి విడిపోయిన ల్యాండర్ చంద్రుని దగ్గరకు క్రమంగా పయనిస్తోంది. శాస్త్రవేత్తలు ముందుగానే రెండుసార్లు డీబూస్టింగ్ ఆపరేషన్లు నియంత్రించాలని ప్రణాళికలు సిద్ధం చేశారు. అందులో మొదటిసారి శుక్రవారం మధ్యాహ్నం ఈ ఉపగ్రహాన్ని జాబిల్లికి 113 కిలోమీటర్ల తక్కువ దూరం, 157 కిలోమీటర్ల ఎక్కువ దూరానికి మళ్లించినట్లు ఇస్రో ప్రకటించింది. ఇదేవిధంగా రెండవ డీబూస్టింగ్ ఆపరేషన్ ఈ నెల 20న నిర్వహిస్తామని ప్రకటించింది. ప్రస్తుతానికి ల్యాండర్ మాడ్యూల్ (ఎల్ఎం) క్షేమంగా ఉన్నట్లు ఇస్రో నిర్ధారించింది. రెండో డీబూస్టింగ్ ఆపరేషన్ తర్వాత మూడురోజుల వ్యవధిలోనే చంద్రయాన్-3 జాబిల్లిపైకి దిగి పరిశోధనలు ప్రారంభిస్తుందని శాస్త్రవేత్తలు ధీమాగా ఉన్నారు.

# పిటిషన్ స్వీకరణ

>> హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయడం తెలిసిందే. అయితే అజయ్ కల్లం పిటిషన్‌పై రిజిస్ట్రీ అభ్యంతరాలు వ్యక్తం చేయగా వీటిని హైకోర్టు తోసిపుచ్చింది. అజయ్ కల్లం పిటిషన్‌ను మెయిన్ నం బర్ ఇవ్వాలని రిజిస్ట్రీని హైకోర్టు ఆదేశించింది. వివేకా హత్య కేసులో వాంగ్మూలం తీసుకునేందుకు సిబిఐ తనకు సిఆర్‌పిసి 161 ప్రకారం సిబిఐ ఎలాంటి నోటీసు ఇవ్వ లేదని, కేవలం సెల్‌ఫోన్‌కు మెసేజ్ చేసి విచారణకు పిలిచారని, ఇదే సమయంలో తన స్టేట్‌మెంట్‌ను కూడా రికార్డు చేయలేదని, తనను విచారించిన అధికారి వికాస్ సింగ్ కాగా సంతకం మాత్రం ముఖేష్ శర్మ పేరిట వుందని అజయ్ కల్లం తన పిటిషన్‌లో హైకోర్టుకు వివరించారు.

సీనియర్ ఐపిఎస్ అధికారులయి వుండి, ఎక్కడా నిబంధనలను పాటించలేదని, తాను చెప్పిన విషయాలను యథాతథంగా రికార్డు చేయలేదని ఆయన తన పిటిషన్‌లో వెల్లడించారు. సిబిఐ హైకోర్టుకు సమర్పించిన ఛార్జిషీట్‌లో తన వాంగ్మూలం పేరిట వున్న వాటిని తొలగించాలని, తిరిగి కొత్త వాంగ్మూలం తీసుకోవాలని ఆయన కోరారు.

# అభ్యర్థుల ఎంపికపై కసరత్తు

>> పోటములు వంటి అన్ని విషయాలను పరిగణలోకి తీసుకునే అభ్యర్థులను ఎంపిక చేస్తామని ఇప్పటికే కెసిఆర్ స్పష్టం చేశారు. పలు సర్వేలతో పాటు, సామాజిక,రాజకీయ సమీకరణలు,ఇతర పార్టీల పరిస్థితి తదితర అంశాలను పరిగణలోకి తీసుకొని అభ్యర్థులను ఖరారు చేస్తారని తెలుస్తోంది. రాష్ట్ర వ్యాప్తంగా బిఆర్‌ఎస్‌లో టికెట్ల కోసం తీవ్రమైన పోటీ ఉంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలతో పాటు అనేక మంది నేతలు టికెట్ ఆశిస్తున్నారు. నియోజకవర్గాల్లో పోటాపోటీ కార్యక్రమాలు చేస్తూ అధిష్ఠానం దృష్టిలో పడేందుకు ప్రయత్నిస్తున్నారు. కొందరు నేతలైతే ఎన్నికల పనులు చేసుకోవాలని తమకు అధిష్ఠానం హామీ ఇచ్చిందంటూ నియోజకవర్గాల్లో ప్రచారమే చేస్తున్నారు.

**10 నుంచి 15 వరకే కొత్తవారికి ఛాన్స్**

ఇక ఇటీవలకాలంలో విపక్ష కాంగ్రెస్, టిడిపి,బిజెపివంటి పార్టీలకుచెందిన కీలకనేతలు ఎంతోమంది బిఆర్‌ఎస్‌లో చేరారు. వీరిలో పలువురికి మంత్రి పదవులు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ ఛైర్మన్లు,ఇతర నామినేటెడ్ పోస్టులు ఇచ్చినా,పదవుల కోసం ఎదురు చూస్తున్న వారి జాబితా ఎక్కువగా ఉందని విశ్వసనీయంగా తెలుస్తోంది. గత ఎన్నికల్లో బిఆర్‌ఎస్ నుంచి పోటీ చేసి ఓటమి చెంది, ఈ ఐదేళ్లలో ఎటువంటి పదవులు లేక ఖాళీగా ఉన్న నేతలు వచ్చే ఎన్నికలు తమకు టిక్కెట్ ఇస్తారని ఆశలు పెట్టుకున్నారు. అయితే పనితీరు,సర్వే నివేదిక ఆధారంగానే అభ్యర్థులు ఎంపికను కెసిఆర్ చేపట్టారు. ఈ విషయంలో ఎటువంటి మొహమాటాలకు వెళ్లకపోవడంతో ఎవరికి సీటుదక్కుతుందని ఆసక్తి,ఎవరికి నిరాశ తప్పదని అనేది చర్చనీయాంశంగా మారింది. అభ్యర్థిపై అసంతృప్తి,అసమ్మతి కనిపిస్తే సరిదిద్దుకోవడానికి,నచ్చచెప్పేదానికి తగిన సమయం ఉంటుందనే బిఆర్‌ఎస్ అధిష్ఠానం ఆలోచన చేస్తోంది. సిట్టింగ్ ఎమ్మెల్యేలకే ప్రాధాన్యం ఇస్తూనే... కొంతమందిని మార్చే దిశగా బిఆర్‌ఎస్ అభ్యర్థుల ఎంపిక కసరత్తు సాగుతోంది. 103 మంది సిట్టింగ్‌లలో సుమారు 10,15 మందిని మాత్రమే మార్చవచ్చునని అంటున్నారు. పలు సర్వేల ఆధారంగా కొంతమంది ఎమ్మెల్యేలను కెసిఆర్ పిలిపించి.. వారు మార్చుకోవాల్సిన అంశాలపై దిశానిర్దేశం చేశారు. ఎన్నిసార్లు చెప్పినా మారని నేతలు, తరచూ వివాదాల్లో ఉంటున్న వారిని మార్చాలని భావిస్తున్నట్లు సమాచారం. ఇతర పార్టీల ఎమ్మెల్యేలు ఉన్న 15 స్థానాల్లో గతంలో పోటీ చేసిన వారు కాకుండా... కొత్తవారిని బరిలోకి దించేలా కసరత్తు చేస్తున్నారని సమాచారం. క్రితంసారి సిట్టింగ్‌లలో కేవలం ఐదు స్థానాల్లోనే కొత్తవారికి టిక్కెట్లు ఇవ్వగా వారు గెలిచారు కూడా.ఈసారి కూడా అభ్యర్థులను ఎవరినైనా మారిస్తే వారి స్థానంలో వచ్చే వారు తప్పకుండా గెలిచేవారై ఉండాలనే లక్ష్యంతోనే సిఎం కెసిఆర్ ఎంపిక చేస్తున్నారు. మంత్రులందరికీ టిక్కెట్లు ఖరారు కానున్నాయి. ఎమ్మెల్సీగా ఉన్న మంత్రి సత్యవతి రాథోడ్‌కు ఈసారి ఎమ్మెల్యే టిక్కెట్ ఇవ్వనున్నారు. ఈసారి వరంగల్‌లో సిట్టింగ్ ఎమ్మెల్యే రాజయ్యకు కాకుండా ఎమ్మెల్సీ కడియం శ్రీహరికి టిక్కెట్ ఇవ్వనున్నారని సమాచారం. ఇదే సమయంలో సిట్టింగ్ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి స్థానంలో ఎమ్మెల్సీ పల్లా రాజేశ్వర్‌రెడ్డికి టిక్కెట్ ఇచ్చే అవకాశం ఉందని ప్రచారం జరుగుతోంది. ఆదిలాబాద్ జిల్లా ఆసిఫాబాద్ టిక్కెట్ జిల్లా పరిషత్ ఛైర్మన్ కోవాలక్ష్మికి కేటాయిస్తున్నట్లు సమాచారం. ఆత్రం సక్కును ఆదిలాబాద్ ఎంపీగా పోటీ చేయమని సిఎం కెసిఆర్ చెప్పారని సమాచారం. ఖానాపూర్ టిక్కెట్ మంత్రి కెటిఆర్ క్లాస్‌మేట్ భూక్యా జాన్సన్ నాయక్‌కు ఇస్తారని ప్రచారం జరుగుతోంది.

**గుమ్మడి కుమార్తె నరసయ్య కుమార్తె పేరు పరిశీలన**

ఉమ్మడి కరీంనగర్,నిజామాబాద్ జిల్లాల్లో అభ్యర్థులెవరినీ మార్చకపోవచ్చని తెలుస్తోంది. అలాగే ఉమ్మడి మెదక్ జిల్లాలో గత ఎన్నికల్లో పోటీ చేసిన వారిలో ఒకరిని మార్చవచ్చునని తెలుస్తోంది. ఎందుకంటే ఇతర పార్టీ నుంచి వచ్చి చేరే ఓ నాయకుడికి టికెట్ ఇస్తారని తెలుస్తోంది. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో ముగ్గురు ఎమ్మెల్యేలను మార్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. పలు సర్వేల తర్వాత అధినేత ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. ఉమ్మడి వరంగల్ జిల్లాలో డోర్నకల్ నుంచి రెడ్యానాయక్ లేదా ఆయన కుమార్తె,మహబూబాబాద్ ఎంపీ మాలోతు కవిత, ఇద్దరిలో ఎవరో ఒకరు అనే ప్రచారం జరుగుతోంది. మహబూబాబాద్‌లో మాత్రం సిట్టింగ్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ స్థానంలో మంత్రి సత్యవతి రాథోడ్‌కు అవకాశం కల్పించవచ్చని సమాచారం. జనగామలో ఇప్పుడున్న ఎమ్మెల్యేను మార్చితే పల్లా రాజేశ్వర్‌రెడ్డికి అవకాశం ఉంది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలో ఒక స్థానం మాత్రమే మార్చే అవకాశం ఉన్నట్లు సమాచారం. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేల మార్పుపై చర్చలు జరుగుతున్నాయి. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లెందు నియోజకవర్గం నుంచి మాజీ ఎమ్మెల్యే గుమ్మడి నరసయ్య కుమార్తె అనురాధ పేరు తెరపైకి వచ్చింది. అక్కడ గత ఎన్నికల్లో కాంగ్రెస్ తరఫున గెలుపొందిన హరిప్రియ ఆ తర్వాత బిఆర్‌ఎస్‌లో చేరారు. ఈసారి ఇల్లందు అభ్యర్థిని మార్చాలని కొన్నాళ్ల క్రితమే బిఆర్‌ఎస్ నాయకత్వం నిర్ణయానికి వచ్చినట్లు తెలుస్తోంది. ఆమెకు ప్రత్యామ్నాయం చూసినప్పుడు ఆ జిల్లానాయకులు గుమ్మడి అనురాధ పేరు సూచించినట్లు తెలిసింది. బుధవారం రాత్రి ఉమ్మడి ఖమ్మం జిల్లా నాయకులు సిఎంతో సమావేశమైనప్పుడు అదే అంశంపై చర్చించినట్లు సమాచారం. ముఖ్యమంత్రి కెసిఆర్ రెండో స్థానంగా కామారెడ్డి నుంచి పోటీ చేస్తారనే ప్రచారం జరిగినా... ఆయన గజ్వేల్ నుంచి మాత్రమే పోటీలో ఉంటారని పార్టీ వర్గాలు స్పష్టం చేస్తున్నాయి.



ప్రగతిభవన్‌లో శుక్రవారం సిఎం కెసిఆర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన టిఎస్ఐఐఎస్‌హెచ్ఎఫ్ ఛైర్మన్ డా. బద్దం మధుశేఖర్

# మనోళ్లే ఎక్కువ!

>> ఉభయసభల్లో ఉన్నట్లు తెలుస్తోంది. ఎడిఆర్‌తోపాటు నేషనల్ ఎలక్షన్ వాచ్ సంయుక్తంగా క్రిమినల్, ఆర్థిక, ఇతర బ్యాక్‌గ్రౌండ్ వివరాలను మొత్తం పరిశీలనచేసింది. మొత్తం 233 రాజ్యసభ ఎంపిల్లో 225 మంది వివరాలను ఈ సంస్థలు సంయుక్తంగా అధ్యయనంచేసాయి. ప్రస్తుత రాజ్యసభలో ఒక స్థానం ఖాళీగా ఉంది. ఈ నివేదికప్రకారం 45శాతం అంటే ఆంధ్రప్రదేశ్‌నుంచి వచ్చిన 11 మందిఎంపిల్లో ఐదుగురు, తెలంగాణలో ఏడుగురు ఎంపిల్లో ముగ్గురు మహారాష్ట్రనుంచి 19 మంది ఎంపిల్లో ముగ్గురు, ఢిల్లీలోని ముగ్గురు ఎంపిల్లో ఒకరు పంజాబ్‌లోని ఏడుగురుఎంపిల్లో ఇద్దరు, హర్యానాలోని ఐదుగురుఎంపిల్లో ఒకరు, మధ్యప్రదేశ్‌లోని 11 మంది ఎంపిల్లో ఇద్దరు తమ ఆస్తులను ప్రకటించారు. వారి ఆస్తులు 100 కోట్లకుపైబడి ఉన్నట్లు వెల్లడించారు. తెలంగాణలోని ఏడుగురుఎంపిల ఆస్తులు సమిష్టిగాచూస్తే 5596 కోట్లుగా ఉంది. ఆంధ్రప్రదేశ్‌లోని 11 మంది ఎంపిల ఆస్తులు 3823 కోట్లుగా ఉన్నాయి. ఉత్తరప్రదేశ్‌లోని 30 మంద ఇఎంపిల ఆస్తులు 1941 కోట్లుగా ఉన్నట్లు ఎడిఆర్ ఎలక్షన్‌వాచ్‌లు ప్రకటించాయి. మొత్తం 225 మంది సిట్టింగ్ రాజ్యసభ ఎంపిల్లో 75 మంది ఎంపిలు తమపై క్రిమినల్‌కేసులున్నట్లు తెలిపారు. వీరిలో 41 మందిపై తీవ్రస్థాయి క్రిమినల్‌కేసులున్నాయి. ఇద్దరుసభ్యులపై ఐపిసి 302 సెక్షన్ కేసులు కూడా ఉన్నాయి. వీరిలో నలుగురు రాజ్యసభ ఎంపిలు మహిళలపై నేరాల కేసులున్నట్లు తెలిపారు. నలుగురు ఎంపిల్లో ఒక సిట్టింగ్ ఎంపి కాంగ్రెస్‌నుంచి కెసి వేణుగోపాల్ రాజస్థాన్‌నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఆయనపై ఐపిసి సెక్షన్ 376 ఉన్నట్లు ప్రకటించారు.

బిజెపినుంచి ఉన్న 85 మంది రాజ్యసభ ఎంపిల్లో 23 మంది, కాంగ్రెస్‌నుంచి 30 మంది ఎంపిల్లో 12 మంది, ఎఐటిసినుంచి ఉన్న 13 మందిలో నలుగురు, ఆర్జెడినుంచి ఉనన ఆరుగురు ఎంపిల్లో ఐదుగురు, సిపిఎంనుంచి ఉన్న ఐదుగురిలో నలుగురు, ఆప్‌నుంచి ఉన్న పదిమంది ఎంపిల్లో ముగ్గురు, వైఎస్ఆర్ కాంగ్రెస్‌నుంచి ఉన్న తొమ్మిదిమందిలో ముగ్గురు, ఎన్సీపినుంచి ఉన్న ముఏగ్గురుఇలో ఇద్దరుపైనా తమపై క్రిమినల్‌కేసులున్నట్లు తమతమ ఎన్నికల అఫిడవిట్‌లో పొందుపరిచినట్లు ఎడిఆర్,ఎలక్షన్ వాచ్‌లు ప్రకటించాయి.

# మోడీ, జిన్‌పింగ్!

>> పలకరించుకోక పోవడం గమనార్హం. అంతర్జాతీయ వ్యవహారాలపై పాశ్చాత్య దేశాల ఆధిపత్యానికి సవాలు చేసే భౌగో ళిక రాజకీయ శక్తిగా ఎలా ఎదగాలనే విషయంపై చర్చించేందుకు బ్రిక్స్ దేశాలు సిద్ధమవుతున్నాయి. ఈ క్రమంలో జోహన్నెస్‌బర్గ్ వేదికగా ఆగస్టు 22, 24 తేదీల్లో సమావేశం కానున్నాయి.

అయితే ఈ సదస్సులో రష్యా అధ్యక్షుడు పుతిన్ వ్యక్తిగతంగా పాల్గొనడం లేదని దక్షిణాఫ్రికా ఇటీవలే వెల్లడించింది. అంతర్జాతీయ క్రిమినల్ కోర్టు అరెస్టు వారెంటు ఉండటం, దక్షిణాఫ్రికా వెళితే అరెస్టు తప్పదనే భయంతో పుతిన్ ఇందుకు దూరంగా ఉన్నారు. దీంతో రష్యా అధ్యక్షుడు మినహా బ్రిక్స్ సభ్యదేశాధి నేతలు ఈ సదస్సుకు హాజరు కానున్నారు. బ్రెజిల్, రష్యా, ఇండియా, చైనా, దక్షిణాఫ్రికా సభ్యదేశాలుగా ఉన్న ఈ కూటమి 2019 తర్వాత తొలిసారి ముఖాముఖిగా భేటీ అవుతోంది. సభ్య దేశాల్లో ఒకటైన రష్యా ఉక్రెయిన్‌పై ఏడాదిన్నరగా యుద్ధం చేయడం, దక్షిణాఫ్రికా ఆర్థిక పరిస్థితి దిగజారుతుండటం, భారత్, చైనాల మధ్య పలు అంశాల్లో ఘర్షణ వాతావరణం నెలకొన్న సమయంలో ఈ సభ్యదేశాలన్నీ భేటీ కావడం ప్రాధాన్యం సంతరించుకుంది.

**SINGAM KUIL ORANGE FRIDAY**
DrawDate on:18/08/23

DAY - SINGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 375325
2nd Prize Rs.7000/- 41053
3rd Prize Rs.3500/-
01615 11424 11551 18755 20246
20539 56551 60676 65781 86153
4th Prize Rs.200/-
0437 0555 0858 1360 2065 2673 2876
2921 4580 7086
5th Prize Rs.100/-
0317 1130 2898 3407 3927 5831 6023
8363 8427 8972
6th Prize Rs.50/-
0103 2421 4093 5810 6702 8184 9100
0163 2472 4397 5958 6767 8303 9129
0273 2587 4413 5966 6781 8356 9150
0446 2725 4460 5989 7081 8385 9177
0609 2742 4631 6020 7276 8404 9349
0917 2780 4750 6116 7500 8497 9408
1178 2995 4752 6145 7515 8500 9489
1245 3068 4961 6166 7539 8698 9511
1702 3303 5059 6298 7582 8815 9729
1849 3312 5139 6328 7590 8946 9910
2204 3313 5247 6400 7624 8995
2238 3575 5503 6591 7783 9001
2271 3673 5718 6607 7826 9034
2322 3752 5793 6633 7983 9043
2414 4076 5801 6695 8167 9085

DAY - KUIL SERIES Dr No:200
1st Prize Rs.100000/- 369949
2nd Prize Rs.7000/- 39915
3rd Prize Rs.3500/-
12807 29959 38980 43529 44412
65838 66838 71003 86535 91018
4th Prize Rs.200/-
1717 3032 5178 5728 5957 6128 6349
8193 8209 9032
5th Prize Rs.100/-
3614 4552 4784 4992 6942 8240 9211
9741 9822 9913
6th Prize Rs.50/-
0102 2201 3295 4691 5795 7861 8869
0452 2204 3311 4956 5823 7883 8870
0484 2233 3320 5055 5878 7903 8871
0528 2311 3403 5102 6146 8116 8881
0552 2312 3416 5140 6403 8157 9060
0608 2381 3444 5238 6526 8212 9397
0629 2600 3639 5302 6787 8274 9402
0920 2666 3672 5305 6802 8280 9444
1050 2799 3837 5406 6835 8310 9598
1412 2820 4104 5441 7278 8371 9932
1700 2837 4116 5583 7324 8620
1741 2981 4280 5615 7334 8687
1923 3028 4296 5763 7485 8831
2013 3243 4510 5772 7594 8835
2017 3284 4657 5784 7829 8837

**ROSA DEAR GOLD FRIDAY**
DrawDate on:18/08/23

DAY - ROSA SERIES Dr No:200
1st Prize Rs.100000/- 582541
2nd Prize Rs.7000/- 02026
3rd Prize Rs.3500/-
01696 05347 08010 25244 52338
65190 67412 73642 87505 89329
4th Prize Rs.200/-
0404 1000 1281 2967 3995 4475 5541
6254 7262 9267
5th Prize Rs.100/-
0227 1517 2274 2396 2761 4477 5621
5887 7320 7541
6th Prize Rs.50/-
0031 1774 2920 3879 6123 7902 9199
0468 1825 2940 3891 6179 7905 9204
0845 1938 2965 4014 6243 7948 9228
0925 2027 2983 4130 6347 8048 9237
1038 2149 3006 4353 6348 8128 9671
1061 2154 3265 4606 6454 8163 9688
1208 2271 3496 4693 6624 8248 9699
1239 2331 3575 4713 6719 8253 9718
1244 2340 3624 5058 6825 8303 9873
1419 2367 3655 5316 6910 8334 9921
1511 2391 3674 5379 6954 8486
1555 2530 3692 5663 6987 8859
1584 2671 3693 5679 7133 8891
1606 2718 3701 5902 7415 8923
1766 2891 3815 5911 7653 9121

DAY - DEAR SERIES Dr No:200
1st Prize Rs.100000/- 823286
2nd Prize Rs.7000/- 47270
3rd Prize Rs.3500/-
08226 09306 21028 25623 26805
37261 39120 58716 79352 86132
4th Prize Rs.200/-
0320 0808 0842 2543 4069 4740 6101
6545 8368 8420
5th Prize Rs.100/-
1490 2793 3533 3799 4390 5240 5651
6257 7231 7836
6th Prize Rs.50/-
0025 1966 3324 5156 6030 7064 8499
0237 2044 3454 5337 6161 7082 8517
0279 2171 3469 5366 6214 7182 8594
0586 2178 3474 5427 6251 7191 8728
0652 2406 3575 5465 6269 7360 9164
1023 2459 3834 5488 6281 7368 9258
1026 2522 3840 5492 6306 7487 9490
1077 2558 3955 5655 6338 7541 9674
1230 2590 4176 5745 6342 7840 9862
1318 2789 4605 5761 6401 7861 9898
1433 3016 4664 5796 6558 7909
1569 3024 4751 5810 6613 8040
1737 3030 4910 5822 6739 8055
1738 3080 5007 5977 6918 8260
1907 3100 5081 6018 7048 8454

**THANGAM VAIRAM CHARM FRIDAY**
DrawDate on:18/08/23

DAY - THANGAM SERIES Dr No:200
1st Prize Rs.100000/- 393339
2nd Prize Rs.7000/- 79192
3rd Prize Rs.3500/-
02758 05585 13230 30560 37466
40891 53708 71959 74099 98660
4th Prize Rs.200/-
2248 2725 2786 4644 4774 5432 6422
7264 8764 9667
5th Prize Rs.100/-
0393 2061 2829 3078 3215 3858 3875
4433 6572 7754
6th Prize Rs.50/-
0251 1970 3932 5500 7068 7769 8769
0375 2194 4006 5603 7104 7872 8835
0479 2348 4015 5680 7115 7904 8992
0496 2402 4082 5749 7174 7914 9044
0537 2759 4275 5801 7197 7959 9089
0719 2762 4340 5903 7216 8037 9219
0767 2799 4490 6227 7257 8083 9292
0834 2853 4645 6240 7260 8142 9355
1134 2858 4675 6360 7299 8235 9587
1211 3138 4685 6443 7358 8250 9994
1299 3227 5091 6520 7559 8308
1352 3417 5148 6754 7563 8465
1426 3592 5197 6804 7661 8649
1544 3631 5232 6905 7675 8686
1669 3842 5255 7026 7765 8712

DAY - VAIRAM SERIES Dr No:59
1st Prize Rs.50000/- 672973
2nd Prize Rs.7000/- 71639
3rd Prize Rs.3500/-
09170 18665 43277 44597 50394
61374 63122 67987 69892 82537
4th Prize Rs.200/-
2333 3693 4248 5457 5698 6987 7311
7862 8789 8909
5th Prize Rs.100/-
3255 4350 5541 5642 6053 6104 7518
8905 9054 9264
6th Prize Rs.50/-
0093 0993 2522 3904 5705 7286 8497
0194 1057 2595 3942 5926 7335 8872
0324 1309 2685 3949 5980 7338 8894
0510 1324 2716 4015 6196 7622 8993
0559 1344 2856 4021 6299 7674 9204
0570 1388 2924 4204 6334 7681 9226
0625 1464 2965 4326 6359 7750 9324
0683 1512 3458 4362 6484 7889 9394
0733 1553 3669 4579 6545 7950 9649
0769 1761 3731 4678 6570 8159 9738
0801 1811 3782 5094 6710 8226
0872 2109 3791 5153 6924 8261
0917 2362 3824 5234 7016 8399
0943 2454 3843 5558 7116 8402
0951 2497 3869 5580 7271 8421

**NALLANERAM MANI CHARM FRIDAY**
DrawDate on:18/08/23

DAY - NALLANERAM SERIES Dr No:200
1st Prize Rs.50000/- 612114
2nd Prize Rs.7000/- 39883
3rd Prize Rs.3500/-
22326 27287 42222 53920 57823
65347 88918 90243 91514 92829
4th Prize Rs.200/-
2163 3303 4161 5921 6802 7106 7253
7477 7895 8761
5th Prize Rs.100/-
0756 1001 1876 4911 5385 5692 5910
6607 8886 9140
6th Prize Rs.50/-
0134 1128 2616 4230 6206 7309 9169
0164 1211 2755 4288 6209 7335 9182
0197 1262 2775 4329 6333 7498 9193
0390 1339 2808 4355 6480 7683 9411
0463 1397 2823 4496 6526 7709 9439
0555 1433 2845 4656 6696 7773 9559
0561 1474 3057 4882 6703 7812 9564
0693 1482 3189 4980 6798 8013 9913
0707 1822 3485 5114 6963 8173 9927
0795 1850 3488 5392 6972 8316 9939
0816 2066 3586 5588 7020 8568
0878 2247 3628 5777 7082 8591
0971 2367 3806 5834 7193 8884
0999 2425 3813 5876 7240 8976
1074 2573 4021 6163 7259 9121

DAY - MANI SERIES Dr No:59
1st Prize Rs.50000/- 126403
2nd Prize Rs.7000/- 56352
3rd Prize Rs.3500/-
00588 04733 25117 27919 60640
60826 87332 92059 93741 93885
4th Prize Rs.200/-
0072 1012 1120 1174 1764 1794 3246
3738 4253 5176
5th Prize Rs.100/-
0364 1471 1781 3416 4017 6573 7776
7785 8428 9635
6th Prize Rs.50/-
0055 1704 3242 4596 5794 6727 8901
0370 1870 3659 4605 5945 6783 9443
0652 1886 3799 4719 5956 6800 9452
0787 1894 4012 4891 6054 6814 9523
1004 1941 4016 5002 6070 7011 9586
1161 2020 4233 5041 6193 7277 9603
1240 2293 4266 5277 6285 7378 9676
1303 2294 4269 5338 6355 7406 9729
1317 2303 4276 5400 6367 7504 9743
1333 2470 4293 5455 6410 7556 9785
1448 2571 4302 5485 6440 7637
1528 2681 4344 5539 6575 7857
1567 2727 4417 5554 6644 8186
1696 2739 4468 5657 6672 8468
1700 3008 4493 5718 6687 8474

**KUMARAN VISHNU STORM FRIDAY**
DrawDate on:18/08/23

DAY - KUMARAN SERIES Dr No:200
1st Prize Rs.50000/- 768913
2nd Prize Rs.7000/- 55326
3rd Prize Rs.3500/-
02139 02567 10300 41107 42200
55740 59794 89200 92416 92577
4th Prize Rs.200/-
1097 3608 4185 4595 4915 5380 5917
6086 8069 8082
5th Prize Rs.100/-
0800 2226 2326 2755 2760 5393 5701
5924 6847 8680
6th Prize Rs.50/-
0019 1575 3613 5246 6636 7776 9424
0074 1857 3616 5264 6680 7879 9500
0119 1990 3697 5309 6691 7975 9501
0347 2000 3716 5517 6772 8006 9527
0486 2052 3827 5899 6794 8157 9584
0514 2295 3907 6053 6801 8236 9589
0528 2639 4051 6098 6975 8472 9680
0673 2737 4275 6157 7005 8616 9798
0716 2827 4439 6164 7011 8623 9891
0748 2904 4467 6202 7364 8631 9963
0788 2944 4520 6211 7376 8683
0844 2955 4790 6336 7455 8952
1012 2965 4825 6477 7498 9076
1490 3009 5032 6582 7586 9356
1529 3324 5095 6594 7695 9406

DAY - VISHNU SERIES Dr No:200
1st Prize Rs.50000/- 748707
2nd Prize Rs.7000/- 64823
3rd Prize Rs.3500/-
07055 09674 22039 40503 63500
65944 71807 74124 75229 94233
4th Prize Rs.200/-
0426 1756 1958 2652 3957 4487 7051
8366 9521 9934
5th Prize Rs.100/-
1539 2710 4587 5015 6243 6403 7291
8557 8774 9301
6th Prize Rs.50/-
0431 2184 3689 4966 6095 7577 9153
0548 2255 4005 5151 6141 7666 9184
0628 2268 4065 5265 6201 7696 9189
0753 2352 4080 5325 6441 7728 9267
0764 2385 4114 5331 6719 7874 9279
0791 2830 4579 5333 6816 7894 9464
0884 2884 4622 5417 6871 7935 9474
0977 3005 4678 5475 6961 8253 9608
1136 3155 4732 5692 6966 8547 9680
1549 3170 4753 5725 7040 8819 9857
1778 3174 4785 5733 7126 8861
1896 3280 4795 5749 7144 8914
1988 3420 4825 5900 7234 8984
2009 3474 4850 5969 7465 9043
2092 3625 4933 5977 7557 9077

**SWARNALAXMI LION DIAMOND FRIDAY**
DrawDate on:18/08/23

SWARNALAXMI SERIES Dr No:200
1st Prize Rs.50000/- 638833
2nd Prize Rs.7000/- 62604
3rd Prize Rs.3500/-
16547 27536 38141 49214 51235
51909 62305 73624 84714 95337
4th Prize Rs.200/-
0036 0639 3263 3383 4771 5116 6701
7143 7739 9522
5th Prize Rs.100/-
0359 3834 4116 4182 5404 5746 6047
6123 7984 9953
6th Prize Rs.50/-
0037 1482 2705 4648 5869 7385 9143
0056 1484 2805 4728 5925 7803 9149
0115 1537 3037 4743 5928 7932 9172
0260 1548 3145 5020 6273 7936 9212
0364 1601 3602 5226 6337 7963 9268
0420 1838 3717 5273 6494 7964 9396
0477 1850 3805 5321 6528 8160 9647
0720 1852 3867 5348 6551 8209 9652
0840 1974 3903 5440 6606 8402 9859
0891 2004 4122 5474 6663 8416 9879
1013 2092 4361 5578 6742 8491
1185 2230 4419 5630 6841 8567
1252 2502 4449 5718 6989 8643
1287 2675 4567 5823 7136 8713
1379 2684 4588 5865 7238 8989

DAY - LION SERIES Dr No:59
1st Prize Rs.50000/- 315900
2nd Prize Rs.7000/- 72999
3rd Prize Rs.3500/-
15266 26881 37419 48660 59399
61318 61833 72154 83452 94875
4th Prize Rs.200/-
1925 4134 4932 5714 5837 6000 6537
8441 8574 9890
5th Prize Rs.100/-
0085 2375 4906 6533 7769 8207 9255
9741 9876 9902
6th Prize Rs.50/-
0161 1659 3122 4215 6089 7408 8990
0370 1681 3171 4493 6263 7443 9083
0586 1950 3188 4581 6313 7523 9239
0615 1990 3209 4671 6340 7982 9300
0626 2150 3311 4711 6376 7986 9340
0684 2228 3397 4897 6622 8039 9405
0772 2239 3575 4921 6725 8100 9592
0868 2307 3604 4955 6855 8219 9607
0971 2424 3692 5048 6943 8325 9780
0986 2461 3731 5172 7048 8479 9784
1035 2518 3859 5255 7074 8591
1370 2532 3957 5590 7152 8641
1498 2561 4032 5600 7167 8823
1527 2569 4109 5748 7279 8913
1609 3032 4126 5797 7367 8948



శుక్రవారం ఖమ్మంలో మీడియాతో మాట్లాడుతున్న కిషన్ రెడ్డి

# ఎన్నికల కోసమే కొత్త పథకాలు

## తెలంగాణకు కెసిఆర్ పీడ పోవాలి

## కాంగ్రెస్, బిఆర్ఎస్ డిఎన్ఎ ఒక్కటే

### మీడియాతో తెలంగాణ బిజెపి అధ్యక్షుడు కిషన్ రెడ్డి

**ప్రభాతవార్త ప్రతినిధి, ఖమ్మం:** ఎన్నికల కోసమే సిఎం కెసిఆర్ కొత్త పథకాలు ప్రకటిస్తున్నారని తెలంగాణ బిజెపి అధ్యక్షుడు, కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. కాంగ్రెస్, బీఆర్ఎస్ డీఎన్ఏ ఒక్కటేనని, రెండు పార్టీలు కలిసేది ఖాయమని వ్యాఖ్యలు చేశారు. ఈ నెల 27న కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఖమ్మం రానున్న నేపథ్యంలో కిషన్‌రెడ్డి శుక్రవారం ఖమ్మంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కల్వకుంట్ల కుంటుంబంపై విరుచుకుపడ్డారు. కేసీఆర్ కుటుంబ పాలన పోవాలని, తెలంగాణకు పట్టిన పీడ విరగడ కావాలని యావత్ తెలంగాణ సమాజం కోరుకుంటోందన్నారు. రైతు రుణ మాఫీ ఎన్నికల ముందు కేసీఆర్‌కు జ్ఞాపకం వచ్చిందా అని ఎద్దేవా చేశారు. తెలంగాణలో అన్ని వర్గాల ప్రజలను కేసీఆర్ మోసం చేశారన్నారు. డబుల్ బెడ్రూంల పేరుతో అన్ని వర్గాల ప్రజలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. తెలంగాణలో పేదలకు ఇండ్లు రావాలంటే కేసీఆర్ పాలన పోవాలన్నారు. వెన్నుపోట్లు, మోసాలు, అవినీతి అక్రమాలకు కేరాఫ్ కల్వకుంట్ల కుటుంబం అని ఆయన అన్నారు. ఖమ్మం జిల్లాకు అనేక హామీలు ఇచ్చారన్నారు. బయ్యారంలో స్టీల్ ఫ్యాక్టరీ ఎందుకు పెట్టలేదో సమాధానం చెప్పి ఎన్నికలకు వెళ్లాలన్నారు. మేమే పెడతామని ఉత్తర కుమార ప్రగల్భాలు పలికారని విమర్శించారు. మీరు పుట్టింది తెలంగాణ సమాజం కోసం కాదని, మీ కుటుంబం కోసమేనని అన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో వరదల వల్ల నష్టపోయిన రైతులకు పది పైసలు కూడా ఇవ్వలేదని తెలిపారు. ఎన్నికలు అయిన తరువాత గిరిజనులపై ఉక్కు పాదం మోపుతున్నారన్నారు. దళిత బందు బీఆర్ఎస్ బంధుగా మారిందని విమర్శించారు. ఎమ్మెల్యేలు దళిత బంధులో కమిషన్ తీసుకుంటున్నారన్నారు. గులాబీ నాయకులు మాఫియా మాదిరిగా దోపిడీ చేస్తున్నారని ఆయన ఆరోపించారు. పోలీసు అధికారులను తమ కనుసన్నల్లో పని చేసేవిధంగా చేసుకున్నారని విమర్శించారు. రాజకీయ ప్రత్యర్థుల మీద ఖమ్మం జిల్లాలో దాడులు చేశారన్నారు. అక్రమాలను ప్రశ్నించే వారిని మంత్రి అజయ్‌కుమార్ వేధింపులకు గురి చేస్తున్నారని తెలిపారు. కమ్యూనిస్టు పార్టీలో పుట్టిన వ్యక్తి ఎలా ఇంత సంపాదించారని ప్రశ్నించారు. ప్రజలను ఎక్కువ రోజులు మభ్యపెట్టలేరని, మిమ్మల్ని ప్రజలు కూకటి వేళ్లతో సహా పెకిలించి వేస్తారని వెల్లడించారు. రానున్న ఎన్నికల్లో నరేంద్ర మోడీకి తెలంగాణలో అవకాశం ఇవ్వాలని ఆయన కోరారు. అంతకు ముందు కిషన్‌రెడ్డికి ఖమ్మంలో ఆ పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు.

# లక్ష దాటిన మద్యం దరఖాస్తులు

>>అణగారిన కులాలకు కేటాయించారు. మిగిలిన 1864 దుకాణాలకు జనరల్ కేటగిరి కింద లైసెన్స్‌లు జారీ చేయనున్నారు. కలెక్టర్ నేతృత్వంలోని కమిటీ లాటరీ ద్వారా దుకాణాల లైసెన్స్‌లను కేటాయించనున్నారు. 2021-23 ఆబ్కారి సంవత్సరం టెండర్ కాలపరిమితి నవంబర్ నెలతో ముగియనున్నది. ఈ క్రమంలో మూడు నెలల ముందుగానే ప్రభుత్వం 2023-25 కాలపరిమితో ఈనెల 4నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నది. ఆశావాహులు పెద్ద ఎత్తున దరఖాస్తు చేసుకోవడానికి ఎక్సైజ్ కార్యాలయం ముందు బారులు తీరి శుక్రవారం రాత్రి పొద్దుపోయే వరకు ఉన్నారు.శుక్రవారం రాత్రి ఎనిమిది గంటల వరకు రాష్ట్రంలో 107016 దరఖాస్తులు రాగా సరూర్‌నగర్ ఎక్సైజ్ యూనిట్‌లో అత్యధికంగా 8883 దరఖాస్తులు వచ్చాయి. రెండవ స్థానంలో 8749 దరఖాస్తులు శంషాబాద్ ఎక్సైజ్ యూనిట్ నుంచి వచ్చినాయి. అత్యల్పంగా నిర్మల్ ఎక్సైజ్ యూనిట్ 657, ఆదిలాబాద్ 781, ఆసిఫాబాద్ 848 దరఖాస్తులు వచ్చాయి. అత్యధికంలో తృతీయ ర్యాంక్‌లో నల్లగొండ6134, నాల్గవ ర్యాంకు ఖమ్మం 5909 , ఐదువ ర్యాంకులో మేడ్చల్ 5210 దరఖాస్తులతో నిలిచింది. గురువారం ఒక్కరోజు వచ్చిన 69965 దరఖాస్తుల వల్ల ప్రభుత్వంకు 1399 కోట్ల రూపాయల ఆదాయం సమకూరింది. 2021లో వచ్చిన ఆదాయం రూ.1357 కంటే ఎక్కువ ఆదాయం గురువారం సాయంత్రం వరకే తెలంగాణ ప్రభుత్వం మూటగట్టుకొంది. చివరి రోజు అత్యధికంగా దరఖాస్తులు వస్తాయని అధికారులు భావించి ముందస్తుగా ఏర్పాట్లు చేసుకున్నా ఔత్సాహికులు వెల్లువెత్తడంతో అవి అరకొరగానే మారిపోయాయి. ఈనెల 20న డ్రా ద్వారా దుకాణాలు కేటాయించనున్నారు. ఈ ఎంపిక ప్రక్రియ ఆయా జిల్లా కలెక్టర్ల సమక్షంలో పూర్తి కానుంది. డిసెంబర్ 1నుంచి నూతన మద్యం విధానం అమలులోకి రానున్నది.

## వారం - వర్జ్యం

**19-8-2023 శనివారం**
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం, దక్షిణాయనం
నిజ శ్రావణ మాసం, శుక్ల పక్షం, కార్తె మఖ
తదియ రా.07-06; ఉత్తర రా.11-56
శేష వర్జ్యం ఉ.07-16
రా.కా.ఉ.9-00-10.30 వ
యమగండం మ.1-30 ల 3-00 వ
దుర్ముహూర్తం ఉ.6-00 ల 7-36 వ

## వార్తాఫలం

**మేషం:** వృత్తి వ్యాపారులకు బాగుంటుంది. ఉన్నతాధికారులను సందర్శిస్తారు.

**వృషభం:** స్వల్ప ధన నష్ట సూచనలున్నాయి. గురువులను సందర్శిస్తారు.

**మిథునం:** పనుల్లో ఆటంకాలుంటాయి. స్వల్ప ధన లాభ సూచనలున్నాయి.

**కర్కాటకం:** అనుకోని సంఘటనలు జరుగుతాయి. ఆకస్మిక ధన లాభం.

**సింహం:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆలోచనలు అస్థిరం.

**కన్య:** వృత్తి ఉద్యోగులకు బాగుంటుంది. రుణాలు తీర్చి ప్రశాంతత పొందుతారు.

**తుల:** అకారణంగా ఆందోళన చెందుతారు. సామాన్య ధన లాభాలుంటాయి.

**వృశ్చికం:** దూర ప్రాంత ప్రయాణ సూచనలున్నాయి. స్వల్ప ధన నష్టం.

**ధనుస్సు:** అన్ని వ్యవహారాల్లో విజయం సాధిస్తారు. ఆర్థిక క్రమశిక్షణ పాటించండి.

**మకరం:** ధన ప్రాప్తి. వ్యాపారులకు రుణాలు లభిస్తాయి. శుభ కార్య చర్చలు ఫలిస్తాయి.

**కుంభం:** చోర భయం పొంచి వుంది కనుక జాగ్రత్తలు పాటించండి.

**మీనం:** క్రయ-విక్రయాలు సామాన్యం. ఆరోగ్య సలహాలు, సూచనలు పాటించండి.

- పాలకుర్తి సంతోష్ శర్మ, విజయపురి కాలనీ, హైదరాబాద్

# విష్ణు మంచు డ్రీమ్ ప్రాజెక్టు 'కన్నప్ప'

మంచు విష్ణు తన డ్రీమ్ ప్రాజెక్టు కన్నప్ప చిత్రాన్ని శుక్రవారం పూజాకార్యక్రమాలతో ప్రారంభించారు. చాలా రోజులుగా ఈసినిమా కథ పై పనిచేస్తున్న విష్ణు, ఇవాళ కన్నప్ప చిత్రాన్ని శ్రీకాళహస్తిలో పూజలతో ప్రారంభివంచారు.. త్వరలో షూటింగ్ ప్రారంభిస్తారు. అత్యంత భారీ బడ్జెట్‌తో పాన్‌ఇండియా లెవల్‌లో ఈసినిమాను నిర్మించటానికి సన్నాహాలు చేస్తున్నారు. విష్ణు తండ్రి నిర్మాత, నటుడు మోహన్‌బాబు ఈసినిమాను అవా ఎంటర్‌టైన్‌మెంట్, 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ



పతాకంపై నిర్మిస్తున్నారు. ముఖేష్‌కుమార్ దర్శకత్వం వహిస్తున్నారు.. కృతిసనాన్ సోదరి నుపుర్ సనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.. అత్యంత భారీ బడ్జెట్‌తోఈచిత్రాన్ని నిర్మిస్తున్నారు. భక్తకన్నప్ప అతని భక్తి గొప్పతనాన్ని ఈ తరానికి కూడ తెలియజేస్తామని విష్ణు తెలిపారు. త్వరలో షూటింగ్ ప్రారంభం కానుంది.

# 'ఆదికేశవ' నవంబర్ 10న రిలీజ్

సితార ఎంటర్‌టైన్‌మెంట్స్, ఫార్చ్యూన్‌ఫోర్ సినిమాస్‌తో కలిసి ప్రేక్షకులు మెచ్చే చిత్రాలను అందిస్తోంది.. ఓ యాక్షన్ సినిమా కోసం పంజా వైష్ణవ్ తేజ్‌తో చేతులు కలిపారు.. యువ నటుడు వైష్ణవ్‌తేజ్ విభిన్న తరహా చిత్రాలతో తెలుగు చిత్రసీమలోతన స్థాయిని పెంచుకుంటూ పోతున్నారు.. ఇపుడు ఆదికేశవ అనే భారీ యాక్షన్ ఎంటర్‌టైనర్‌తో రాబోతున్నారు.. ఈచిత్రానికి శ్రీకాంత్ ఎస్‌రెడ్డి



రచన, దర్శకత్వం వహిస్తున్నారు.. ఈసినిమాతో మాస్ మూవీ ప్రియులను, యాక్షన్ ప్రియులను ఆకట్టుకోవాలని నూతన దర్శకుడు లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈచిత్రంలో శ్రీలీల హీరోయిన్‌గా నటిస్తోంది.. శ్రీలీల పుట్టినరోజు సందర్భంగా విడుదల చేసిన గ్లింప్స్‌లో ఆమె అందం, పాత్రలోని చిలిపితనం ఆకట్టుకున్నాయి. మలయాళ నటుడు జోజు జార్జ్, అపర్ణా దాస్ నటిస్తున్నారు. ఈచిత్రం విడుదల తేదీని ఆగస్టు 18 నుంచి నవంబర్ 10కి వాయిదా వేసినట్టు యూనిట్ ప్రకటించింది.

# ఆర్జీవీచే 'సగిలేటి కథ' నుంచి సాంగ్

నవదీప్ సిస్పేస్ సమర్పణలో, రవి మహాదాస్యం, విషిక లక్ష్మణ్ జంటగా నటిస్తున్న చిత్రం సగిలేటి కథ,.. రాయలసీమ పల్లెటూరి నేపథ్యంలో సాగే ఈచిత్రానికి రాజశేఖర్ సుద్మూన్ రచన, ఎడిటింగ్, సినిమాటోగ్రఫీ, దర్శకత్వం వహిస్తున్నారు. ప్రముఖ దర్శకుడు ఆర్జీవీ చేతులమీదుగా ఈచిత్రం నుంచి ఫస్ట్ లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు.. ఆర్జీవీ మాట్లాడుతూ, సగిలేటి కథ



సినిమాట్రైలర్ చూశాక నాకు చాలా ఎగ్జయిటింగ్‌గా అన్పించిందన్నారు. ఈచిత్రం మంచి విజయం సాధించాలని కోరుకుంటున్నానని అన్నారు. కార్యక్రమంలోప్రొడ్యూసర్స్ దేవీప్రసాద్ బలివాడ, దర్శకుడు రాజశేఖర్ సుద్మూన్, ప్రొడ్యూసర్స్ అశోక్, సిస్పేస్ ఫౌండర్ పవన్, హీరో రవి మహాదాస్యం, హీరోయిన్ విషికా లక్ష్మణ్ తదితరులు మాట్లాడారు.

# ఆదాశర్మ 'సి.డి' ఫస్ట్‌లుక్



హారర్ జానర్‌లోనూ వైవిధ్య సినిమాలైతే సూపర్ హిట్ సాధించాయి.. ఇపుడు అదే బాటలో సరికొత్తగా రాబోతోంది. సిడి క్రిమినల్ ఆర్ డెవిల్.. ఇప్పటి దాకా చూసిన హారర్ జానర్స్‌లో కెల్లా ఆడియెన్స్‌కు డిఫరెంట్ అనుభూతి కల్గించే స్టోరీతో ఈసినిమాను తెరకెక్కిస్తున్నారు.. ఆదా శర్మ ఈచిత్రంలో కీలకపాత్రలో నటిస్తున్నారు. కృష్ణ అన్నం దర్శకత్వం వహిస్తున్నారు.. ఎస్ఎస్‌సిఎం ప్రొడక్షన్ బ్యానర్‌పై తెరకెక్కుతుండగా, గిరిధర్ ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్‌గా వ్యవహరి స్తున్నారు. షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. తాజాగా ఫస్ట్‌లుక్ పోస్టర్‌ను రిలీజ్ చేశారు.



న్యూమూవీ లుక్: 'స్కంద' చిత్రంలో రామ్‌పోతినేని, శ్రీలీల


# 'గాండీవధారి అర్జున' సెన్సార్ కంప్లీట్



మెగా ప్రిన్స్ వరుణ్‌తేజ్ తాజాగా హీరోగా నటించిన యాక్షన్, ఎమోషనల్ థ్రిల్లర్ గాండీవధారి అర్జున. ప్రవీణ్ సత్తారు దర్శకత్వం వహిస్తున్నారు. రీసెంట్‌గా విడుదలైన టైటిల్ గూజ్ బంప్స్ తెప్పించే యాక్షన్ సన్నివేశాలను చూసి ప్రేక్షకులు ఆశ్చర్య పోయారు. సినిమాను ప్రపంచ వ్యాప్తంగా ఆగస్టు 25న గ్రాండ్ రిలీజ్ చేయటానికి సన్నాహాలు చేస్తు న్నారు. ఈచిత్రం ఇపుడు సెన్సార్ కార్యక్రమాలను పూర్తిచేసుకుంది. యుబైఏ సర్టిఫికెట్ అందుకుంది. వరుణ్‌తేజ్ సరసన సాక్షివైద్య హీరోయిన్‌గా నటిసోతనంది.. నాజర్, విమలారామన్ ఇతర కీలకపాత్రల్లో నటిస్తున్నారు. శ్రీ వెంకటేశ్వర సినీ చిత్రబ్యానర్‌పై బివిఎస్ఎన్ ప్రసాద్ ఈచిత్రాన్ని నిర్మించారు.. ఈచిత్రం ఆగస్టు 25న ప్రపంచ వ్యాప్తంగా భారీగా విడుదల కానుంది.

# నిఖిల్ 'స్వయంభు' ఘనంగా ప్రారంభం

ప్రముఖ హీరో నిఖిల్ తన మైల్‌స్టోన్ 20వ సినిమా కోసం దర్శకుడు భరత్ కృష్ణమాచారితో జతకట్టారు. స్వయంభు టైటిల్‌తో ఠాగూర్ మధు సమర్పణలో పిక్సెస్ స్టూడియోస్ పతాకంపై భువన్, శ్రీకర్ ఈచిత్రాన్ని నిర్మించనున్నారు. స్వయంభు టైటిల్ క్యూరియాసిటీని పెంచగా, పవిత్రమైన సెంగోల్‌న చూపించే టైటిల్ పోస్టర్ ప్రాజెక్టు గురించి మరింత తెలుసుకోవటానికి ఆసక్తి



కల్గించింది.. శ్రావణ శుక్రవారం సందర్భంగా మేకర్స్ గ్రాండ్‌గా లాంచింగ్ ఈవెంట్‌ను నిర్వహించారు. దిల్‌రాజు కెమెరా స్విచ్చాన్ చేశారు. అల్లు అరవింద్ క్లాప్ ఇచ్చారు. రామజోగయ్యశాస్త్రి తొలిసన్నివేశానికి దర్శకత్వం వహించారు. చదలవాడ శ్రీనివాస్‌రావు స్క్రిప్టును అందించారు. నిర్మాత అభిషేక్ అగర్వాల్, సితార నాగవంశీ, దామోదర్ ప్రసాద్ పాల్గొన్నారు. నిఖిల్ యోధుడిగా గుర్రపుస్వారీ చేస్తూ డ్రాగన్‌పై బాణం వేస్తున్నట్టు కన్పించారు. ఈచిత్రంలో సంయుక్త మీనన్ హీరోయిన్‌గా నటిస్తోంది.

# ఒక్కడే నెం1 పోస్టర్, టీజర్ రిలీజ్

క్లాసిక్ సినీ క్రియేషన్స్ పతాకంపై ప్రముఖ పారిశ్రామికవేత్త తల్లాడ వెంకన్న హీరోగా నటించిన చిత్రం ఒక్కడే1.. సునీత,, శృతిక, మధువని హీరోయిన్లుగా నటించారు. శ్రీపాద రామచంద్రరావు దర్శకత్వం వహించారు. తాజాగా హైదరాబాద్‌లో ప్రసాద్‌ల్యాబ్స్‌లో ఈచిత్రం పోస్టర్,



టీజర్ లాంచ్ ఈవెంట్‌ను ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా మాజీ ఐపిఎస్ అధికారి జేడీ లక్ష్మీనారాయణ, తెలంగాణ ఎమ్మెల్సీ బి.దయానంద్ పాల్గొన్నారు. జేడీ లక్ష్మీనారాయణ మాట్లాడూత, పాటలు వేటికవే బాగున్నాయని అన్నారు. తప్పకుండా ఈచిత్రం ప్రేక్షకులను ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉందన్నారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ బి.దయాకర్, హీరో వెంకన్న, తుమ్మలపల్లి రామసత్యనారాయణ, ప్రముఖ దర్శకుడు రేలంగి నరసింహారావు ప్రసంగించారు.

# 'ఖుషి' నుంచి మరోసాంగ్

విజయ్ దేవరకొండ, సమంత హీరోహీరోయిన్లుగా నటిస్తున్నసినిమా ఖుషి.. ఈచిత్రాన్ని మైత్రీ మూవీమేకర్స్ నవీన్ యెర్నేని, వై.రవిశంకర్ నిర్మించారు. మనసుకు హత్తుకునే ప్రేమకథతో లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్‌గా దర్శకుడు శివ నిర్వాణ రూపొందించారు.. ఈచిత్రం సెప్టెంబర్



1న రిలీజ్ అయ్యేందుకు రెడీ అవుతోంది.. తాజాగా ఈచిత్రం నుంచి లవ్ పెయిన్ తెలిపేలా ఉండే సాంగ్‌ను విడుదల చేశారు. సంగీతం, సాహిత్యం ఎంతో అందంగా కలిసిపోయిన ఈ పాట వినగానే మ్యూజిక్ లవర్స్‌ను ఫేవరేట్ సాంగ్‌గా మారిపోవటం ఖాయం అంటున్నారు.

# సుహాస్ 'కేబుల్‌రెడ్డి' స్టార్ట్



హీరో సుహాస్, అవుట్ అండ్ అవుట్ ఎంటర్‌టైనర్ కోసం నూతన దర్శకుడు శ్రీధర్‌రెడ్డితో చేతులు కలిపారు. ఫ్యాన్‌మేడ్ ఫిలిమ్స్ బ్యానర్‌పై బాలు వల్లు, ఫణి ఆచార్య నిర్మిస్తున్నారు. ఈచిత్రానికి కేబుల్‌రెడ్డి అనే ఆసక్తికరమైన టైటిల్ పెట్టారు.షాలిని కొండేపూడి హీరోయిన్‌గా నటిస్తోం ది. ఈచిత్రాన్ని శుక్రవారం పూజా కార్యక్రమాలతో ప్రారంభించారు. శ్రీధర్‌రెడ్డి కెమెరా స్విచ్చాన్ చేశారు. దర్శకుడు శైలేష్ కొలను క్లాప్ ఇచ్చారు. సుహాస్ మాట్లాడుతూ, దర్శకుడు శ్రీధర్ మంచి స్నేహితుడు అన్నారు. తనకి ఇదే తొలిచిత్రమనానరు. రెండు రోజుల్లో షూటింగ్ స్టార్ట్ అవుతుంద న్నారు. కార్యక్రమంలో శ్రీధర్‌రెడ్డి, షాలిని కొండేపూడి, బాలు వల్లు తదితరులు మాట్లాడారు.

# 'ఏందిరా ఈ పంచాయతీ' ఫస్ట్‌లుక్



డిఫరెంట్‌గా టైటిల్, ఇదే ఈతరం ప్రేక్షక లోకం మెచ్చే సినిమా స్టార్ హీరో హీరోయిన్స్ సంగతి పక్కన బెట్టి రియాలిటీకి దగ్గరంగా ఉండే ఈసినిమాలకే ఓటేస్తు న్నారు ఆడియెన్స్.. ఈ సినిమాను ప్రభాత్ క్రియేషన్స్ బ్యానర్‌పై ప్రదీప్ కుమార్ ఎం. నిర్మిస్తున్నారు. గంగాధర టి. దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. భరత్, విషికా లక్ష్మణ్‌లు ఈచిత్రంతో హీరో హీరోయిన్లుగా ఎంట్రీ ఇస్తున్నారు. రీసెంట్‌గా ఈచిత్రం నుంచి విడుదల చేసిన టైటిల్ లోగో ఆకట్టుకుంటోంది. పూర్తి పల్లెటూరి వాతావరణం నేపథ్యంలో రాబోతున్న ఈసినిమా ప్రేక్షకులకు ఒక మంచి ఫీల్ తెప్పిస్తుందని తెలుస్తోంది.

# పవర్‌ఫుల్ టైటిల్ 'ఓటు' పస్ట్‌లుక్

హ్రితిక్ శౌర్య హీరోగా ప్లిక్ నైన్ స్టూడియోస్ ప్రొడక్షన్ నెం1గా రవి దర్శకత్వం లో రూపొందు తున్న చిత్రానికి ఓటు అనే పవర్‌ఫుల్ టైటిల్ ఖరారు చేశారు.. ఫస్ట్‌లుక్ చాలా ఆసక్తికరం గా ఉంది.. పేపర్ కట్స్ బ్యాక్‌డ్రాప్‌లో హీరో హ్రితిక్ శౌర్య సీరియస్‌గా ఆలోచిస్తూ ఇంటెన్స్‌లుక్‌లో కన్పించారు. ఈచిత్రంతో హృతిక్ శౌర్య హీరోగా పరిచయం అవుతున్నారు. ఫస్ట్ లుక్‌లో ప్రామిసింగ్‌గా కన్పించారు. హీరోయిన్‌గా తన్వినేగి నటిస్తున్నారు. సినిమా షూటింగ్ పూర్తయింది.. ఇపుడు ప్రమోషన్స్‌ను స్టార్ట్‌చేస్తున్నారు. ఫస్ట్‌లుక్ సినిమాపై క్యూరియాసిటీని పెంచింది.



# బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒకే తాను ముక్కలు

## ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్న సర్కారు

## బిజెపిని ఆశీర్వదించండి : కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి

**ప్రభాతవార్త, సూర్యాపేట :** రాష్ట్రంలో ప్రస్తుత రాజకీయ పరిణామాలను గమనిస్తే బిఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక తాను ముక్కలేనని అర్థమవుతుందని, జరగబోయే ఎన్నికలకు ముందు లేదా తరువాత అయినా ఒకటయ్యే అవకాశం ఉందని కేంద్ర సాంస్కృతిక పర్యాటక, ఈశాన్య రాష్ట్రాల అభివృద్ధి శాఖ మంత్రి, బిజెపి రాష్ట్ర అధ్యక్షుడు గంగాపురం కిషన్‌రెడ్డి అన్నారు. హైద్రాబాద్ నుండి ఖమ్మం వెళ్తూ మార్గమధ్యంలో సూర్యాపేట సమీపంలో ఐలాపురం వద్ద శుక్రవారం బిజెపి శ్రేణులు మంత్రికి ఘనస్వాగతం పలికారు.
ఈ సందర్భ ంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్రంలో అధికార దుర్వినియోగం, అవినీతి రాజ్యమేలుతుందన్నారు. ఓటు బ్యాంకు రాజకీయాలకు ప్రభుత్వం పాల్పడుతుందనడానికి ప్రస్తుతం ప్రవేశపెట్టి అమలు చేస్తున్న కార్యక్రమాలే అందుకు నిదర్శనమన్నారు. అప్పుల ఊబిలోకి నెట్టిన రాష్ట్రాన్ని ప్రభుత్వం తాకట్టు పెట్టేందుకు కూడా వెనుకాడదన్నారు. ప్రజల గొ ంతులను నొక్కే చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందన్నారు. ప్రజలను మభ్యపెట్టడంలో, ప్రజాధనాన్ని దుర్వినియోగం చేయడంలో ప్రభుత ్వం ముందు వరుసలో ఉందన్నారు.
మూడు, నాలుగు నెలల ముందుగానే లిక్కర్ షాప్‌ల ఏర్పాటుకు టెండర్లను పిలిచి సొమ్ము చేసుకు ంటుందన్నారు. భూముల వేలం వేయడం, ధాన్యాన్ని అమ్ముకోవడం తదితర చర్యలకు ప్రభుత్వం పాల్పడుతుందన్నారు.
తెలంగాణ అమరుల ఆకాంక్షలు నెరవేరాలంటే ప్రజాస్వామిక ప్రభుత్వం అవసరమని, రానున్న ఎన్నికల్లో బిజెపిని ఆశీర ్వదించి అధికారం కట్టబెట్టాలన్నారు. లేని పక్షంలో రాష్ట్రం మరింత అప్పుల ఊబిలోకి నెట్టివేయబడడం ఖాయమన్నారు. ప్రభుత్వ పాలన పట్ల ప్రజలు విశ్వాసం కోల్పోయారని, ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రాన్ని అభివృద్ ధి పథంలో నడిపించాలంటే బిజెపికి అధికారం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు కడియం రామచంద్రయ్య, బిజెవైఎం రాష్ట్ర నాయకులు సంకినేని వరుణ్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# మహిళపై పోలీసుల దాడి ఘటన.. గవర్నర్ ఆగ్రహం

## 48 గంటల్లో నివేదిక ఇవ్వాలని

## సిఎస్, డిజిపి, సిపిలకు ఆదేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 18:** స్వాతంత్ర్య దినోత్సవం నాడు అర్థరాత్రి వేళ ఓ మహిళపై ఇద్దరు పోలీసులు దాష్టీకానికి దిగారు. రాత్రి 11 గంటల తర్వాత పోలీస్‌స్టేషన్‌కు ఆమెను తీసుకొచ్చి లాఠీలతో దారుణంగా కొట్టారు. ఎల్బీనగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగిన ఈ ఘటనపై గవర్నర్ తమిళిసై సౌందరరాజన్ తీవ్రంగా స్పందించారు. పోలీసుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఘటనపై వెంటనే నివేదిక ఇవ్వాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి (సిఎస్), డీజీపి, రాచకొండ సీపీలను ఆదేశించారు. 48 గంటల్లో నివేదిక ఇవ్వాలని కోరారు. బాధిత మహిళకు అండగా ఉండాలని రెడ్‌క్రాస్ సొసైటీకి గవర్నర్ సూచించారు. ఆగస్టు 15 రాత్రి 11 గంటల సమయంలో పెట్రోలింగ్ విధులు నిర్వహిస్తుండగా... ఎల్బీనగర్ చౌరస్తాలో పోలీసులకు ముగ్గురు మహిళలు కనిపించారు. స్థానికంగా ఇబ్బంది కలిగిస్తున్నారంటూ స్టేషన్‌కు తీసుకొచ్చారు. సెక్షన్ 290 కింద కేసు నమోదు చేశారు. వారిలో మీర్‌పేటకు చెందిన మహిళ... తమను ఎందుకు తీసుకొచ్చారని గట్టిగా ప్రశ్నించారు. విధుల్లో ఉన్న కానిస్టేబుళ్లు శివశంకర్, సుమలత ఆమెపై లాఠీతో విరుచుకుపడ్డారు. రాత్రంతా స్టేషన్‌లో ఉంచి, ఉదయం ఇంటికి పంపించారు. ఈ వ్యవహారంలో రాత్రి విధుల్లో ఉన్న ఎస్సై పాత్రపైనా ఆరోపణలు వెల్లువెత్తాయి. దాడికి పాల్పడ్డ హెడ్ కానిస్టేబుల్ శివశంకర్, మహిళా కానిస్టేబుల్ సుమలతను సస్పెండ్ చేస్తున్నట్లు రాచకొండ పోలీస్ కమిషనర్ డిఎస్ చౌహాన్ ఉత్తర్వులు జారీ చేశారు.

**గాయపడిన మహిళను పరామర్శించిన కాంగ్రెస్ నేతలు**

స్వాతంత్రం దినోత్సవం రోజున మహిళపై పోలీసులు థర్డ్ డిగ్రీ ప్రయోగించడంతో తీవ్రంగా గాయపడి చిక్సిపొందతున్న మహిళను శుక్రవారం కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. టిపిసిసి ప్రచార కమిటీ సభ్యులు మధుయాష్కి , తెలంగాణ రాష్ట్ర ఆదివాసి చైర్మన్ డాక్టర్ బెల్లయ్యనాయక్ , రామ్‌రెడ్డి బాధితురాలు కలిసి ఓదార్చినారు.

## స్టీల్‌బ్రిడ్జి ప్రారంభం సందర్భంగా

# ఇందిరాపార్క్‌వద్ద ట్రాఫిక్ ఆంక్షలు

**హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త:** ఇందిరా పార్క్ నుంచి ఆర్టీసీ చౌరస్తా మీదుగా విఎస్‌టి వరకు నిర్మించిన స్టీల్ బ్రిడ్జిని ఐటి, పురపాలక శాఖ మంత్రి కెటిఆర్ శని వారం ఉదయం పది గంటల సమయంలో ప్రారంభించనున్నారు. ఈ సందర్బంగా ఉదయం తొమ్మిది గంటల నుంచి 12 గంటల వరకు తెలుగుతల్లి ఫ్లై ఓవర్ నుంచి కట్టమైసమ్మ మీదుగా ఇందిరా పార్క్ వైపు వచ్చే వాహనాలను అనుమతించరు. ఇదే సమయంలో ఆర్టీసీ చౌరస్తా నుంచి కట్టమైసమ్మ వైపు వచ్చే వాహనాలను ఇందిరా పార్క్ నుంచి బండ మైసమ్మ వైపు మళ్లిస్తారు. ఈ మేరకు సిటీ ట్రాఫిక్ చీఫ్ గొట్టె సుధీర్‌బాబు శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు.

# ఎల్‌బి స్టేడియంలో మైనారిటీలకు రూ. లక్ష ఆర్థిక సహాయం

## లబ్ధిదారులకు పోలీసుల సూచనలు

**హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త:** ముస్లిం మైనారిటీలకు ఆర్థిక సహాయం అందించేందుకు ఉద్దేశించిన కార్యక్రమం శనివారం నాడు ఎల్‌బి స్టేడియంలో జరగనుంది. ఉదయం 11 గంటల తరువాత ఈ కార్యక్రమం జరగనుండడంతో ఇందుకు సంబంధించి స్టేడియం వద్ద సెంట్రల్ జోన్ పోలీసులు భారీ ఏర్పాట్లు చేశారు. మొత్తం 3508 మంది లబ్దిదారులకు తలా లక్ష రూపాయల చెక్కును సర్కారు అందజేయనుంది, మంత్రులతో పాటు ఎంఎల్ఎలు, ఎంఎల్‌సిలు హాజరుకానున్న ఈ కార్యక్రమానికి లబ్దిదారులంతా ఉదయం పది గంటలకు ఎల్‌బి స్టేడియం వద్దకు చేరుకోవాలని సెంట్రల్ జోన్ డిసిపి వెంకటేశ్వర్లు కోరారు. లబ్దిదారులంతా తమ ఆధార్ కార్డులతో పాటు ఆర్థిక సహాయానికి సంబంధించి సర్కారు ఇచ్చిన ఉత్తర్వులను తేవాలని ఆయన కోరారు.

# బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం

## 16 జిల్లాల్లో భారీ వర్షాల అలర్ట్

**హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త:** వాయువ్య బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడింది. ఈ అల్పపీడనం పశ్చిమ వాయువ్య దిశగా కదులుతోందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది. ఇది రాగల మూడు రోజుల్లో ఉత్తర ఒరిస్స, ఉత్తర చత్తీస్‌గఢ్ మీదుగా వెళ్లే అవకాశం ఉన్నట్లు అంచనా వేస్తోంది. ఈ అల్పపీడన ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా భారీగా వర్షాలు కురవనున్నాయని వాతావరణ కేంద్రం డైరక్టర్ డాక్టర్ నాగరత్న శుక్రవారం తెలిపారు. ఈ నేపథ్యంలో రాష్ట్రంలోని 16 జిల్లాలకు ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. రాష్ట్రంలోని ఆదిలాబాద్, ఆసిఫాబాద్, వరంగల్, హన్మకొండ, కామారెడ్డి, మహబూబాబాద్, ములుగు, భూపాలపల్లి, పెద్దపల్లి, కరీంనగర్, సిరిసిల్లా, జగిత్యాల, నిజామాబాద్, నిర్మల్ జిల్లాల్లో భారీ వర్షాలు కురిసే వీలుందని వివరించారు. ఈ ప్రాంతాల వారు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. వాతావరణ శాఖ భారీ వర్షాల హెచ్చరికల నేపథ్యంలో ఆయా జిల్లాల కలెక్టర్‌లు అప్రమత్తంగా ఉండాలని ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారి సూచించారు. కంట్రోల్ రూంలు తెరిచి కలెక్టర్‌లు మానిటర్ చేయాలంటూ ఆదేశాలు ఇచ్చారు




# ఎపిపిఎస్‌సిలో సత్తా చాటిన నారాయణ ఐఎఎస్ అకాడమీ

## ఎపి ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్-1 పరీక్షల్లో

## డిప్యూటీ కలెక్టర్లుగా ముగ్గురు నారాయణ విద్యార్థులు

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** ఏపీపీఎస్‌సీ అధ్వర్యంలో నిర్వహించిన గ్రూప్-1 పరీక్షల్లో నారాయణ విద్యార్థులు విజయఢంకా మోగించారు. శుక్రవారం ప్రకటించిన ఏపీపీఎస్‌సీ-2023 గ్రూప్-1 ఫలితాల్లో నారాయణ ఇంటిగ్రేటెడ్ ఐఏఎస్ అకాడమీ విద్యార్థులు కీలకమైన ప్రిలిమ్స్, మెయిన్స్, ఇంటర్వ్యూ వంటి మూడు దశలను దాటి ముగ్గురు విద్యార్థులు డిప్యూటీ కలెక్టర్లుగా ఉద్యోగాలను సాధించారు. మొత్తం 13 మంది డిప్యూటీ కలెక్టర్స్‌గా ఎంపిక కాగా వారిలో ముగ్గురు నారాయణ విద్యార్థులే కావటం గర్వకారణమని నారాయణ విద్యా సంస్థల మేనేజింగ్ డైరక్టర్స్ డాక్టర్ పి సింధూర నారాయణ, పి శరణి నారాయణ తెలిపారు. ఎం భానుప్రకాష్‌రెడ్డి, కె సాయి ప్రత్యూష, పి సువర్ణరెడ్డి డిప్యూటీ కలెక్టర్లుగా, వసంత పల్లవి మెడికల్ అడ్మిన్‌గా నియమితులయ్యారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నారాయణ విద్యార్థులు డిప్యూటీ కలెక్టర్లుగా సెలక్ట్ అవడం నిజంగా అభినందనీయమన్నారు. పట్టుదల, నిరంతర కృషి ఉంటే సాధించలేనిది ఏదీ లేదని నారాయణ విద్యార్థులు నిరూపించారని పేర్కొన్నారు. 21 సంవత్సరాలకే ఐఏఎస్ కలను నెరవేర్చేందుకు నారాయణ ఇంటిగ్రేటెడ్ ఐఏఎస్ అకాడమీని తీర్చిదిద్దినట్టు తెలిపారు. గత 11 సంవత్సరాలుగా వేలాది మందిని ప్రభుత్వ ఉన్నతోద్యోగులుగా తీర్చిదిద్దిన ఘనత నారాయణకు ఉందన్నారు. అందుకు సాక్ష్యమే నేడు సాధించిన విజయాలుగా అభవర్ణించారు. ఇదేవిధంగా ఐఏఎస్ అకాడమీలో విద్యార్థులను తమ లక్ష్యాలవైపు నడిపిస్తున్నట్టు తెలిపారు. ఈ సందర్భంగా సివిల్స్ అకాడమీలో శిక్షణ తీసుకుని నేడు విజేతలుగా నిలిచిన విద్యార్థులను పుష్పగుచ్ఛాలతో అభినందించారు. అలాగే ఈ కార్యక్రమంలో నారాయణ ఐఏఎస్ అకాడమీ డీఎన్ ఎన్ రామలింగారెడ్డి, ఏ మనోజ్‌కుమార్, ప్రిన్సిపాల్స్, లెక్చరర్స్, నాన్ టీచింగ్ స్టాఫ్ పాల్గొన్నారు.

# గజ్వేల్ పర్యటనకు వెళ్లకుండా వైఎస్ షర్మిల గృహ నిర్బంధం

## పోలీసులకు హారతిచ్చి స్వాగతించిన షర్మిల

## ఉదయం నుంచి సాయంత్రం వరకు నిరసన

**హైదరాబాద్, ఆగస్టు 18 ప్రభాతవార్త:** సిద్దిపేట జిల్లా గజ్వేల్ నియోజకవర్గంలో పర్యటించేందుకు వెళ్లాలనుకున్న వై ఎస్సార్‌టిపి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలను పోలీసులు గృహ నిర్భందం చేశారు.



దళితబంధులో అక్రమాలు జరిగాయంటూ ఇటీవల గజ్వేల్‌లోని జగదేవ్‌పూర్ మండలం తిగుళ్ల గ్రామస్థులు ఆందోళనలు చేపట్టారు. వారికి మద్దతుగా అక్కడ పర్యటించాలని షర్మిల నిర్ణయించారు. అందులో భాగంగానే శుక్రవారం ఉదయం లోటస్ పాండ్ నుంచి బయలు దేరేందుకు సిద్ధమయ్యారు. గజ్వేల్‌లో పర్యటించేందుకు అనుమతి లేదని ఆమెను పోలీసులు గృహ నిర్భందం చేశారు. గజ్వేల్‌కు వెళ్లి తీరుతానంటూ పోలీసులతో వాగ్వాదానికి దిగింది, అనుమతి లేదని పోలీసులు తేల్చి చెప్పారు. పోలీసులు గృహ నిర్భందంపై చేయడంపై షర్మిల వినూత్నంగా నిరసన తెలిపారు. గజ్వేల్ పర్యటనకు వెళ్లకుండా అడ్డుకున్న పోలీసులకు హారతి ఇచ్చి నిరసన తెలిపారు. డ్యూటీ సరిగా చేయండి సార్ అంటూ వ్యాఖ్యానించారు. గజ్వేల్‌లో నిరసన తెలుపుతున్న బిఆర్ఎస్ నేతలను ఎందుకు నిరసన చేయడంలేదని ప్రశ్నించారు. పోలీసులు సిఎం కెసిఆర్‌కు తొత్తుల్లా పనిచేయడం మానుకోవాలన్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిని వదిలిపెట్టి మమ్మల్ని పట్టుకుంటున్నారని మండిపడ్డారు. దేనికోసం అనుమతి తీసుకోవాలంటూ ప్రశ్నించారు. ప్రజలకు సేవ చేయడానికి రాజకీయాల్లో వచ్చామని ప్రజలను కలవడానికి అనుమతి తీసుకోవాలంటూ ప్రశ్నించారు. కెసిఆర్ నన్ను చూసి భయపడుతున్నారన్నారు. మీ సొంత నియోజకవర్గంలోనే దళితబంధు ఇంత దరిద్రంగా అమలవుతుంటే తెలంగాణలోని ఇతర నియోజకవర్గాల పరిస్థితి ఏమిటని ప్రశ్నించారు. ఇది తుగ్లక్ పాలన అంటూ మండిపడ్డారు. సిఎం కెసిఆర్ దిగి రావాలని, గజ్వేల్‌కు వెళ్లాలన్నారు. అక్కడ దళిత బంధు సరిగా అమలు అయ్యేలా చూడాలన్నారు. ఇది ఓ పాలనేనా అన్నారు. ఒక్క పథకం అయినా సక్రమంగా అమలు చేయడం లేదన్నారు. దళితబంధు పథకంలో అవినీతి జరుగుతుందని ముఖ్యమంత్రి వద్ద ఇంటలిజెన్స్ నివేదిక ఉందని, ఎమ్మెల్యేలను కూర్చోబెట్టుకుని మీరు అవినీతి చేస్తూన్నారని అంటే ముఖ్యమంత్రికి అవినీతి తెలిసినట్టే కదా అలాంటప్పుడు వారిపై చర్యలు ఏవి అంటూ ప్రశ్నించారు. ప్రజల తరుపున దళితబంధు వెంటనే అమలు చేయాలని, కెసిఆర్ ఇచ్చిన మాట ప్రకారం ప్రతి ఒక్కరికి దళితబంధు అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు పోలీసుల వైఖరిపై మండిపడుతూ నిరసన తెలిపారు. సాయంత్రం ఆమె నిరసన విరమించారు.

# బహుజనులపై అణచివేతను కూకటివేళ్లతో పెకిలిస్తాం

## సాంస్కృతిక, పర్యాటక, ఆబ్కారీ శాఖ మంత్రి శ్రీనివాస్‌గౌడ్

## వైభవంగా పాపన్నగౌడ్ 373వ జయంతి వేడుకలు

**హైదరాబాద్ (రవీంద్రభారతి), ఆగస్టు 18, ప్రభాతవార్త :** నేడు పేద బడుగు బలహీన బహుజనవర్గాల ప్రజలు ఎన్నో కష్టనష్టాలకోర్చి విద్యనభ్యసించి ఉన్నతస్థాయిల్లోకి ఎదగడాన్ని ఓర్వలేక ద్వేషంతో కొందరు నాయకులు వృత్తికులాలపై వివక్షకు పాల్పడుతూ వారిపై లేనిపోని నిందలు మోపుతూ అణచివేసేందుకు కుట్రలు కుతంత్రాలు పన్నుతున్నారని వారి ఆగడాలు సాగనివ్వమని, కూకటివేళ్లతో పెకిలించివేస్తామని తెలంగాణ రాష్ట్ర పర్యాటక, సాంస్కృతి, ఆబ్కారీశాఖల మంత్రి డా. వి.శ్రీనివాస్‌గౌడ్ హెచ్చరించారు. ఆనాడు ఇలాంటి దుర్మార్గులపై పోరాడి దళిత బహుజన ఆయావర్గాలకు కాపాడిన సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ ధైర్యసాహసాలను, వీరోచిత చరిత్రను తిరగరాస్తూ అలాంటి నాయకులు ఎక్కడ నుండి పోటీచేసి చిత్తుగా ఓడించి గుణపాఠం చెప్పాలని, భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు.
తెలంగాణ రాష్ట్ర వెనుకబడిన తరగతుల సంక్షేమశాఖ హైదరాబాద్ ఆధ్వర్యంలో రవీంద్రభారతి ప్రధాన మందిరంలో శుక్రవారం ఉదయం భారతమాత ముద్దుబిడ్డ, తొలితెలుగు బహుజన చక్రవర్తి శ్రీశ్రీశ్రీ సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్ మహరాజ్ 373వ జయంతి వేడుకలు వైభవోపేతంగా జరిగాయి. తెలంగాణ గీత కార్పొరేషన్ చైర్మన్ పల్లె రవికుమార్‌గౌడ్ సభాధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా డా. వి.శ్రీనివాస్‌గౌడ్, విశిష్ట అతిథులుగా తెలంగాణ శాసనమండలి డిప్యూటీ చైర్మన్ బండప్రకాష్ ముదిరాజ్, తెలంగాణ బిసి కమిషన్ చైర్మన్ డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, ప్రభుత్వ ముఖ్యకార్యదర్శి, బిసి సంక్షేమశాఖ కమిషనర్ బుర్ర వెంకటేశం, స్పోర్ట్స్ అథారిటీ చైర్మన్ డా. ఇ.ఆంజనేయగౌడ్, డా. వట్టికూటి రామారావు, రాజేశంగౌడ్ తదితరులు పాల్గొని శ్రీ సర్దార్ సర్వాయిపాపన్నగౌడ్ చిత్రపటానికి పూలమాలవేసి ఘననివాళులర్పించి ప్రసంగించారు. మంత్రి వి.శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ




సభలో ప్రసంగిస్తున్న శ్రీనివాస్‌గౌడ్, బండ ప్రకాష్, వకుళాభరణం కృష్ణమోహన్‌రావు, బుర్రావెంకటేశం, పల్లె రవికుమార్‌గౌడ్ తదితరులు

తెలంగాణ రాష్ట్రప్రభుత్వపరంగా సర్వాయిపాపన్నగౌడ్ జయంతిని నిర్వహించుకోవడం రెండవసారని, గత ప్రభుత్వాలు దళిత పేదప్రజల, బహుజనవర్గాల కోసం పోరాడిన నాయకులను విస్మరించడమే కాకుండా అణచివేశారని, తెలంగాణ రాష్ట్రమేర్పడిన తర్వాత రాష్ట్ర ప్రముఖులందరి జయంతి, వర్ధంతులను ప్రభుత్వపరంగా జరుపుకొంటున్నామని వారు భౌతికంగా లేకపోయినా సజీవంగా చరిత్ర నిలిచే ఉంటాయని, తమ ప్రభుత్వం వారి సిద్ధాంతాలు, ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తుందన్నారు.
బండప్రకాష్ మాట్లాడుతూ విశ్వవిద్యాలయాల్లో విద్యావంతులు బహుజన నాయకులపై పరిశోధనలు జరిపి వారి చరిత్రలను రాబోవుతరాలకు అందించాలని కోరారు. పల్లె రవికుమార్‌గౌడ్ అధ్యక్షోపన్యాసంలో మొగలుల వలస పాలనకు వ్యతిరేకంగా పోరాటంచేసి తరిమికొట్టిన చత్రపతి శివాజీ, సర్దార్ సర్వాయి పాపన్నగౌడ్‌లు సమకాలీనులైనా శివాజీకి వచ్చినంత పేరుప్రఖ్యాతులు 21 కోటలను కట్టించి దళిత బహుజనులను అన్నివిధాలా కాపాడిన చక్రవర్తి పాపన్న మహరాజ్ చరిత్ర వెలుగులోకి రాకపోవడం దురదృష్ణకరం దుశ్చర్యని ఆవేదన వ్యక్తపరిచారు. అనంతరం డా. వకుళాభరణం కృష్ణమోహన్‌రావు తదితరులు ప్రసంగించారు.

# యువత అండగా ఉంటే కెసిఆర్‌ను ఓడించొచ్చు

## మధ్యప్రదేశ్ బిజెపి ఇన్‌చార్జి మురళీధర్‌రావు

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, ఆగస్టు 18:** తెలంగాణలో బిజెపి అధ్యక్షుడి మార్పు కారణంగా పార్టీకి నష్టం వచ్చిందంటూ ఆనడం సరైంది కాదని మధ్యప్రదేశ్ బిజెపి ఇన్‌చార్జ్ మురళీధర్‌రావు పేర్కొన్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా జాతీయ నాయకత్వం.. అధ్యక్షుడి మార్పునకు మొగ్గ చూపిందని ఎందుకు మార్చారు అనేది పాఈర్ట పెద్దలకు బాగా తెలుసునన్నారు. బండి సంజయ్‌కి పార్టీలో నేతలందరినీ కలుపుకు పోవడం ఇబ్బందికరమని భావించి అధినాయకత్వం తప్పించింది కావొచ్చన్నారు. ఎన్నికలకు తక్కువ సమయం ఉన్న నేపథ్యంలో కొందరు పెద్ద నాయకులు వస్తారని, వారిని కలుపుకుపోవడంపై ఇబ్బందులు వస్తాయని భావించి తప్పించారని అభిప్రాయం వ్యక్తం చేశారు. సీనియర్, జూనియర్ అనే బేధభావాలు రావొచ్చనే ఉద్దేశంతో అలా చేసి ఉండొచ్చన్నారు. హైదరాబాద్‌కు వచ్చిన మురళీధర్‌రావు... మీడియా ప్రతినిధులతో చిట్‌చాట్ చేశారు. కెసిఆర్‌ను వేల్ఫేర్ విషయంలో కొట్టలేమని అలా అని ప్రతిసారి వెల్ఫేర్ పేరుతో కూడా వవార గెలవలేరన్నారు. ప్రజా సమస్యలను క్షేత్ర స్థాయిలో విస్తృతంగా ప్రచారం చేయాలని... లేదంటే ఓడించలేమని పేర్కొన్నారు. తెలంగాణ జనాభాలో యూత్ 65శాతం మంది ఉన్నారన్నారు. రాష్ట్రంలో ఇవాళ నిరుద్యోగ సమస్య తీవ్రంగా వెంటాగుతోందని, యువతకు అండగా ఉంటే కెసిఆర్‌ను ఓడించొచ్చన్నారు. ప్రజాధనంను కొల్లగొట్టి అవినీతి చేసినోళ్లు అంతా జైలుకు పోవాల్సిందేనని... అందుకే జైళ్లు కడుతున్నామని పరోక్షంగా కవితను ఉద్దేశించి అన్నారు. మధ్యప్రదేశ్‌లో జరగబోయే ఎన్నికల్లో బిజెపి, కాంగ్రెస్‌ల మధ్యే ప్రధాన పోటీ నెలకొందని.. ఇవి తప్ప మరో పార్టీ రేసులో లేదని మురళీధర్‌రావు అన్నారు. కాంగ్రెస్ అసంతృప్తి నేతలు బిజెపిలో... కమలం అసంతృప్తి నేతలు కాంగ్రెస్‌లో చేరుతారే తప్ప మధ్యప్రదేశ్‌లో మరో ప్రత్యామ్నాయం లేదన్నారు. ఎన్నికల్లో చత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్‌కు వ్యత్యాసం ఎక్కువగా ఉందని... మధ్యప్రదేశ్ ఎన్నికల్లో గట్టి పోటీ ఉండదన్నారు.

# కాస్ట్లీ పార్టీలు కాంగ్రెస్, బిఆర్ఎస్

## కెసిఆర్ రైతు ద్రోహిగా చరిత్రలో నిలిచిపోతారు

## బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపి బండి సంజయ్

## సర్దార్ సర్వాయి పాపన్నకు ఘననివాళి

**కరీంనగర్, ప్రభాతవార్త:** బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు అత్యంత ఖరీదైన పార్టీలని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ ఎద్దేవా చేశారు. గడువు ముగియక ముందే మద్యం దరఖాస్తు పేరుతో కేసీఆర్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు దోచుకుంటుంటే ఎమ్మెల్యే టికెట్‌కు దరఖాస్తు చేసుకునే నేతల నుండి కాంగ్రెస్ పార్టీ డబ్బులు వసూలు చేస్తున్నాయని మండిపడ్డారు. ప్రజలకు సమాజానికి మంచి చేయాలనుకునే పేద, మధ్యతరగతి నాయకులు ఎన్నికల్లో పోటీ చేసే పరిస్థితి లేకుండా ఈ రెండు పార్టీలు చేస్తున్నాయని మండిపడ్డారు. సర్దార్ సర్వాయి పాపన్న జయంతిని పురస్కరించుకుని బండి సంజయ్‌కుమార్ శుక్రవారం కరీంనగర్‌లోని అలుగునూరు బ్రిడ్జి వద్ద ఉన్న పాపన్న విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు.
అనంతరం ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు రెండు కాస్ట్లీ పార్టీలే అని, దరఖాస్తుల పేరుతో ఆదాయం దండుకునే పార్టీలేనని, గడువు ముగియకపోయినా మద్యం దరఖాస్తుల పేరుతో కేసీఆర్ చేసుకునే వాళ్ల ఒక్కో దరఖాస్తుకు రూ. 50వేల ఫీజు వసూలు చెల్లించాలంటూ కాం గ్రెస్ పార్టీ డబ్బులు దండుకునే విషయంలో కేసీఆర్‌తో



పోటీ పడుతు ఒదన్నారు. సమా జానికి సేవ చేయాల నుకునే పేదలు, మధ్య తరగతి వాళ్లు ఎన్నికల్లో పోటీ చేయడానికి వీల్లేకుండా కాంగ్రెస్ చేస్తుందని, అయినా డిపాజిట్లు రాని కాంగ్రెస్ పార్టీ టిక్కెట్ కోసం దరఖాస్తు చేసుకునేదెవరు అన్నారు.

**పలు అభివృద్ధి పనులకు శ్రీకారం**

**కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం గత నాలుగేళ్లలో రూ.7వేల కోట్లకుపైగా నిధులు ఖర్చు చేసినట్లు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్‌కుమార్ తెలిపారు. జాతీయ రహదారుల నిర్మాణం కోసం ఏకంగా రూ.4వేల 624 కోట్ల 84 లక్షల నిధులు తీసుకొచ్చినట్లు వెల్లడించారు.

# విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో అగ్నిప్రమాదం.. రూ.15 లక్షల ఆస్తినష్టం

**మిర్యాలగూడ క్రైం, ఆగస్టు 18, ప్రభాతవార్త :** పట్టణంలోని పాత బస్టాండ్ సమీంలోని మార్కెట్ వద్ద గురువారం రాత్రి విద్యుత్‌షార్ట్ సర్క్యూట్‌తో మంటలు చెలరేగి చూస్తుండగానే నిల్వ చేసిన సరుకు మొత్తం అగ్గిపాలు అయింది. బాధితుడు మోసిన్ తెలిపిన వివరాల ప్రకారం రాత్రి సమయంలో విద్యుత్ స్తంభంపై మంటలు చెలరేగి విద్యుత్ సరఫరా నిలిచిపోయిందని, గోడౌన్ వెనుక భాగంలో మంటలు కనిపించడంతో తాము పరుగున వెళ్లి ఆర్పేందుకు ప్రయత్నించే లోపే ఒక్కసారిగా మంటలు ఉధృతంగా చెలరేగడంతో బయటకు పరుగెత్తుకువచ్చానని.. చూస్తుండగానే అగ్నికీలలు గోడమంతా ఆక్రమించి సంభవించిన అగ్నిప్రమాదంలో సుమారు 15లక్షల ఆస్తినష్టం జరిగిందని తెలిపారు. సమాచారం అందుకున్న అగ్నిమాపక సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకొని మూడుగంటలు ప్రయత్నిస్తున్నప్పటికీ మంటలు ఇంకా అదుపులోకి రాలేదన్నారు.

# రేపు గద్దర్ సంస్మరణ సభ

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త:** ప్రజా గాయకుడు, రచయిత గద్దర్ సంస్మరణ సభను రేపు(ఆదివారం) నిర్వహించనున్నారు. ఉదయం 10 గంటలకు సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో వామపక్షాల అధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు సీపీఐ తెలంగాణ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు, సీపీఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని వీరభద్రం తెలిపారు. సంస్మరణ సభలో సీపీఐ, సీపీఎం, సీపీఐఎంఎల్, ప్రజాపంథా, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఎస్‌యూసీఐ(సీ), ఆర్ఎస్‌పీ, సీపీఐ(ఎంఎల్) లిబరేషన్, సీపీఐఎంఎల్(జనశక్తి) పార్టీల రాష్ట్ర నాయకులు అదేశింగా ప్రముఖ సినీ దర్శకులు బి నర్సింగ్‌రావు, సినీ గేయ రచయిత సుద్దాల అశోక్ తేజ, గద్దర్ కుటుంబ సభ్యులు, వాగ్గేయకారుడు ఎంఎల్‌సీ గోరేటి వెంకన్న, ప్రముఖ కవి జయరాజ్ తదితరులు పాల్గొంటున్నారు.

# జిడికె 11వ గనిలో ప్రమాదం

## సైడ్‌వాల్ కూలి ప్రైవేట్ కంపెనీ కార్మికుడు మృతి

**గోదావరిఖని, ప్రభాతవార్త:** జిడికె 11వ గనిలో గురువారం రాత్రి ప్రమాదం చోటు చేసుకుంది. బుల్లెట్ షిఫ్ట్‌లో గనిలోని 39ఎల్/21ఆర్ మూడవ సీమ్ నార్త్ సిఎం డిస్ట్రిక్ట్‌లో సైడ్ వాల్ కూలి ప్రమాదం సంభవించింది. ఈ ఘటనలో జెఎంసి అనే ప్రైవేట్ కంపెనీకి చెందిన ఆపరేటర్ కృష్ణ మురారీ మృతి చెందాడు. మృతదేహాన్ని గోదావరిఖని సింగరేణి ఏరియా ఆసుపత్రికి తరలించారు. ఈ సందర్భంగా కృష్ణ మురారీ కుటుంబ



సభ్యుల రోధనలు మిన్నంటాయి. మృతదేహాన్ని శుక్రవారం పలువురు రాజకీయ పార్టీల, కార్మిక సంఘాల నాయకులు పరిశీలించారు. మృతదేహాన్ని రామగుండం ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరిశీలించి, మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి, ఓదార్చారు. కంపెనీ రక్షణ చర్యల్లో విఫలం కావడం వల్లనే ప్రమాదం జరిగిన కార్మికుడు మృతి చెందాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. కోటి రూపాయల పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. మృతదేహాన్ని కాంగ్రెస్‌జిల్లా అధ్యక్షుడు మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ పరిశీలించి, కుటుంబాన్ని ఓదార్చి, కేవలం ఉత్పత్తి కోసమే సింగరేణి ఆరాట పడుతుందని, ఈ క్రమంలో కార్మికుల ప్రాణాలను గాల్లో కలుపుతుందని, వెంటనే మృతుని కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ఐఎన్‌టియుసి సెక్రటరీ జనరల్ జనక్ ప్రసాద్, సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు తుమ్మల రాజారెడ్డి, హెచ్ఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు రియాజ్ అహ్మద్, హెచ్ఎంఎస్ రీజనల్ సెక్రటరీ రాజలింగులు వేర్వేరుగా కార్మికుని మృతదేహాన్ని పరిశీలించి, యాజమాన్యం నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం చోటు చేసుకుందని, కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని, కుటుంబానికి నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా టిఎల్‌పి రాష్ట్ర అధ్యక్షుడు గొర్రె రమేష్, ఐఎఫ్‌టియు రాష్ట్ర నాయకులు తోకల రమేష్ ఈ సంఘటన పట్ల విచారం వ్యక్తం చేస్తూ నిర్లక్ష్యం వల్లనే ప్రమాదం జరిగిందని, కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని, కుటుంబానికి తగిన న్యాయం చేయాలని డిమాండ్ చేశారు.
నష్టపరిహారం అందించేందుకు అంగీకారం... మృతుడు కృష్ణ మురారీ కుటుబానికి మొత్తం 90లక్షల రూపాయలు చెల్లించేందుకు జెఎంసి యాజమాన్యంతో కార్మిక సంఘాలకు జరిగిన చర్చల్లో ఒప్పందం జరిగింది. యాక్సిడెంట్ బెన్‌ఫిట్ ద్వారా 65లక్షల రూపాయలు, జెఎంసి యాజమాన్యం 25లక్షల రూపాయలు మొత్తం 90లక్షల రూపాయలు మృతుని కుటుంబానికి చెల్లించేందుకు అంగీకరించినట్లు కార్మిక సంఘాల నాయకులు తెలిపారు.

# నేడు టిపిసిసి విస్తృత స్థాయి సమావేశం

**హైదరాబాద్, ఆగస్టు 18,ప్రభాతవార్త:** తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ విస్తృత స్థాయి సమావేశం శనివారం మధ్యాహ్నం 3గంటలకు టిపిసిసి అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి అధ్యక్షతన గాంధీభవన్‌లో జరుగుతుంది. ఏఐసిసి ఇంచార్జీ మాణిక్‌రావు ఠాక్రే, సిఎల్‌పి నేత భట్టీ విక్రమార్క, ఏఐసిసి కార్యదర్శులు సినియర్ నాయకులు పాల్గొంటారు.

# మానవతరాయ్ బోణి కొట్టారు

## మందకొడిగా దరఖాస్తుల సమర్పణ..

## గాంధీభవన్‌లో ప్రారంభమైన టికెట్టు దరఖాస్తు ప్రారంభం

## రేవంత్‌రెడ్డిని సన్మానించిన సత్తుపల్లి కాంగ్రెస్ నేతలు

**హైదరాబాద్, ఆగస్టు 18, ప్రభాతవార్త :** శాసనసభ ఎన్నికల్లో బరిలో నిలిచేందుకు ఔత్సాహికుల నుంచి దరఖాస్తు స్వీకరణ కార్యక్రమం లాంఛనంగా ప్రారంభం కాగానే సత్తుపల్లి అసెంబ్లీ నియోజకవర్గం నుంచి టికెట్టు ఆశిస్తూ మానవతరాయ్ దరఖాస్తు దాఖలు చేసి బోణి కొట్టారు. టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటూరి మానవతరాయ్ దరఖాస్తు పూరించి, దరఖాస్తుకు అనుబంధంగా హామి పత్రాన్ని కూడా సంతకం పెట్టి ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ అభ్యర్థులకు నిర్ధారించిన 25వేల రూపాయల తిరిగిచెల్లింపులకు నోటచుకోని రుసుమును కూడా ఆయన డిడి రూపంలో చెల్లించి క్రమసంఖ్య 116 సత్తుపల్లి నియోజకవర్గం నుంచి అవకాశం కల్పించాలని కోరారు. తెలంగాణలోని 119 నియోజకవర్గాలలో సత్తుపల్లి నియోజకవర్గంకు దరఖాస్తు చేసుకున్నారు. మానవత రాయ్ వెంట సత్తుపల్లి నాయకులు రావి నాగేశ్వరరావ్ చౌదరి, దేశిరెడ్డి సత్యనారాయణ, ఓయు జెఏసి నాయకులు కొప్పుల ప్రతాపరెడ్డి, భైరినాగరాజు, బిక్షపతి నాయక్ ఉన్నారు. తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ అధ్యక్షుడు రేవంత్ రెడ్డిని గాంధీభవన్‌లో సత్తుపల్లి కాంగ్రెస్ నాయకులు శాలువాతో సన్మానించారు. రావినాగేశ్వరావు, దేశిరెడ్డి సత్యనారాయణరెడ్డి లు రేవంత్‌రెడ్డి సత్తుపల్లి నియోజకవర్గం పర్యటనకు రావాలని ఆహ్వానించారు. రేవంత్ సానుకూలంగా స్పందించారు.



# తొలి సారి బిజినెస్ క్లాస్.. మంచి ఫీలింగ్

## టీమిండియా బ్యాటర్ రింకూసింగ్

**డబ్లిన్ :** ఐర్లాండ్‌పర్యటనలో భాగంగా భారత క్రికెట్‌జట్టు టి20 సిరీస్‌కు సిద్ధం అయింది. సీనియర్లు అందరికీ రెస్ట్ ఇచ్చిన యాజమాన్యం ఐపిఎల్‌లో సత్తాచాటిన రింకూసింగ్, జితేశ్‌శర్మ వంటివారికి తొలిసారి ఛాన్స్ ఇచ్చింది. ఐపిఎల్ చివరి ఓవర్‌లో ఐదు సిక్స్‌లు కొట్టి తన జట్టు కెకెఆర్‌ను గెలిపించిన రింకూసింగ్ ఈసిరీస్‌తో టీమిఒండియా తరపున అరంగేట్రం చేస్తున్నాడు. జట్టుకు ఎంపికైన రింకూసింగ్; జితేశ్‌శర్మలు తొలిసారి బిజినెస్ క్లాస్‌లోప్రయాణించారు. రింకూసింగ్ తన మొదటి బిజినెన్ క్లాస్ విమానప్రయాణాన్ని తాను టీమిండియాకు ఎంపికైనపుడు అనుభవించిన మొదటి విమానప్రయాణం ఫీల్‌ను వెల్లడించాడు. ఈమేరకు బిసిసిఐ ఇందుకు సంబంధించిన విడియోను పోస్టుచేసింది. చాలాసంతోషంగా ఉద్దని, నా డ్రీమ్ నెరవేరిందని, నాపేరుతో ఉన్న 35వ నంబరు టీమిండియా జెర్సీ చూసి ఎంతో భావోద్వేగానికి లోనయ్యానని ఈరోజుకోసమే కష్టపడ్డానని ఇది ఎంతో ఎమోషనల్ ఫీలింగ్ అన్నాడు. జితేశ్‌శర్మ మాట్లాడుతూ భారత క్రికెట్‌జట్టుతోకలిసి విదేశాల్లో పర్యటించడం గొప్ప అనుభవమని జట్టుతరపున ప్రాతినిధ్యం వహించడం అనేది మంచి అవకాశమని అంతేకాకుండా బాధ్యతకూడా అని మన సత్తాకు తగిన ఛాన్స్‌అని అన్నాడు. తొలిసారిగా బుమ్రా రీఎంట్రీతోపాటు జట్టుకు కెప్టెన్సీ వహిస్తున్నాడు. అలాగే ఇపుడు రింకూసింగ్, జితేశ్‌శర్మలపైనా మంచి ఆసక్తి రేకెత్తుతోంది. అందరి దృష్టి ఈ యూత్‌క్రికెటర్లపైనే ఇపుడు పడింది.

# ఈసారి ప్రపంచకప్ మాదే!

## దక్షిణాఫ్రికా పేసర్ కగిసో రబాడా



**జోహాన్స్‌బర్గ్:** ప్రపంచకప్‌ల టోర్నీలో 1992 నుంచి పోటీపడుతున్న దక్షిణాఫ్రికా ఇంతవరకూ ఒక్క వన్డేట్రోఫీకూడా గెలిచిందిలేదు. కచ్చితంగా గెలిచే మ్యాచ్‌లలో విజయం అంచులదాకా వెళ్లి బోల్తాపడటం చోకర్స్ అనే నామధేయం తమకు సరిగ్గా సరిపోతుందని మళ్లీమళ్లీ నిరూపించుకోవడం ఆజట్టుకు అలవాటయింది. అయితే ఈసారి ఆ బ్యాడ్‌నేమ్ చెరిపేసుకుంటామని అంటున్నాడు. ప్రొటీస్ స్పీడ్‌స్టర్ కగిసో రబాడా ప్రపంచకప్ ట్రోఫీ గెలవడమే లక్ష్యంగా భారత్‌లో బరిలోకి దిగుతామన్నాడు. ఇప్పటివరకూ జరగనిది ఇపుడు చేసి చూపిస్తామని ధీమా ప్రకటించాడు. ప్రొటీస్ పేస్‌దళానికి నాయకత్వం వహిస్తున్న 28 ఏళ్ల రబాడా ఈమేరకు మాట్లాడుతూ దక్షిణాఫ్రికాక్రికెట్ గురించి బయటనడుస్తున్న డ్రామా చర్చలగురించి మేం అస్సలు పట్టించుకోమన్నాడు.

ప్రపంచకప్ టోర్నీల్లోఆడుతూ ఒక్కసారి కూడా టైటిల్ గెలవకపోతే ఎలా ఉంటుందో తెలుసన్నాడు. 2019 ప్రపంచకప్‌లో మాంచెస్టర్ మ్యాచ్‌లో ఆస్ట్రేలియాపై పది పరుగుల తేడాతో గెలిచి విజయంతో టోర్నీని ముగించింది. అయితే ఈసారైనా కప్ గెలుస్తారంటూ ఎన్నో ఆశలు పెట్టుకున్న అభిమానులకు మాత్రం ఫాప్ డుప్లెసిస్‌బృందం నిరాశనే మిగిల్చింది. భారత్ వేదికగా అక్టోబరు ఐదునుంచి వన్డే వరల్డ్‌కప్ ఈవెంట్ ప్రారంభం కానున్న సంగతి తెలిసిందే. ఈసందర్భంగానేరబడా మాట్లాడుతూ ఒక్కసారి జట్టునుప్రకటిస్తే ఆ తర్వాత ఏంజరుగుతుందో మీరకేచూస్తారు అంటూ ఆత్మవిశ్వాసంతో ఉన్నాడు. ఇప్పటి వరకూ నాలుగుసార్లు వరల్డ్‌కప్ సెమీస్‌వరకూ చేరిన దక్షిణాఫ్రికా ఒక్కసారికూడా ఫైనల్‌కు వెళ్లలేదు.


# 15యేళ్ల కెరీర్ రికార్డుతో రన్‌మెషిన్ కోహ్లీ



**న్యూఢిల్లీ:** 15 యేళ్లక్రితం సరిగ్గా ఇదేరోజు ప్రపంచక్రికెట్‌లో ఒక సంచలనం నమోదయింది. 2008లో శ్రీలంకతో జరిగిన మ్యాచ్‌లో రాణించాడు.మంచి ఫామ్‌లో ఉన్న ఆతడు మళ్లీ వెనక్కి తిరిగిచూడలేదు. ఇన్నేళ్లుగా ప్రపంచక్రికెట్‌ను ఏలుతూనే ఉన్నాడు. శ్రీలంకపై అరంగేట్రంచేసిన విరాట్ కోహ్లీ తన మొదటి మ్యాచ్‌లో అంతగా రాణించలేదు. 12 పరుగులే చేసి పెవిలియన్‌చేరాడు. ఆటతీరు గమనించిన అందరూ కోహ్లీకి మంచిఫ్యూచర్ ఉందన్నారు. దీనితోనే క్రికెట్‌చరిత్రలోనే బెస్ట్ ఆటగాడిగా కొనసాగుతున్నాడు. తన కెరీర్‌లో ఎన్నో మైలురాళ్లు అధిగమించాడు. ఎవ్వరూ అందుకోలేని ఘనత సాధించాడు. తొలిమ్యాచ్‌లో రాణించని కోహ్లీ రెండో అంతర్జాతీయ మ్యాచ్‌లో కీలక ఇన్నింగ్స్ ఆడాడు. టీమ్‌మొత్తం 143 పరుగులు ఛేజింగ్‌చేస్తుంటే 37 పరుగులుచేసాడు. బ్యాటింగ్‌చేయడం కష్టంగా ఉన్న పిచ్‌పై మిగిలిన బ్యాటర్లు తేలిపోయినా కోహ్లీమాత్రం చాలా పట్టుదలగా ఉన్నాడు. ఇటీవలే అంతర్జాతీయ కెరీర్‌లో 500వ మ్యాచ్ ఆడిన కోహ్లీ ఇప్పటికీ తన సత్తా తగ్గలేదని చూపించాడు. వెస్టిండీస్‌తో జరిగిన టెస్టుమ్యాచ్‌లో అద్భుత శతకం సాధించాడు. తద్వారా 500వ అంతర్జాతీయ మ్యాచ్‌లో సెంచరీబాదిన ఏకైక ప్లేయర్‌గా రికార్డు సాధించాడు. ఈనేపథ్యంలోకోహ్లీ అంతర్జాతీయ అరంగేట్రాన్ని ఫ్యాన్స్ సెలబ్రేట్‌చేసుకుంటున్నారు. కోహ్లీ కెరీర్ ఆరంభరోజులకు సంబంధించిన విడియోలు సోషల్‌మీడియాలో పంచుకుంటున్నారు. కోహ్లీకి ప్రత్యేక ఫ్యాన్‌బేస్ సాధించిన పెట్టిన ఇన్నింగ్స్ విడియోలు కూడా షేర్‌చేస్తున్నారు.

# ఒక్కపరుగుతోనే విండీస్ బాహుబలి రనౌట్!

**టొబాగో:** వెస్టిండీస్ భారీ కాయం రఖీమ్ కార్న్‌వాల్ క్రికెట్ అభిమానులకు చిరపరిచితుడే. 6.5 అడుగుల ఎత్తు దాదాపు 140 కిలోల బరువు ఉండే ఈ క్రికెటర్ టి20 క్రికెట్‌లో కేవలం 77బంతుల్లోనే 205 పరుగులు బాదేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. తన బరువు కారణంగా రఖీమ్‌కార్న్‌వాల్ వికెట్లమధ్య పరుగెత్తడానికి ఇష్టపడడు. హిట్టింగ్‌కే ఎక్కువ ఛాన్స్‌ఇస్తాడు.ఆతడు రన్స్‌కోసం పరుగెత్తడం చాలాఅరుదు. ఈ విండీస్ బాహు బలి కరీబియన్ ప్రీమియర్‌లీగ్‌లో ఉన్నాడు. బార్బడోస్ రాయల్స్ తరపున ఆడుతున్న ఈ ఆల్ రౌండర్ ఇన్నింగ్స్ మొదటి బంతికే రిస్క్‌తో కూడిన సింగడిల్‌కు యత్నించి రనౌట్ అయ్యాడు. సెయింట్ లూసియా కింగ్స్‌తోజరిగిన మ్యాచ్‌లో ఆసక్తికర సన్నివేశం కనిపించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన లూసియా జట్టు నిర్ణీత 20 ఓవర్లలో ఆరు వికెట్ల నష్టానికి 201 పరుగులుచేసింది. బార్బడోస్ రాయల్స్ తరపున రఖీమ్ కార్న్‌వాల్ కైల్‌మేయర్స్ ఓపెనర్లుగా వచ్చారు. కార్న్‌వాల్ స్ట్రైకింగ్‌లో ఇన్నింగ్స్ ఆరంభం అయింది. మొదటి బంతి వైడ్‌కావడంతో ఒకే పరుగువచ్చింది. తర్వాత బంతిని ఎదుర్కొన్న ఈ బాహు బలి రిస్క్‌చేసి సింగిల్ తీసాడు. కానీ పరుగెత్తలేక రనౌట్ అయిపోయాడు. ఇపుడు ఈ విడియో నెట్టింట వైరల్ అవుతోంది.



# రెజ్లింగ్‌లో ప్రియామాలిక్‌కు స్వర్ణం

**న్యూఢిల్లీ:** భారత యువ రెజ్లర్ ప్రియామాలిక్ అదరగొట్టింది. జోర్డాన్ వేదికగాజరిగిన జూనియర్ రెజ్లింగ్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో మొదటిస్థానం సాధించి స్వర్ణపతకం తన ఖాతాలో వేసుకుంది. మహిళల 74 కిలోల ఫైనల్స్‌లో జర్మనీకి చెందిన లారా సెల్ఫీని ప్రియామాలిక్ చిత్తుచేసింది. ఈమ్యాచ్‌లోప్రియా ఏకంగా 5-0తేడాతో విజయం సాధించింది. ప్రియా అద్భుతంగా పోరాడటంతో లారా కనీసం ఒక్కపాయింట్‌కూడా సాధించలేకపోయింది. జూనియర్ వరల్డ్ ఛాంపియన్‌షిప్‌లో స్వర్ణం నెగ్గిన రెండో భారత రెజ్లర్‌గా ప్రియామాలిక్ రికార్డుసృష్టించింది. గత ఏడాది అంతిమ్ సంఘాల్ ఈపోటీలో పసిడి నెగ్గిన సంగతి తెలిసిందే. ఇదేపోటీలో డిఫెండింగ్ ఛాంపియన్ అంతిమ్ సంఘాల్‌తో పాటు సవిత, అంతిమ్‌కుందుకూడా రాణించారు. ముగ్గురూ కూడా తమతమ విభాగాల్లో ఫూఇనల్‌కు వెళ్లారు.

53 కిలోల విభాగంలో పోటీపడుతున్న అంతిమ్ సెమీఫైనల్‌లో పోలినా లుకినాను 12-0తో చిత్తుగా ఓడించింది. దీనితో ఆమె ఫైనల్‌లో అడుగుపెట్టింది. ఫైనల్ గెలిస్తే అంతిమ్ ఈ టోర్నీలో తన టైటిల్ నిలబెట్టుకుంటుంది. ఆసియా క్రీడలకు వెటరన్ రెజ్లర్లు వినేశ్‌పొగట్ తదితరులకు ట్రయల్స్ లేకుండా ఎంపికచేయడంపై ఇటీవలే అంతిమ్ ఆగ్రహం వ్యక్తంచేసారు.వినేశ్ ఇటీవలికాలంలోప్రాక్టీస్‌చేయలేదని, ఆమెను తనతోపాటు చాలామంది సులువుగా ఓడించగలమని అంతిమ్ సంచలన ప్రకటనచేసింది. ఈక్రమంలోనే కోర్టులో దావావేసి వార్తల్లోకివచ్చింది. 62 కిలోల విభాగంసెమీస్‌లోఫ్రాన్స్‌కు చెందిన ఐరిస్ మతిల్డేపై బైపాల్ విధానంలో నెగ్గిన సవితకూడా ఫైనల్‌చేరింది. అలాగే 65 కిలోల కేటగిరీలో అంతిమ్‌కుందు 9-5తో ఎకతరీనా కోష్కినాపై గెలిచింది. అదే సమయంలో 72 కిలోల విభాగంలో హర్షిత 1-2 తేడాతో టర్కీ ప్లేయర్ బుకారెస్ సెర్ట్‌చేతిలో ఓడి కాంస్యం కోసం తలపడేందుకు సిద్ధం అయింది.

# లక్నో ఫ్రాంచైజీకి గౌతమ్ గంభీర్ గుడ్‌బై!



**లక్నో:** ఐపిఎల్ సూపర్‌జట్టు లక్నో సూపర్‌జెయింట్స్ (ఎల్ఎస్జీ) మెంటార్ గౌతమ్ గంభీర్ తాను ఆఫ్రాంచైజీని వదిలేస్తున్నట్లు ప్రకటించాడు. హెడ్‌కోచ్ ఆండీఫ్లవర్ ఇటీవలే ఈ టీమ్‌ను వదిలేసాడు. దీనితో ఆతనిస్థానంలో ఆసీస్ మాజీకోచ్ జస్టిస్ లాంగర్‌ను లక్నో యాజమాన్యం తీసు కుంది. తాజాగా మాజీ చీఫ్ సెలక్టర్ ఎమ్మెస్కే ప్రసాద్‌ను తమ స్ట్రాటజిక్ కన్సల్టెంట్‌గా నియమించుకుంది.

ఈ తరుణంలో వచ్చే ఐపిఎల్‌కు ముందే గంభీర్ ఈఫ్రాంచైజీని వదిలేస్తున్నట్లు వార్త లొస్తున్నాయి. కోచింగ్‌లో గంభీర్‌కు దక్కిన మొదటి పెద్ద జాబ్ ఎల్ఎస్జీమెంటార్ అనే చెప్పాలి. లక్నోజట్టు ప్రారంభంనుంచి ఆ జట్టుతోనే ఉన్నాడు. టీమ్ కెప్టెన్ కెఎల్‌రాహుల్ తదితరులకంటే గంభీర్‌ప్రజెన్స్ ఈ టీమ్‌లోఎక్కువగా ఉంది. రెండు ఐపిఎల్ సీజన్లలో ప్లేఆఫ్స్ చేరడంతో ఈటీమ్ ఫ్యాన్‌బేస్‌కూడా బాగాపెరిగింది కానీ రెండుసార్లు ఫైనల్‌కు చేరకుండానే వెనక్కిపోయింది. ఆండీఫ్లవర్ తర్వాత ఇపుడు గౌతమ్ గంభీర్ వదిలేస్తున్నాడు. అంతకుమించి ఏం చెప్పలేం అని లక్నోటీమ్‌కు చెందిన ఒక వ్యక్తిచెప్పాడు. ఇపుడు టీమ్‌తో చేరిన ఎమ్మెస్కె ప్రసాద్‌తో గతంలో గంభీర్‌కు వివాదాలున్నాయి. ఇదికూడా గంభీర్ వైదొలగడానికి ఒక కారణమని తెలుస్తోంది.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 **Air Surcharge:** Delhi : 40 Ps.